UNIVERSAL LIBRARY
OU_204957
UNIVERSAL LIBRARY

OUP—881—5-8-74—15,000

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. 181 Accession No. 7485

Author S77K

Title

This book should be returned on or before the date last marked below.

ప్రాజ్ఞులకు మాత్రము

శ్రీనాథుని

వీ థి నా ట క ము

# క్రీ డా భి రా ము ము

అను పేర

వినుకొండ వల్లభరాయకృతిగా

రచితము

వేటూరి-ప్రభాకరశాస్త్రి

సంస్కృతము.

Post Graduate Library
College of Arts & Commerce, O. U

గంటి-సూర్యనారాయణశాస్త్రి

ముద్రితము.

ద్వితీయముద్రణము

500 ప్రతులు.

వెల 10-0-0

# పీఠిక

## శోధనపత్రము.

| పుట | బంతి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 3 | 9 | మున్నూలు | ఏనూలు |
| 4 | 3 | పది | యిర్వది |
| 19 | 35 | చతి | జతి |
| 25 | 23 | తాలర్థముతోప | త్రా |
| 26 | 1 | పకు ంమో | వకులకర్థము తోఁపకేమో |
| 27 | 15 | లాపికె | లావికి |
| 27 | 17 | కఁచెల | కంచెల |
| 29 | 5 | జాల | రాల |
| 30 | 4 | జాముఁడు | జారుఁడు |
| 32 | 14 | కథద్వర్ణ | కథమీఁదియాదరముచేఁ దద్వర్ణ |
| 37 | 15 | థ్రావృతామ్ | నావృతామ్ |
| 41 | 12 | ఉపహా | ఉపసంహా |
| 45 | 10 | రచనయుండుటలో | ము |
| 67 | 21 | బగల్చు | బగుల్చు |
| 68 | 2 | త్రాతన | త్రావన |
| 80 | 9 | వీధకెల్ల | వీకెల్ల |
| 81 | 1 | నుదాహరింపఁగా | నుదాహరింపకపోఁగా |
| 92 | 1 | బెద్దబాట | నంగడివీథి |
| 92 | 14 | యెఱుఁగుచున్నాఁడు. | యెఱుఁగున్నాఁడు. |
| 93 | 14 | కల్లఁ | నల్ల |
| 108 | 3 | దిగువను | నెగువను |
| 114 | 19 | జరి | జతి |
| 119 | 8 | గవడ | గవుడ |
| 123 | 9 | గాలె? | గాలె? బసవపురాణము |
| 126 | 7 | ముద్రణ | ముద్రణపుఁబ్రతి |
| ,, | ,, | యపుఁబ్రదికక్కడి | యక్కడి |

## అచ్చుతప్పులును, అర్థానుగుణముగాఁ జేయఁబడిన సంస్కారములును.

| పుట. | బంతి. | | |
|---|---|---|---|
| 1 | 6 | కవీంద్రుడు | కవీంద్రుఁడు |
| | 8 | కృతిపతి | కృతికర్త |
| | 9 | అన్యథా | అన్యథా |
| 2 | 6 | నాచంద్ర | మంచన్న |
| 5 | 16 | సమంత్రికి | సుమతునకు |
| 6 | 11 | పర్యం | పుత్రుఁ |
| | 16 | నిర్వ | నిర్య |
| ర | 16 | మల్లన | వల్లభ |
| 12 | 1 | దర్మవణి | డార్యమణి |
| | 3 | త్రిపురాంత | త్రిపురాంతక |
| | 14 | పూడి | పూఁడి |
| 14 | 9 | రుపూ | రుఁబూ |
| | 15 | జరి | జటి |
| 15 | 11 | శేసి | చేసి |
| 18 | 14 | గొట్టి | గ్రొత్త |
| 19 | 17 | వాఁదవనితల | పాంథవనితల |
| 21 | 5 | అనుదిన | అనుదిత |
| | 16 | కటకారు | కటకార |
| 22 | 1 | పుఁబి | పుబి |
| | 7 | వేణుకా | వైణవ? |
| | 16 | యిరుదల | యిరుఁదల |
| 22 | 19 | | |

| | | | |
|---|---|---|---|
| 24 | 1 | పిన్నట | పిన్నటి |
| 27 | 17 | మతి...మతి | మరి...మరి |
| | 20 | నోడలఁబెట్టుచు | నోవులఁబెట్టుచు! |
| 28 | 12 | ణిశి | ణిసి |
| 29 | 14 | పన్నిదము | పన్నిదము |
| 30 | 1 | వాకల | వాకుల |
| 32 | 8 | లులికి | లులుకు |
| | 10 | తెలిక | తెలికి |
| | 14 | తిరుగుఁగ | తిరుగఁగ |
| 38 | 17 | ల్లేరు...లేరు | ల్లేలు...లేలు |
| 42 | 2 | పోలాస | ఁబోలాస |
| 44 | 1 | యగుచుఁ | లగుచుఁ |
| | 5 | కునుబో | కుసథో |
| | 15 | చతి | జతి |
| 48 | 8 | యుండు | యుడు |
| | 9 | కయోనా | కిహోన్నా |
| | 20 | దాట్టి | దాట్టె |
| 51 | 2 | కొమరు | కొమర |
| 55 | 10 | రత్నముఁ | రత్నము |
| | 21 | కూచి | కంచి, |
| 59 | 2 | పిల్లి | పెఁడ్లి |
| | 9 | ,, | ,, |
| 62 | 4 | గాంధారి | గాంధర్వ |
| 63 | 9 | లంజ | లంజె |
| | 14 | రాగిరాజ | రాగరాగ |
| | 17 | వేద | వేధ |

| | | | |
|---|---|---|---|
| 65 | 1 | గాంధారి | గాంధర్వి |
| 66 | 17 | బిబం | బబిం |
| 67 | 5 | బెదలి | బెదవి |
| | 17 | రాలఁ | రాలిఁ |
| 70 | 7 | పర | సా |
| 72 | 1 | పద్దు | పద్దుక |
| | 2 | ఇరు ేల | ఇరుఁగేల |
| | 10 | పగము | సారము |
| 73 | 9 | నీరాటికి | నీరాట |
| 74 | 8 | కడిందియు | కడిందిన |
| 75 | 7 | మేషరాజ | మేంఠరాజ |
| 76 | 9 | యుప్పర | యుప్పరం |
| | 10 | జిరుదో | జిరుఁదో |
| | 19 | కృకాఘాటం | కృకాటం |
| 77 | 3 | కొండొక | కొండుక |
| | 7 | బేపాఱి | బేపాగ |
| 78 | 16 | లిశాలతదీయ. | తదీయవిశాల |
| | 20 | చొక్కఁపు | చొక్కపు |
| 79 | 5 | బుట్టుపు | బూట్టువు |
| 80 | 8 | మన | మామ |
| | 13 | గడిచి | గడచి |
| 96 | 10 | మేలా | మెల్లకా? |

# పీ ఠి క.

## విషయసూచిక


| పుట | |
|---|---|
| 1 | తొలిపలుకు |
| 6 | ఉపోద్ఘాతము వల్లభరాయని వంశవృత్తము |
| 9 | ఇది శ్రీనాథకృతమే |
| 15 | పోలికలు |
| 36 | శ్రీనాథుఁ డిట్టిరచనచేయునా? |
| 47 | శ్రీనాథునిశీలము |
| 49 | శ్రీనాథుని చాటుధారలు |
| 72 | కవులు కొందఱిట్టివారు గలరు |
| 79 | లాక్షణికోదాహృతులు |
| 85 | ప్రేమాభిరామము |
| 87 | గ్రంథపాతములు |
| 89 | కథావస్తువిమర్శము |
| 90 | ఏకశిలానగరము |
| 97 | కామేశ్వరికథ |
| 109 | కవితావిమర్శము |
| 114 | అసాధారణ ప్రయోగములు |
| 125 | ముగింపు |

# క్రీడాభిరామము

## విషయసూచిక.


| పుట | |
|---|---|
| 1 | కృత్యవతరణిక |
| 12 | ప్రేమాభిరామప్రశంస |
| 13 | కథాప్రస్తావన |
| 15 | చలి |
| 17 | శకునములు |
| 18 | కోడికూఁత, ఒకముచ్చట |
| 19 | వర్షాకాలము |
| 20 | అరుణోదయము, సూర్యోదయము |
| 21 | మేదరవాడ |
| 23 | చండాలాంగన, కర్ణాటి |
| 24 | సుపగక్షేత్రు |
| 26 | పామరిభామ |
| 27 | కర్ణాటకరణకాంత |
| 30 | జూజము |
| 31 | కనుమయవ్వాలి కరణకాంత |
| 32 | గానులకన్నె |
| 33 | కుట్రపువాఁడు |
| 34 | ఈరిచ్చుట |
| 35 | ఓరుఁగల్లు |
| 36 | పల్నాటివీరులు |
| 41 | ఏకవీర |
| 42 | బవనీఁడు |
| 43 | మాలెత |
| 44 | కాఁపుటాలు |
| 45 | జక్కులపురంధ్రి |
| 46 | అక్కలు |
| 48 | మైలారభటులు |

| పుట | |
|---|---|
| 50 | నగరావలోకనము |
| 51 | భైరవుఁడు |
| 52 | గడియారము |
| 53 | పూటకూటిల్లు |
| 56 | గేదఁగిపూవు |
| 58 | మాచల్దేవి |
| 61 | చిత్రశాల |
| 62 | ముకురదీక్ష |
| 65 | శ్రీకాకుళపు దిర్నాళ్లు |
| 68 | వితంతువులు |
| 70 | నాగస్వరము పాములాట |
| 72 | గడీఁడు |
| 73 | మేషయుద్ధము |
| 75 | కోళ్లపోరితము |
| 78 | మధుమావతియిళ్లు |
| 80 | మదాలస |
| 84 | సూర్యాస్తమయము |
| 85 | బంతులాట |
| 86 | నట్టువునికోడలు సైరికుఁడు |
| 87 | జారధర్మాసనము |
| 90 | నిశాముఖము |
| 98 | చందమామకుఁ గర్పూరహారతి |


సమాప్తి.

# SOME OPINIONS.

J. RAMAYYA PANTULU, B.A., B.L., *Chairman, Telugu Board of Studies of the Andhra University, Founder of the Telugu Academy, Retired Presidency Magistrate and Retired Member of the Legislative Assembly.*

I have gone through a proof copy of the Telugu poem Kridabhiramam edited by Mr. V. Prabhakara Sastry. The edition contains more verses than the one published by Manavelli Ramakrishnakavi some years ago, and also a long preface the bulk of which is devoted to show that the poem is the work of the great poet Srinatha and not of its ostensible author Vinukonda Vallabhamatya. Both the poem and the preface contain verses which are grossly obscene. It is therefore necessary to restrict the circulation of the book so that it may not fall into the hands of those who are likely to abuse it. It appears that the publishers are alive to this and propose to take necessary precautions.

I am not one of those who think that obscene books should be suppressed altogether. Such books sometimes throw much light on the history of a people, literary, cultural and social and Kridabhiramam is one of such books.

*12th November, 1928.* (Sd.) J. RAMAYYA.

M. VENKATARANGIAH, M.A. L.T., *Principal, R. V. College, Nellore; and Dewan of Vijayanagaram (retired).*

The work entitled Kridabhiramam was written by Srinatha, one of the greatest of the Telugu poets. It is characterised by all those poetic qualities associated with the writings of that prince among poets. But there are in it a very large number of verses which are against the ordinary cannons of decency and good taste and are evidently obscene, on this ground objection may be raised to its publication. It has however to be noted that the book throws a flood of light on social conditions in the great kingdom of Telingana under Prataparudra; and as such its value to students of research and historians is immense. There is no other book which has a similar value to historical scholars. On this ground it deserves publication provided that steps are taken to limit its circulation among scholars only. I am strongly of opinion that no obstacles should be placed in the way of its being published.

*31st October, 1928.* (Sd.) M. VENKATARANGIAH.

P. CHENCHIAH, B.A., M.L., *Advocate, Author of Telugu Literature of the Heritage of India Series.*

I have glanced thro' the poem and the extremely valuable introduction of Mr. Prabakara Sastri. I think publication of such books as the present is more needed than of poems in the Kavya style which exhibit originality neither in subject nor treatment. The poem is a living chronicle of the social life of the day and gives us authentic information in a more interesting way than dry inscriptions. The obscenity of some of the verses is undeniable but I understand the publishers will take care to restrict the circulation to scholars and persons in whose hands the book will not be a source of danger; and not to make it available for the general public.

(Sd.) P. CHENCHIAH.

P. V. RAJAMANNAR, B.A., B.L., *Editor of the Telugu Journal "Kala."*

Telugu literature abounds so much in stereo-typed Kavyas steeped in an atmosphere of poetic conventions almost entirely unrelated to the actual life of the people that one seizes on a poem like "Kridabhiramam" with pardonable avidity. It portrays for us the actual life in a medieval Telugu City, Ekasila, with a remarkable vividness and intimacy. The poem has also considerable poetic merit being in the matured style of the great Srinatha. The long introduction of Mr. Prabhakara Sastry, one of our ablest literary critics is very valuable and contains new information based on original research. The poem and the introduction no doubt contain verses which are obscene and revolting to modern taste but the publishers have done well in issuing it only for private circulation. And in a scholars edition there is no need for expurgation.

*19th November, 1928.* (Sd.) P. V. RAJAMANNAR.

A complete edition of *Kridabhiramam* is now published for the first time with a masterly introduction by the well-known Telugu scholar and critic, Mr. V. Prabhakara Sastry of Madras. The Editor has taken much pains to show that the real author of the poem is Srinadha, the great Telugu poet of the medieval times. There is considerable force in his argument which is mainly based on internal evidence, and it is to be trusted that Telugu scholars will duly appreciate it. Meanwhile, it may be stated that literary circles in the Andhra country will be most interested in the poem itself. Whether it is a mere translation of a great sanskrit work by an obscure Telugu poet, or an original production of the great Srinadha, the poem is a unique one. It has much literary merit. Its choice diction, bold metaphors, bristling wit, fun and frolic—all these show that it must be the work of a master poet. It is therefore no wonder the learned editor should come to the conclusion that that the poem was written by the great Telugu poet of the time. But to the modern reader the poem is even more of social than of literary interest. It is a running commentary on contemporaneous social life in the Andhra country.

The poem is a *vidhi*, a species of the Indian Drama which has for its object the presentation of pen-pictures of street scenes. Two young gallants, Manchana and Tittibha, set out on a pleasure trip to Warrangal, the capital of *Andhra Desa*. The one is a cultured fashionble Brahmin youth and the other a shrewd Vysya youngman. The sights and sounds met with on the road-side of the great medieval city are described with great gusto by the Brahmin voluptuary. It is not for nothing that he takes for his companion a Vysya youth. The latter is the purse-keeper of the party and has to find, besides funds for the journey, any missing links of information such as the account he gives of the strange ointment sold in the market! Here are pictures of the social life of the Andhra country in the middle ages, pertaining to the middle or lower middle class of the community. Tailors and basket-makers, gamblers and venal beauties, sculptures and paintings, pageants in honour of Gods and heroes, the Brahmin Hotel which caters to the best taste

at a rupee a meal, young widows whose austerities have no bearing on personal character, snake-charmers and dancing girls, cock-fights and ram-fights—all these are vividly and unreservedly described in these pages.

I do not know if there is any other Telugu work extant which presents such a graphic picture of life in the middle ages in the Telugu country. Srinadha is the Byron of Telugu Literature. He has the virtues and the vices of the English poet. His poetry is virile, realistic and scholarly. He travelled much and was highly respected in the Courts of the great Andhra Kings. Like Byron he was an incorrigible voluptuary. And finally his poetry also is autobiographical, though not to such a large measure. But the work before us, besides being Byronian, is Chaucerian in its character. The " gat-toothed wife of Bath," the "Miller with the thumb of Gold," the "gentle pardoner" the "somnour with the Cherubrin's face"—all these have their counterparts in this telugu poem. In the middle ages, alike in the East and in the West people did not like to put on much disguise. This accounts for a certain childish grossness in the characters. Extreme superstition co-existed with worst sensuality. And the Telugu poet seems to have fancied that unbridled grossness in real life justified grossness of representation equally unrestrained !

But times have happily changed. Alike the taste of cultured people and the requirements of law demand a more healthy, more respectable poetry. Still it would be a pity if poetry of the type of *Kridabhiramam* were suffered to die on any account. With the precautions the publishers promise, there ought to be no objection to the publication of a scholars' edition of the work. No Englishman would agree to the suppression of any of the " Canterbury Tales " or of the poems of Byron. A work like this is equally dear to the Telugu scholar. If precautions in regard to publication are necessary in the interests of public morality, they must not go the length of stifling what is best in the work of the masters of a past age.

GUNTUR, 28—1—'29. (Sd.) R. VENKATASIVUDU,
*Formerly Principal, V.R. College, Nellore.*

శ్రీః

శ్రీగురుచరణం శరణమ్.

# తొలిపలుకు

---

విషముష్టివిత్తులు, నాభి, నల్లమందు, ఉల్లిపాషా ణము, ఎట్టి చెట్టవస్తువులో యీ క్రీడాభిరామముకూడ నట్టి చెట్టపుస్తకమే యనఁదగును. వస్తుపరిజ్ఞానము చాలనివారు, వాడవలసిన వరుస నెఱుఁగనివారు, దురు ద్రేకములకు మురియువారు, ధర్మాభిరతి లేనివారు, బాలురు, పామరులు, ముగుదలు, నట్టి వస్తువులను ముట్ట రాదు. ఇట్టి పుస్తకములను గూడఁ జేతఁ బట్టరాదు. అట్టివారి కివి యబ్బెనేని యనర్థములు గల్గినను గల్గ వచ్చును. ఇఁక నిట్టి చెట్టతనముగల వస్తువులను, బుస్తక ములను జెత్తకుప్పలోఁ జేర్పక యంగళ్ళకుఁ దెచ్చు టేల యచ్చొత్తించు టేల? అని యాక్షేపమేని యిదిగో సమా ధానము. అవియు, నివియుఁ, గొంత యపాయకరములే యయినను నెక్కువగా నారోగ్య వర్ధకములు, నానంద

దాయకములు, నగుచున్నవి. విరుద్ధోపయోగమున విష
ములేకాని యుక్తోపయోగమున నివి యమృతములు.
పండితులా వస్తువులను, నీ పుస్తకములను శుద్ధిచేసి
దోషములఁ దొలఁగించి విషవికారము లెసరేఁగకుండు
నట్లును, ఆరోగ్యము నానందము నలవడునట్లును, వాడు
దురు. నాడీశక్తి నష్టమై నీరసించుచున్నరోగుల నెంద
ఱనో సద్వైద్యులు విషముష్టివిత్తులు మొదలగు వానిని
వాడఁదగినట్లు వాడి యుత్సాహబలోపేతులఁ గావించి
యుజ్జీవింపఁజేయుచున్నారు. వాని సముచితప్రయోగము
వలన శాస్త్రసిద్ధాంతవిశేషములఁ జాలఁగా గుర్తించు
చున్నారు. వాని వినాశమునకు వైద్యు లంగీకరింపరు.
అట్లే అనుపమాన కవితాహ్లాదమును గల్పించుచు,
ననేక ప్రాచీనచరిత్రవిషయముల నెఱింగించుచు, నింక
ననేకాపూర్వశబ్దార్థరహస్యముల నిరూపించుచు సహృద
యహృదయాహ్లాదకములైన యిట్టి చతురకృతులుగూడఁ
బండితలోకమునకు బహూపకారకములుగా నున్నవి. వీని
నాశపఱుచుటకు సరసులగు విద్వాంసులును సమ్మతింపరు.
అందును నీక్రీడాభిరామము భాషాచరిత్రకవిత్వ విశేష
ముల ననేకముల నెఱిఁగించుచున్నది. విద్వాంసు లీగ్రంథ
మునకై మిక్కిలి వేడుకపడుదురు. ఈ గ్రంథ మిట్టి

యోగ్యత గలదే యనుటకుఁ బ్రఖ్యాతపండితులు పలువురు ప్రమాణము. నేను నిందు ముందు దీని గుణ విశేషములను నిరూపింపనున్నాఁడను.

నాభి, నల్లమందు, మొదలగు వస్తువుల వలనియనర్థమడఁగాఱుటకై దొరతనమువారు వాని యుత్పత్తిని మిక్కిలి తక్కువగాను, వానివిలువను మిక్కిలి యెక్కువగాను గావించుచున్నారు; కట్టుదిట్టముల నిట్టు గల్పించి యనర్హులచేతికి వాని నందకుండఁజేయుచున్నారు.

అట్లే యీగ్రంథమునుగూడ మున్నాళ్లు (మిక్కిలితక్కువ) ప్రతులుమాత్రమే ముద్రించుటకును, ఒక్కొక్కప్రతికిఁ బదిరూపాయలువిలువను (మిక్కిలియెక్కువ) ఉంచుటకును ప్రకాశకు లేర్పాటుచేసికొనిరి. అప్రౌఢులకు, నపండితులకు, నీగ్రంథము నమ్మరాదు. ప్రాజ్ఞులును, పండితులును మాత్రమే దీనిని గొని పఠింపఁదగుదురు. వారును రహస్యముగా నుంచుకొనుటకును, నప్రాజ్ఞుల చేతి కందనియ్యకుండుటకును బూటపడిననే దీనిని బడయఁదగుదురు. ఇట్టి కట్టుదిట్టములకుఁ బ్రకాశకులు భరపడినమీఁదనే దీనిని నేను సంస్కరించి ప్రకటింపనొసఁగితిని. ఈగ్రంథ మిట్టికట్టుదిట్టములతో సురక్షితమై యుండుఁగాక యనియే నేను గోరెదను. ప్రకాశకు లిందుకు

జాగ్రత్తపఱుపఱు. దీనిమాతృక తంజావూరిపుస్తకశాలలో నున్నది. బ్రహ్మశ్రీ మా. రామకృష్ణ కవిగారు దానిని బట్టి పదియేండ్లకుముందు దీని నొకతూరి ప్రకటించిరి. ఆముద్రణమున గ్రంథపాతము లెక్కువగా నున్నవి. తునాతునుకలై దురుద్ధరమయియున్న తంజావూరి తాళపత్త్రప్రతిని బరిశోధించి గ్రంథపాతములను దప్పులను బెక్కింటిని నేను జక్కఁబఱచుకొనియుంటిని. నాదగ్గఱ నున్నపాఠములు పోయెనేని యిఁక నీగ్రంథమును సరిపఱచుట శక్యము కాదనియే నానమ్మకము. తంజావూరి తాళపత్త్రప్రతి ముక్కలు ముక్కలై మిక్కిలి రూపు చెడియున్నది గాన దానినిబట్టి యిఁకఁ దత్తత్పాఠముల నుద్ధరింపఁ గుదురదు. ప్రత్యంతర మింతవఱ కెక్కడను దొరకలేదు. శ్రీనాథకృతిగా నిరూపిత మగుచున్న యీ చతురకృతి సమసిపోఁగూడ దను నభిమానముచే నాదగ్గఱనున్న పాఠముల నెల్ల సంకలనముచేసి యిట్లు ముద్రణమున కొసఁగితిని. తంజావూరి ప్రతికి మూలప్రతి గూడఁ బెక్కు గ్రంథపాతములు గలది గాఁబోలును, ఆప్రతివ్రాఁతలోనే పెక్కులోపములుగానవచ్చుచున్నవి. అందుఁ గృత్యారంభము గానరాదు. నడుమ నడుమఁ గథాసమన్వయము సరిగా నుండకపోవుట పెక్కుచోట్లఁ

గాననగును. అట్టి పట్టులు గొన్ని ముద్రణమునఁ జూపఁ
బడినవి. ఇతరగ్రంథములందుఁ గ్రీడాభిరామము లోనివి
గా నుదాహృతములయిన పద్యములు గొన్ని యిప్పుడీగ్రంథ
మునఁ గానరావు. అవి లుప్తగ్రంథభాగములలోని వగు
ననుటకు సంశయింపఁ బనిలేదు. మఱియు వేఱు పద్యము
లీగ్రంథములోనివిగా రచనామార్గములను బట్టి గుర్తింపఁ
దగినవి గలవు. వానిని గూడ సుపాఠ్యాంతరములలోఁ జూపు
దును. బహుప్రయోజనమైన యీ రసవత్ప్రబంధము
నకుఁ బ్రత్యంతరమింకెక్కడనేని దొరకొనునేని యంతయు
సంస్కరింపఁదగియుండును. సమగ్రగ్రంథోపలబ్ధి కాశించు
చున్నాఁడను. జాగ్రత్తతో గ్రంథప్రకటనము సలుపఁ
బూనిన శృంగారగ్రంథమాలాధిపతులను సంభావించు
చున్నాఁడను.

# ఉపోద్ఘాతము.

ఈక్రీడాభిరామకృతికర్త వినుకొండవల్లభరాయఁడని కృత్యవతరణికలోఁగలదు. అతని వంశవృక్షమిట్టిది:—

- విశ్వామిత్రగోత్రము
  - మంచెన్న †
    - చంద్రామాత్యుఁడు. కర్ణాటాధీశ్వరుఁడగు పెదబుక్క రాయలకు మంత్రి (భార్య పోచమ్మ)
      - మంచెన (భార్య తిప్పమ)
        - సింగన,
          - చంద్రమంత్రి
        - తిప్పన,
        - మల్లన,
        - చెన్నమంత్రి (భార్య త్రిపురమ)
          - వల్లభ,
            - భైచ,
            - మల్ల,
            - పోచ,
            - తిప్ప,
          - లింగన,
          - తిప్పన,
            - భైచన
            - మల్లన *(వల్లభ?)
            - తిప్పన.
          - సింగన,
          - భైరవ

---

† ఈ వంశవర్ణన మిక్కిలి తప్పులతో ననన్వితముగా నున్నది. జాగ్రత్తగాఁ బరిశోధించి ఉచితవిధమున సంస్కరించితిని. గ్రంథమునఁ జూడఁదగును. నేను సంస్కరించినవిధమున నీ వంశవృక్షమిక్కడఁ జూపితిని.

* ఈతఁడే కృతికర్త.

ఈ తిప్పయ వల్లభుఁడు తనకు మూఁడు గ్రామములు సర్వభోగముగాఁ జెల్లఁగా, ములికినాటిలోని మోపూరిఁ బరిపాలించెను. ఈ మోపూరు, ఉదయగిరి సీమలో నున్నది. అక్కడ భైరవుని కొండ యని గుహాలయముగల పర్వత మున్నది. అందు భైరవస్వామి గలఁడు. ఈ వల్లభుఁ డాభైరవస్వామిభక్తుఁడు. క్రీడాభిరామము కృత్యవతరణికలో నా భైరవస్వామి ప్రశంస గలదు గాఁబోలును. కృత్యవతరణిక యిప్పు డీపుస్తకమున లోపించినది. ప్రాయికముగా నాటకములు, ఏవో దేవోత్సవ సమయములందుఁ బ్రదర్శించుటకై రచింపఁబడినట్లు ప్రస్తావనలోఁ జెప్పుట సంప్రదాయసిద్ధము. ఇదికూడ నట్టి దేవోత్సవ సందర్భమునఁ బ్రయోగించుటకై రచింపఁబడినట్లు ప్రస్తావనలోఁ జెప్పఁబడియుండును. ఆదేవోత్సవమీ మోపూరి భైరవుని తిరునాళ్లయి యుండును. ఇన్ని విషయములను స్ఫురింపఁజేయునదిగాఁ బ్రబంధరత్నావళిలో వల్లభరాయని వీథినాటకములోని దని యీక్రిందిపద్య ముదాహృతమై కానవచ్చుచున్నది.

సీ. చంద్రఖండములతో సరివచ్చు ననవచ్చు
విమలదంష్ట్రాప్రరోహములవానిఁ
బవడంపుఁగొనలతోఁ బ్రతివచ్చు ననవచ్చు
కుటిలకోమలజటాచ్ఛటలవాని

నింద్రనీలములతోఁ జెనవచ్చు ననవచ్చు
  కమనీయతర దేహకాంతి వాని
నుడురాజరుచులతోఁ నొఱవచ్చు ననవచ్చు
  చంచన్మదాట్టహాసముల వాని

సిగ్గుమాలిన మొలవానిఁ జిఱుతవాని
నెల్లకాలంబు ములికినా డేలువాని
నర్థి మోహపురాన నవతార మైనవాని
భైరవునిఁ గొల్వ వచ్చిరి భక్తవరులు.

ముల్కినాటిలోని భైరవస్వామి యనుగ్రహ మీయుపలబ్ధ గ్రంథభాగమునఁ గూడ రెండుచోట్ల స్మరింపఁబడినది. 'ప్రత్యక్షమొనరించి భైరవస్వామిచే సిద్ధసారస్వత శ్రీ వహించె'నని యుపవతరణికలోను,

చ. ముదమున ముల్కినాటిపుర మోహనశైలసువర్ణకందరా
  సదనుఁడు కాలభైరవుఁడు శంభునిపట్టి సమగ్రవైభవా
  భ్యుదయపరంపరావిభవముల్ గృపసేయుఁ గవీంద్రకాంక్షిత
  త్రిదశమహీరుహంబునకుఁ దిప్పయవల్లభరాయమంత్రికిన్."

అని కృత్యంతమునను గలదు. గ్రంథమధ్యమునఁ గూడఁ గాలభైరవ వర్ణనము గలదు. కృత్యంత పద్యమున భైరవుఁడు ముల్కినాటి పుర మోహనశైలసువర్ణకందరాసదనుఁడని వర్ణితుఁ డయ్యెఁగదా! ఇప్పుడా భైరవుని కొండలోని గుహాలయమును దొరతనమువారు

యుండును. అట్టి శయ్యాసౌభాగ్య మీగ్రంథమున నను పదమును గానవచ్చుచు, శ్రీనాథుని పేరిని బట్టియిచ్చు చున్నది. శ్రీనాథుని యితర గ్రంథములకును క్రీడాభిరామమునకును గల రచనాసామ్యములఁజూపుచున్నాఁడను.

శా. సారాచారమునన్ వివేకసరణిన్ సౌభాగ్యభాగ్యంబులన్
ధౌరంధర్యమునన్ బ్రతాపగరిమన్ దానంబునన్ సజ్జనా
ధారుం డిప్పనమంత్రివల్లభు నమాత్యగ్రామణిం బోల్పఁగా
వేరీ మంత్రులు సింధువేష్టితమహోర్వీచక్రవాళంబునన్. క్రీడాభి.

శా. వేరీ నిన్నెదిరింపఁగా జగమునన్ వీరుల్ ప్రతాపోద్ధతిన్
ధౌరంధర్యమునన్ బ్రభావమహిమన్ ధైర్యంబునన్ జాపలీ
లారంభంబున సాహసిక్యమున బాహాశక్తి దివ్యాయుధో
దారప్రౌఢిమ దేవదైత్యనరగంధర్వాదిసంఘంబునన్. -హర.

గీ. గార్గ్యసిద్ధాంత మత ముషఃకాలకలన
శకున మూనుట యది బృహస్పతిమతంబు
వ్యాసమతము మనఃప్రసాదాతిశయము
విప్రజనవాక్య మరయఁగ విష్ణుమతము. -క్రీడాభి

గీ. గార్గ్య సిద్ధాంతమత ముషఃకాలకలన
శకున మూనుట యది బృహస్పతి మతంబు
విప్రజనవాక్య మరయంగ విష్ణుమతము
సర్వసిద్ధాంత మభిజిత్తు సమ్మతమగు. -భీమఖండము.

శా. ప్రాలేన్ దిక్కులఁ భానుభావ్యతికర ప్రక్రీడదర్కోపల
జ్వాలాజాల జటాల జాంగలతటీ వాచాలకోయష్టులై

రోలంబంబులు మూఁతిముట్టవెఱచెన్ బ్రోవ్వేఁడబీరెండలన్
జాలంబ్రాఁగికరంబువేఁడియగుకాసారాబ్జమైరేయముల్. -క్రీడాభి

శా. మాళిం గోహళి సంఘటించినక్రియన్ మధ్యాహ్నవేళన్ మహా
కాళంబైన నభోవిభాగమున వీఁకం గాసె బీరెండ యా
ప్రాలేయాహిత సంప్రదీప్త కిరణప్రక్రీడ దర్కోపల
జ్వాలాజాలజటాల జాంగలతటీవాచాలకోయష్టియై.

పద్యమునకుం బద్యమూలాధారము ప్రక్రీడ దర్కోప
లేత్యాది సమస్తపదసంవిధానము భట్టమురారి ప్రణీత మగు ననర్ఘ రాఘవనాటకమందుఁ గలదు. శ్రీనాథునకు భవభూతి భట్టమురారి నాటకములమీఁద నభిమానము మెండు. వారినాటకములలోని రచనలను బెక్కుచోట్ల నాతఁడుపుడికి పుచ్చుకొన్నాఁడు.

శ్లో. ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడ దర్కోపల
జ్వాలాజాలజటాలజాఙ్గలతటీనిష్కూజకోయష్టయః;
ఘౌమోష్ణ ప్లవమానసూరకిరణ క్రూరప్రకారా ద్రుశో
రాయుష్కర్మసమాపయన్తి ధిగమూర్మధ్యాహ్నశూన్యాదిశః.

అనర్ఘరాఘవము.

మఱియు,

వ్యామగ్రాహ్యస్తనీభి శ్శబరయువతిభిః, కౌతుకోదంచదక్షం
కృచ్ఛ్రాద న్వీయమానః క్షణమచలమసౌ చిత్రకూటం ప్రతస్థే.

అనర్ఘరాఘవము.

శా. అమిత్రావరుణాంశసంభవుని వింధ్యాటోపవిధ్వంసి లో
పాముద్రాసహితుం గనుంగొనిరి యుత్పన్నప్రమోదంబునన్
వ్యామగ్రాహ్యపయోధరల్ కుటిలనీలాగ్రాలకల్ తథ్యమి
థ్యామధ్యస్థితమధ్య లాటవిక సేనాధీశసీమంతినుల్.

శా. ఆమోదంబున వేటలాడుదురు నీహారాద్రికాంతారరే
ఖామధ్యంబునఁ జాపటంకృతులతో గంధద్విపశ్రేణులన్
క్షామక్షామమనోజ్ఞమధ్యములు గుంజాభూషణాలంకృతల్
వ్యామగ్రాహ్యపయోధరల్ శబరసేనాధీశసీమంతినుల్!.

కాశీఖండహర విలాసములందలి యీపద్యద్వయము పయిమురారి శ్లోకచ్ఛాయగలది. 'వ్యామగ్రాహ్య' పద ప్రయోగమున శ్రీనాథునకుఁ బ్రీతిమెండు. బహువారము లాతఁ డాపదమును బ్రయోగించును.

వ్యామగ్రాహ్యస్తనులగు భామినులు - శృంగారనైషధము

ఇది సరిగా భట్టమురారిప్రయుక్తపదమే.

వ్యామగ్రాహ్యకుచంబు లంటి— శివరాత్రిమాహాత్మ్యము.

క్రీడాభిరామమునఁ గూడ నీపదము గలదు:

వ్యామగ్రాహ్యనితంబబింబకుచభారాభీలభద్రాకృతుల్:-

వ. టిట్టిభ యదె చూడు వరుణరాజవారాంగనావిలాసదర్పణాను
కారియై యహర్పతి గ్రుంకఁబోయె. క్రీడాభిరామము.

క. చరమాచలశిఖరంబునఁ
దిగయై యొక్కింతదడవు దినకరుఁ డొప్పెన్

వరుణునిశుద్ధాంతంబున
నరవిందాక్షులకు మించుటద్దంబగుచుఁ. భీమఖండము.

ఇట్టి వింకను గలవు.

వ. నెఱసంజయు మసమసకని చీకటియుం గలసి దిక్సౌధకూట వాటీనికరంబుల క్రేల విడిచినగురువెందపూసలపేరునుంబోలెఁ బొలుపు మిగిలె. క్రీడాభిరామము.

క. పసుఁబాపయొండకొనలును
మసమసకనియిరులుఁ గలసి మనమలరించెన్
వెసల నలుగడల గుంజా
విసరంబులసరులు క్రేలవిడిచినభంగిన్.—నైషధము.

వ. సంజకెంజాయయుఁ గలయఁబోసి గురువెంద పేరులయందంబు వహించుటయు, నైషధము.

ఇట్టి వింకను గలవు.

గన్నేరుంబూఁజాయ కరమొప్ప నీర్కావి
మడుంగు గోపతి పిండెపిడిచి కట్టి క్రీడాభి.
గన్నేరుంబూఁజాయఁ గనుపట్టు జిలుఁగైన
సలిలకాషాయవస్త్రంబు గట్టి నైషధము.
గొజ్జంగిపూనీరు గులికి మేదించిన
గంగమట్టి లలాటకమునఁ దీర్చి క్రీడాభి.
గొజ్జంగిపూనీరు గులికి మేదించిన
కమ్మకస్తురి మేనఁ గలయఁ గలదు. కాశీ.
నిద్దంపువెలిపట్టునెఱిక దూలినయప్డు
తొడలమించులు వెలిఁ దొంగలింప క్రీడాభి.

అచ్చవెన్నెలచాయ నవఘటింపఁగఁజాలు
నిద్దంపువెలిపట్టునెఱికఁ గట్టి — నైషధము.

చలిగొన్న వెలిపట్టుజన్నిదంబులలుంగ
యంటులు వాయంగ నటుతవైచి — క్రీడాభి

చలిగొన్న వెలిపట్టుజన్నిదంబులతోడ
రత్నాలతారహారము ధరించి — శివరాత్రి.

గంగమట్టియతోడ సాంగత్య మెడలిన — క్రీడాభి.
గంగమట్టి లలాటకమున దీర్చి — క్రీడాభి.
గంగమట్టియమీఁదఁ గస్తూరి సమున — శివ.
తోఁకచుక్కలఁ బోలు తోఁగంపుఁదెలికన్నులు — క్రీడాభి.
తోఁకచుక్కలఁ బోలుదృక్కోయుజముల — నైషధము.
అదె ముద్దరా ల్మసానమ్మనివాసమ్ము — క్రీడాభి.
మోసపోక ముసానమ్మ ముద్దరాలు' — కాశీ.
చరణాంగుళీకుటిలనఖశిఖాకోటికుట్టనమున — క్రీడాభి.
కుటిలచంచూపుటకోటికుట్టనమున — నైషధము.
కుటిలపాటలజటాంకురకుట్టనంబున — కాశీ.

ఇట్టి వింకను బెక్కులు.

కంఠగ్రైవేయఘంటికాటంకారంబులు — క్రీడాభి.
ఆఖండలదిశావేదండకంఠగ్రైవేయఘంటికాటంకారంబునుం
బోలె, — నైషధము.
కరిఘటాగ్రైవేయఘంటికాటంకారంబులం బ్రోదిసేయుచు

ఈ సమాసము, భట్టబాణు నిరచనలోఁ గలదు. శ్రీనాథుఁడు దీని నింకను బెక్కుచోట్ల ననుకరించెను.

చాంపేయకుసుమచ్ఛదచ్ఛాయాదాయాదంబులైన—క్రీడాభి.
కఠోరగపాఠీనచ్ఛాయాదాయాదంబులైన భీమ.
సుకుమారశుకచ్ఛదచ్ఛాయాదాయాదంబులైన

ఇట్టి వింకను బెక్కులు గలవు.

ముఖరవీణాక్వాణపాణింధమంబైన మధురస్వరంబున క్రీ.
కలమధురవీణాక్వాణపాణింధమంబైన యెలుంగెత్తి భీమ
కాలకూటచ్ఛాయాపాణింధమంబైన కాశీ.
గంధఫలహారిపాణింధమంబు శివ. మా.

సంధ్యారాగంబు నింగి యుంగలికింబునం బెట్టి —క్రీడాభి
నింగియుంగలికాన నభ్యంగమాచ్ఛ- కాశీఖండము.

ఇట్టి వింకను బెక్కులు గలవు.

ఘ్రాణపుటకుటీరములం గాపు ముండం దొడంగె క్రీడాభి
నాసికాపుటకుటీకుటుంబియగు పక్వాన్నగంధంబు కాశీఖండము
నాసికాపుటకుటీరకోటరాంతఃకుటుంబితాపాటవమున —నైషధము.

ఇట్టి వింకను గలవు.

శా. పంచారించిననీపయోధరము లాస్ఫాలింతునో లేతబో
మ్మంచుం గెంజిగురాకుమోవి జిసిధాత్వర్థం బనుష్ఠింతునో
పంచాస్త్రోపనిషద్రహస్యపరమబ్రహ్మస్వరూపంబు నీ
కాంచీదామపదంబు ముట్టుదునో యోకర్ణాటతాటంకినీ! క్రీడాభి

మర్మజ్ఞు లీపద్యము వినంగనే శ్రీనాథునిరచనమని గుర్తింపం గల్గుదురు. జిసిధాత్వర్థపదప్రయోగమున నాతనికి నభిరుచి హెచ్చు.

గామినీరూపంబు గైకొన్న శంబరా
రాతి కాలాయసాస్త్రంబువోలె; శివరాత్రిమా.

అదె దారువనభూమి—
అదె భైరవస్థాన మటమీఁద నల్లదె —క్రీడాభి.

ఇత్యాదిపద్యములు రెండింటినిబోలుపద్యములు:—

అదె సంవేద్యము కోటిపల్లి యదె—ఇత్యాది
అదె పట్టిసస్థానమిత్యాది— భీమఖండము
అదె వియద్వాహిని యదె మణికర్ణిక—
యదె కాశి నిఖిలకల్యాణరాశి—ఇత్యాది కాశీఖండము.

అదె దారువనభూమి—ఇత్యాదిసీస (61 పుట) మును దాని, తర్వాతిది.

తియ్యనివింటిజోడుగల తిగ్గరి దేనిదనుం గన నొత్తిగిల్లియు
య్యొయ్యన వంకగొక్కుఁబడ నొత్తెడుఁ జూచి తెపుష్పబాణముల్ క్రీడాభి.

ప్రతిభవనభిత్తిభాగంబునం జిత్రించిన చిత్తరువులయందుం గోరకిత నత్రలతాభాగంబులం గుసుమకంకపత్త్రంబుల వంకలొత్తుచు రతిదేవి వృత్తస్తనంబుమీఁద నత్తమిల్లిన యున్మత్తచిత్తభవు విక్రమసంపత్తి ప్రకారంబును, బట్టపగలు యోజనగంధ యను గంధగజగమనవ్రేటు వడిమంగివనూచిత్రోట్రుపడు వసిష్ఠపౌత్త్రు దృష్టిప్రియత్వంబును నాచార్యభార్యయగు తారాదేవిమీఁదఁ దారకొరాజుపలవుచీటంబు వాటంబు నేయుఅనేకటాక్షవీక్షావిక్షేపమ్ములును, ధృతి మాలిమాలినీ సైకతంబున నేకతంబున గురునెందపాదలో వేలుపులంజియకెం జిగురు చవిమాచిగ్ర శిక్షగంగా త్రాణా కేశంబుగ గుసుమకోదండజయడిండిమం బగు విభాండకసుతునవసుత మండలాసక్తియు బృందావనంబునందు

ముకుందుం డొనరించిన నందవ్రజవధూవిహారాడంబరంబును నంబురుహాసూతి యొడుపట్టించిట్టికొనిన పట్టునుం బురుహూతుండు గౌతమకళత్రంబుమీఁదఁ గల్పించిన చీకటితప్పును

హరవిలాసము దారువనవిహారము.

'అదె దారువనభూమి' ఇత్యాదిపద్యమున వర్ణితములయినకథలే మఱియు 'తియ్యనివింటిజోదు' ఇత్యాది పద్యమునఁగల రతిమన్మథస్థితియే యీ హరవిలాసవచనమునఁగానవచ్చుచున్నవి. మఱియు స్త్రీక్రీడాభిరామ రంభ పద్యమున 'మాలినీతీరనిర్మలసైకతములలో మేనకాప్సరసతో మేలమాడె' నను విశ్వామిత్రప్రశంసాసీసచరణమును, పయిహరవిలాసవచనగత విశ్వామిత్ర ప్రశంసయు 'మాలినీతీరసైకతపదాంకితములుగా'నుండుటఁ బరికింపఁదగును. మఱియుఁ బయిక్రీడాభిరామహరవిలాసచిత్రరచనావర్ణనారీతులే శృంగారనైషధమునను సమానరీతితోఁ గలవు.

తే. కోరగించినకడకంటికోలికిఁ జూచి
వాఁడివాలికపూఁదూపువంక దీర్చు
చోరగి రతిదేవి పాలిండ్లనొత్తిగిలిన
యించువిలుకాని వ్రాసినారిడుపునందు.

సీ. అమరవల్లభుఁడు గౌతముకూర్మియిల్లాలుఁ
జీకటితప్పుఁ జేసినవిధంబు

సితభానుఁ డాచార్యచిగురాకు బోఁడిపైఁ
గన్నువైచిన కన్నెకలువపువ్వులు
నట్టేట దాశకన్యకకు నువ్విళులూర
జాలిఁ బొందినపరాశరువిరాళి
గారాపుఁగూఁతుపైఁ గాఁగానిపనిఁ బూను
వనజసంభవుని నెమ్మనము వెలితి

దారువనవీథి శీతాంశుధరుని అంకు
శాంకరో పాలభామినీచాతుర్యకేళి
కామోపభోగములు మించ కానఁబడఁగఁ
దీప్చ యాదుష్ప్రయుంజుఁ బ్రతించినారు. నైషధము.

జారచోర మహాధూర్తచక్రవర్తి
దేవవేశ్యాభుజంగుండు తెలుఁగుభర్త. క్రీడాభి.

జారచోరాదిధూర్తవిహారభూమి నైషధము.

సంతతము దేవవేశ్యాభుజంగుఁ డతఁడు. భీమఖండము.

కోకిలము పంచమశ్రుతిఁ గూసినట్లు
కనుమ యవ్వలిదేశంబు కర్ణకాంత. క్రీడాభి.

ఒకదానినొకటి రెట్టించుకొనుచుఁ గోకిలములు కొసరి కొసరి కూయుట యిక్కడ వర్ణితము. ఇది శ్రీనాథ సర్వగ్రంథ సాధారణము.

పంజరంబున శుకశ్రబంధగీతి
కనుమ యవ్వలికర్ణాటకమలముఖులు. శివరాత్రి.

ఈ 'కనుమయవ్వలి కర్ణాటకమలముఖుల ప్రస్తావము పూర్వమును ఇతరత్రాదృష్టమును; కనుక నేముదాని

పకు లర్థముతోప కేమో వేఱుపాఠమును సంస్కరించి చేర్చి దీని నధోజ్ఞాపికలో నుంచిరి.

గీ. వాహకుఁ డెక్కి విడిచినవారువంపుఁ
గోదమయునుబోలె రతికేళిమదము డిగ్గి
యలసభావంబుతోడఁ గర్ణాటవేశ్య
వచ్చుచున్నది యదె విప్రవర్య! కంటె! క్రీడాభి.

చండాలకులవరాహోహ వాహనం డెక్కి విడిచినవారువంబునుబోలె సంభోగమునం దృప్తిచని—శివరాత్రిమాహాత్మ్యము

కద్రూమహాదేవిగారాపుసంతతి
మధుకైటభారాతిమడుఁగుఁబాన్పు క్రీడాభి.

ఏ యింతులకుఁ బుట్టినిల్లు దుగ్ధాంభోధి
మధుకైటభారాతి మడుఁగుఁబాన్పు - కాశీఖండము

ఈ క్రింది శివరాత్రిమాహాత్మ్యపద్యమున నితర కవ్యసాధారణములగు పదములు గలవు.

చ. స్థితిచెడి మాంసభోజనము చేసి జనంగమువంశభామినీ
రతిఁ బరితంత్రుఁ డైనపుడుఁ బ్రత్యహముం ధరియించుచుండు న
ప్పతితుఁడు గంగమట్టియయుఁ బ్రన్న విస్నని నీరుఁ గావిదో
వతులను ... ములు వంశ్యులయిండ్ల భుజించుఁ గోరికన్.

'అలరుంబోఁడి జనంగమప్రమద' 'గంగమట్టియతోడి సాంగత్య మెదలిన' 'ప్రన్ననిపట్టుతోఁ గముధరించి' 'గన్నేరుఁబూఁజాయ కర మొప్పనీర్కావిమడుఁగుదోవతి'- క్రీడాభిరామము.

పై 'ప్రన్నని' పదము శ్రీనాథుని సర్వగ్రంథము లందు బహువారములు ప్రయుక్తమయ్యెను.

ప్రన్నఁగాఁ బెనఁగొన్న బ్రహ్మసూత్రంబులు -భీమఖండము.
భానుదీప్తులనీటారిప్రన్నసైఁ -హరవిలాసము ఇత్యాదులు.
ముక్కుసోణంబుదాఁకను జెక్కుటొకటి -క్రీడాభిరామము.
ధాతపతిముక్కుసోణంబు గాఁకఁగోసె -కాశీఖండము
కటికి హొన్నాళ్లఁబు గండగత్తెఁ పట్టి -క్రీడాభి.
హొన్నాళంపుఁ గరాచూరి -శివరాత్రి.

ఈ పదమీ రెండు చోట్లఁదప్పనాకిఁక నెక్కడనుఁ గానరాలేదు.

బ్రాహ్మణకాంతలు తాలఁబోయఁగఁ జ- క్రీడాభి.
దక్షమైన ప్రౌఢ [illegible] తాలఁబోసి. హర విలా.
గొడ్డెలు కలఁకపుట్టె- క్రీడాభి.
నీపడ్డపాటు గొడ్డెలుగా- హరవిలా.
కాశీఖండము.

ఈపదము శ్రీనాథుని యవసానకాల పద్యమునను గలదు.

అందుకొని పుష్పలావికిఁ కద్యాగమిచ్చె -క్రీడాభి
దానధర్మంబులొనరించి త్యాగమిచ్చె- శివరాత్రి.
కంచెలోఁ దెగఁ గుట్టియూఁడు నెలచేడియయొఁజ విషయాభిలాషియై క్రీ.

పై వాక్యమందలి కడపటిపదము నశ్లీలార్థమున శ్రీనాథుఁడే పలుదడవలు ప్రయోగించినాఁడు

విద్వజ్జ [illegible] వస్తురు నైషధము.

ఉ. గండము దప్పె నాంధ్రకవ గానకె చిన్నటిరేఖ పుష్పకో
దండుని వెలఁ గూడకయ తద్దయు నిల్చితిఁగాని యయ్యయో

బందరువారి పాపికిని బైటిపసారమె కాని యందులోఁ
బుండట యెల్లవంకఁ జెడిపోఁడుఁగదా విషయింపఁబోయినన్.

ఈపద్యము శ్రీనాథుని చాటుధార యని సి-పి-బ్రౌను దొరగారు సేకరించిరి.

అయ్యగారికి జోహారులనుచు మ్రొక్కి- -క్రీడాభి
అయ్యగారికి నమస్కారంబులని -శివరాత్రి.
వేశ్యాజనంబునకు నావివరుసయొక్కటిది. క్రీడాభి,
వారకాంతాజనమునకు నావిగలదె - హంసవింశ.
పులుఁగురాయనిదత్తాలపున్యాభిక్త- క్రీడాభి
పోసఁగవడ్డించెఁ దత్తాల పున్యాభిక్త -హరవిలా.
పుగములోఁ దత్తాల పున్యాభిక్త భీమఖండము.
కసటువోవఁగఁదోమి కడిగి బోరగిలంగ -క్రీడాభి
కసటువోఁ దెలినీటఁగడిగియూటార్చన- హరవిలా.
గోధూళిలగ్నంబున నార్యనాటికిఁ బ్రవేశించి క్రీడాభి.
గోధూళిలగ్నంబునంబుఁ బుఁబ్రవేశింపవలయు- భీమఖండము.
శీతకాలంబుగడిమాడ సేయఁగుడుచు
భాగ్యవంతుఁడు జెూపాడిపల్లెపట్ల క్రీడాభి.
నడినూక లేనియన్నము
వడఁబోసిన నెయ్యి బుడమువరుగుల్ పెరుగుల్
గడిమాడ సేయఁ బెట్టిన
యడిమా చెలసంబిపడుచునడిగితిననుమిా. శ్రీనాథుని చాటుధార.
అప్పసమెవ్వాఁడో యొకండు రాత్రిసురతప్రౌఢిఁ దనుఁదేల్చినన్
వసివాళ్వాడుచు వచ్చుచున్నయది కన్గొంటాంగసం జూచితే.

పసనెవ్వాఁడో యొకండు రాత్రిరతులఁ బల్ గాసిగావించినన్

క్రీడాభిరామము.

లక్ష్యగ్రంథపాఠము

సీ. ఒక చెంప కోరగా నొనఁగూర్చి దిద్దిన
తురుమునఁనుండి క్రొవ్విరులు జాఱ
రాత్రి యెవ్వాఁడో బల్ రతుల గాసి యొనర్ప
బడలిక నడుగులు తడఁబడంగ
వింతవారలఁ జూచి వెస నవ్వినను గప్పు
గలదంతముల కాంతి వెలికిఁ దోఁప
చిడిముడి నడచుటఁ జెలరేఁగు గుబ్బల
పైఁదాఁకి యొక్కింత పైఁటజాఱ
చెమటచేఁ దిరునామంబు చెమ్మగిల్ల
హాళి దాఁచేత పిడియంబు గేలుకొలిపి
గంగపురిరాజవీథిఁ గానంగనయ్యె
నాగనగరంబులోఁ [illegible] వైష్ణవవధూటి శ్రీనాథునిచాటుధార.

క్రీడాభిరామములోని వగు నీ క్రిందిపదములు శ్రీనాథుని యితర గ్రంథములందు బహుస్థలములఁ గాన వచ్చును. 'బాలార్కకిరణసంపర్కంబు' 'వీథీవిటంకంబు' 'పదియార్వన్నె పసిండి' 'చెక్కుటద్దములు' 'కోకిలము పంచమశ్రుతిగొసరినట్లు' 'కలకంఠీకలకంఠకోమలకుహూకారంబు తోరంబుగాఁ' 'ఘంటాఘణాత్కారముల్' 'కప్పురభోగివంటకము' 'పెసరుఁబప్పు' (శ్రీనాథునకుఁగంది

పప్పు ప్రియముగా దేమో! పెసరుఁబప్పు నేబహువారములు పేర్కొన్నాఁడు.') 'ఓలగండము' 'మిసిమింతుఁడు' 'అలవోక' 'కట్టెలు' 'ఉబ్బూఁతలు' 'కలికిచూపులు' 'సప్తపాతాళ విష్టపములు' 'జంగాళము' 'అహల్యాజారుఁడు' 'ఒనపరి మన్మథుండు' 'చక్రవాకులు' 'పాటపాట' 'వల్లువము' 'పటితాళించు' 'కర్ణాటతాటంకిని' 'ద్యావాపృథ్వ్యవకాశముల్' 'దాసనపుఁబువ్వుఁజాయ' 'త్రస్తగులు' 'ప్రేమ సంధుక్షణాగర్భంబు' 'కుసుమంబెట్టు' 'జేపాడి'

మఱియు, నాంధ్రభాషోద్ధారకులగు సి-పి-బ్రౌను దొరగారు, క్రీ 1830, కింకను బూర్వకాలముననే సంకలనముచేసినచాటుధారలలో ''మీనవిలోచనంబులును'' (32 పుట చూచునది) ఇత్యాదిపద్యమును, శ్రీనాథుని వీథినాటకములోనిదానిఁగా సేకరించిరి. దొరగారికి వేఱొక వీథినాటకము దొరకలేదు. వారు శ్రీనాథునివీథి నాటకములోనిదిగావిని సేకరించిన పయిపద్యము స్పష్టముగాఁ బూర్వోత్తర సందర్భములతో నీ క్రీడాభిరామమున నున్నది.

మఱియు, నిప్పటికేడెనిమిదియేండ్లక్రిందట నేను గుంటూరుమండలమున మోదుకూరను గ్రామమున బల్లెం కనకరాజుగారని పేరుగల బటాజుగారియింటఁ

ప్రాచీనతాళపత్రగ్రంథములఁ బరిశోధించుటలో హరిశ్చంద్రనలోపాఖ్యానపుఁదాళపత్రప్రతి ముఖపత్రములందీ క్రింది వ్రాఁతను జూచితిని.

"కాకుళ్లతిరునాళ్లనాడు చెప్పిన శ్రీనాథవీథీనాటకం-
హైమగ్రావనితంబబింబకుచహారాభీలభద్రాకృతుల్
కామాంధల్ (16పుటలోసమగ్రపద్యముచూడనగును)

చ. కలసిపెనంగుకాలమున గాజులచప్పుడు గాదు కంటి కిం
పలరఁగఁ జూఁబనక్రియకు నడ్డముగా మెసఁద్రాడుగేడు ప
దలుగుఁ లఁబాఱుచుండుగుసుమాస్త్రగృహంబునవారిపూరముల్
వలపులపుట్టినిల్లు విధవల్ జెడనాడిన నోరు పుచ్చదే!

ఈ రెండుపద్యములే కాక నేను చాటుపద్యమణిమంజరి రెండవభాగమునఁ గూర్చినచాటుధారలు ప్రౌఢదేవరాయలసభలో డిండిమ శ్రీనాథ వివాదసందర్భమందలి చాటుధారలు పెక్కులు గూడ నక్కడ దొరకెను. శ్రీనాథుఁడు ప్రౌఢరాయలసభలలో బాలా యువతీ ప్రౌఢాలోలలమీఁదఁ జెప్పినపద్యములును నందున్నవి. అవియెల్లనసర్ఘ రత్నములు! తెనాలితాలూకా మోదుకూరిలోను, రేపల్లెతాలూకా పల్లెకోనలోను విద్వాంసులగు భట్టురాజులు పూర్వము వెలసియుండిరి. వారు సేకరించిన తాళపత్రగ్రంథములు మంచివి నిన్న నేఁడు మంటిపాలయినవి. ఈ విషయము స్థలాంతరమున వ్రాసి

యుంటేని. కనకరాజుగారి యింటిలోని పయి తాళపత్ర పుస్తకము "పరీధావినామ సం॥ వైశాఖ శుద్ధ ౬ భాను వారం వరకు బల్లెం అమ్మిరాజు వ్రాసినది."

పయిరెండుపద్యములలో మొదటిది యించుక పాఠభేదముతోఁ గ్రీడాభిరామమునఁగలదు. రెండవదియు నందుండవలసినది కాఁదగును. క్రీడాభిరామమునఁ బెక్కు గ్రంథపాతములచే నాపద్యముజాఱిపోయియుండవచ్చును. పయి తాటాకు పుస్తకమును వ్రాసిన కాలమగు పరీధావి వత్సరము, డెబ్బది యైదేండ్ల క్రిందటిదిగాక యంత కఱు వది యేండ్లకుఁ బూర్వపుఁ బరీధావి యగును.

శ్రీనాథుఁడు పల్నాటివీరచరిత్ర ద్విపద ప్రబంధ మును రచియించెను. క్రీడాభిరామమున ద్విపద పల్నాటి వీరచరిత్ర ప్రశంసగలదు. మఱియుఁ దత్కథా విశేషవర్ణ నము హెచ్చుగాఁగలదు. తన కాకథ ద్వర్ణనముఁజేసి యుండవచ్చును.

శ్రీనాథుఁడు సాతవాహనసప్తశతిని దెలిఁగించె ననుటకాక్షేపించువారెవ్వరునుండఁగూడదు. 'నూనూఁగు మీసాల నూత్నయౌవనమున సాతవాహన సప్తశతి నొడివితి' నని కాశీఖండమునఁ జెప్పుకొన్నాఁడు. ఆ విద్వాంసులయదృష్టలోపముచే నా యాంధ్ర

గ్రంథ మీకాలమునఁ గానరాకున్నది. కాని మూల మగు ప్రాకృతగ్రంథము సవ్యాఖ్యముగా ముద్రితమై సహకూరుచున్నది. అందు చతుర్థశతకమున పదునైదవ గాథ యీక్రిందిది:—

ఝంఝావా ఉత్తణిఏ
ఘరమ్మి రోఊణ ణీసహణిసణ్ణమ్
దావేఇ అ గఅవఇఅం
విజ్జుజ్జోఓ జలహరాణమ్.

దీనికి సంస్కృతచ్ఛాయయిట్లు:—

ఝంఝావాతోత్తృణితే
గృహే రుదిత్వా నిస్సహనిషణ్ణామ్
దర్శయతి గతపతికాం
విద్యుదుద్ద్యోతో జలధరాణామ్.

క్రీడాభిరామమున నీ క్రింది పద్యమున్నది.

మ. పటుఝంఝాపవనోత్తృణాలయములో భద్రంబునన్ బట్టెకం
కటిపై ముచ్చుముడింగి నిర్గతవియోగగ్లాని శోషిల్లి యె
క్కటి నిద్రించుచు నున్న వాడవనితన్ గర్జావచఃప్రౌఢిమన్
దటిదుద్ద్యోతము సూపు నట్టనడురే ధారాధరశ్రేణికిన్.

పయిసాతవాహనసప్తశతీగాథ కీపద్యము సరియయిన తెలుగుచేత యని నిరూపించుట కధిక ప్రయత్న మక్కఱలేదు. ఝంఝా-వాత-ఉత్తృణితే-గృహే

అనుపదములకు – ఝంఝా – పవన – ఉత్తృణ – ఆలయములో – అని తెలుఁగుచేఁత. రుదిత్వా – నిస్సహా – నిషణ్ణామ్ – అను పదములకు 'భద్రంబునఁ – మొదలు, నిద్రించుచున్న – వఱకు శ్రీనాథసంప్రదాయానుగుణమైన విపు. వివరణము – గతపతికాం – వాడ (పాంథ అని పాఠమైయుండును.) వనితఁ, గర్జావచః ప్రౌఢిమఁ – శ్రీనాథ రచనా సంప్రదాయానుగుణమైన, యధికగుణసంపాదకమైన యమూలపదమిది. విద్యుదుద్ద్యోతః – తటిదుద్ద్యోతము దర్శయతి – చూపుఁ – నట్టనడురే – ఆవశ్యక మయిన గుణసంపాదకమయినయమూలక పదమిది. జలధరాణామ్ ధారాధరశ్రేణికిఁ – ఝంఝా – ఉత్తృణఉద్ద్యోతపదములు మక్కికిమక్కిగాఁ గూడఁగలవు. ఇట్లీ తెల్గుపద్యము సాతవాహనసప్తశతీ గాథకుఁ దెలుఁ గగుట విస్పష్టమగుచుండఁగా, సాతవాహనసప్తశతిని శ్రీనాథుఁడు తెలిఁగించుట ప్రఖ్యాతమైయుండఁగా, శ్రీనాథుని కాలముననే క్రీడాభిరామరచనము జరగియుండుట (శ్రీనాథుఁడును వల్లభరాయఁడును సమకాలమువారుగాన) సునిశ్చితమైయుండఁగా, శ్రీనాథుని యాంధ్రీకరణరీతి యీపద్యమునఁ బరిస్ఫుట మగుచుండఁగా, క్రీడాభిరామము ప్రేమాభిరామ మను సంస్కృత రూపమునకు మక్కికిమక్కిగా

దెలుఁగునఁబెట్టఁబడిన ప్రతిబింబము గాదనుట (ఈపద్యఁ మునుబట్టికూడ)యంగీకరించి తీఱవలసినదైయుండఁగా, నీ పద్యముగాని యీ పద్యముగల గ్రంథముగాని శ్రీనాథ రచితము గాదనువాదమున కాదరువుండునా! నేనీపద్యము నకు మూలము నిప్పుడు సాతవాహనసప్తశతి నుండి యెత్తిచూపితినిగాన యిఁక దీనిని ప్రక్షిప్తపద్యముగాఁ బరిగణించి పరిహరింపవలెననువాదము బయల్పడఁబోవు నుగాఁబోలును! వాదమా నీకు వందనము! ఇదివఱకే యిట్టివాద మొకటి పుట్టియున్నది. "ఈగ్రంథముతో శ్రీనాథునకు సంబంధముకలదని యంగీకరింపవలసినదేయనియు శ్రీనాథుఁడు వల్లభరాయనియెడఁ గల స్నేహబాంధవ ముల కలిమిచే నీగ్రంథరచనమున నాతనికి విశేషముగాఁ దోడ్పడి పెక్కు పద్యములు రచించియిచ్చియుండుననియు, శ్రీనాథవల్లభరాయలయిద్దర గౌరవమునకుఁగూడ నీయభి ప్రాయము నిర్బాధకమైనదనియును-" 'కవియశోలోభ మున వల్లభరాయఁడు విభవ మొసఁగి శ్రీనాథునిచే స్వకర్తృకముగాఁ జెప్పించుకొనుట నీచవుఁబనిగాన వల్లభరాయఁడందుకొడఁబడఁడె' ననరాదట! పల్లెగ్రామము లలోఁ రైతులిద్దఱు దగవులాడుకొనుచున్నప్పుడు కరణము కాఁపులు మాధ్యస్థ్యముచేసి యిద్దఱకును కష్టనష్టములు

కలుగకుండఁ గుదుర్చు రాజీపద్ధతియో యిక్కడ యో జింపవలసినది! వల్లభరాయఁడుకవియై గ్రంథకర్తయైయు న్నపుడు కొన్నిపద్యములయినను శ్రీనాథునిచేఁ జెప్పించు కొనుటనీచపుఁబనికాదు గాఁబోలును! గ్రంథమామూలా గ్రముశ్రీనాథుని పేరినిబట్టి యిచ్చుచున్నఁడనిగదా నేను జెప్పుచున్నది!

శ్రీనాథుఁడిట్టి రచన చేయునా?

'క్రీడాభిరామమున' 'సురరభేత్తు' 'కమఠావ తారంబు' 'ఈమరి,' 'పూవుంబోఁడులు' 'వ్యాఘ్రగ్రా హ్యా' త్యాది రచనము లసభ్యములై యున్నవి. మహా కవియగు శ్రీనాథుఁడిట్టి రచనములఁజేయఁబూను ననుట సంగత మగునా యని సందేహము తోఁచును. ఇంచుక విపులముగా విమర్శించినచో నీ సందేహమునకు స్థాన ముండదు. సంస్కృతభాషలో భాణములు, ప్రహసన ములు, వీథులు కావ్యనాటకాదులకంటెఁ గొంత హెచ్చుగాఁ బచ్చిగాఁ గాముకీకాముక వ్యాపార వర్ణన ములతో వెలయుచున్నవన్న విషయము సంస్కృత భాషాపాండిత్యముగల సరసులకుఁ జక్కఁగా నెఱుకకెక్కి యుండునదే. బహుప్రాచీనులగు శూద్రక వరరు చీశ్వర దత్త శ్యామిలకాదులును, శ్రీనాథుని సమకాలమువారగు

డిండిమ వామనభట్టబాణాదులును రచించిన భాణము లందుఁ బచ్చిపచ్చిగాఁ వర్ణనలు హెచ్చుగాఁ గాన వచ్చును. మచ్చునకుఁగొన్ని పద్యము లిచ్చు చున్నాఁడను.

శ్లో. ఆక్షిప్తప్రస్తవస్త్రాం శిథిలితరశనాం ముక్తనీవీం విహస్తాం
హస్తన్యస్తాన్యహస్తస్తన వివరవలీమధ్యనాభిప్రదేశామ్
లజ్జాదీనోపవిష్టాం నహినహి విసృజే త్యేవమాక్రన్దమానాం
శయ్యామారోప్యకాన్తాంసురతసముదయస్యాగ్రసస్యంగృహాణ

శూద్రకుని పద్మప్రాభృతకము.

శ్లో. వ్యాక్షేపం కురుతః స్తనౌ న సురతే గాఢోపగూఢస్య తే
రాగఘ్న స్తవ మాసిమాసి సుభగే నైవార్తవ స్యాగమః
రూపశ్రీనవయౌవనోదయరిపుర్గర్భోఽపి నైవాస్తి తే
త్వా మేవం సుగుణాం విహాస్యతి సచేద్రత్యుత్సవం త్యక్ష్యతి

వరరుచియుభయాభిసారిక.

శ్లో. జాత్యన్ధాం సురతేషు దీనవదనా మందైర్ముఖాభాషిణీం
హృష్టస్యాపి జనస్య శోకజననీం లజ్జాపటే నావృతామ్
నిర్వ్యాజం స్వయమ ప్యదృష్టజఘనాం స్త్రీరూపబద్ధాం పశుం
కర్తవ్యంఖలు నైవభోః కులవధూకారాం ప్రవేష్టుం మనః

ఈశ్వరదత్తుని ధూర్తవిట సంవాదము.

శ్లో. ఆలిఙ్గితోఽపి స మయా పరిచుమ్బితోఽపి
శ్రోణ్యర్పితోఽపి కరజైరుపచోదితోఽపి
ఖిన్నాస్మి దార్వివ యదా స న మా ముపైతి
శయ్యార్ద్ధ మేక ముపగూహ్యతతోఽస్మి సుప్తా.

శ్యామిలకుని పాదతాడితకము.

శ్లో. కళ్యాణానాస్తు వః కామః కారుణ్యాద్యస్య వాసవః
ఏకం ప్రయుజ్యాహల్యాయాం పునశ్లేభే సహస్రధా!
డిండిమునిరోగానంద ప్రహసనము.

రావిపాటి త్రిపురాంతకుని ప్రేమాభిరామము గూడ నీ విధముననే యుండియుండును. ప్రేమాభిరామములోని వనఁదగినవి కొన్ని సంస్కృత శ్లోకములు నాకుఁ గానవచ్చినవి. క్రీడాభిరామపద్యములకు మూలప్రాయములుగా నవి గలవు. ప్రేమాభిరామము ననుసరించిరచించినదగుటచేఁ గ్రీడాభిరామమునఁగూడనట్టిరచనలు చేరి యుండవచ్చును. ఔచితి నెఱింగిన శ్రీనాథమహాకవి వాని నడఁచిపుచ్చక తెలిఁగించునాయని యాక్షేపించువారి క్రిందివిషయమును గూడ నారయఁదగుదురు. ఆచార్యదండి ప్రభృతులుగ్రామ్యతాదోషముక్రిందగణించి గర్హించినరచనములు శ్రీనాథునిసర్వగ్రంథములందును గలవు. శ్రీనాథుఁ డాచార్యదండి ప్రభృతుల యనుశాసనము నెఱుఁగనివాఁడుగాఁడు. నిరంకుశుఁడై స్వతంత్రుఁడై యాతఁడట్టిరచనములఁ జేర్చినాఁడు. ఔచిత్యమును బోషించియు ననౌచిత్యమును బరిహరించియు రచించితినని శ్రీనాథుఁడే చెప్పుకొన్న శృంగారనైషధమున సప్తమాశ్వాసమునమూటముప్పదిమూఁడవపద్యము

'యజమానప్రమదావిక స్వరేత్యాదికము' జుగుప్సావహము. గ్రామ్యతా దోష జుష్టము. మూలమున నుండు నేకాక! మఱియు ''విద్వజ్జనులు నిన్ను విషయించి వత్తురు'' (షష్ఠాశ్వాసము) ఇత్యాదిపద్యమశ్లీలముగాదా? అనౌచితిని బరిహరించుటలో నది చేరవలదా! ఇఁక హరవిలాసము. దీనిని దొలుత ముద్రించిన సరస్వతీ పత్రికాధిపతు లనౌచిత్యభీతిచేఁ గొంత గ్రంథభాగమును ముద్రింపకే విడిచిరి. నేఁటికి నాభాగ మట్లే కలదు. పలువురు విద్వాంసు లా శ్రీనాథరచనము పరిహృతమగు నందులకు దురపిల్లుచున్నారు. ఎందఱెందరో విద్వాంసు లాభాగ మెట్లుండునో యెందేని దొరకునోయనికూడ నన్నడిగిరి. బాహాటముగా దాని నాగ్రంథమున ముద్రించుట భావ్యము గాదు. శ్రీనాథుని నిరంకుశత్వ నిరూపణమునకై దాని నిక్కడఁ జూపుచున్నాఁడను.

హరవిలాసము పంచమాశ్వాసము 57 పద్యము తర్వాత:—

ఇట్లు పరమధూర్తవర్తనంబునం బ్రవర్తిల్లు నయ్యపష్టమూర్తి యిష్టాపూర్త ధర్మకర్మాధ్యుులగు నమ్మరపతులు రిన కట్టిన కాపీనంబు దలంగవైచి ప్రాచీనబర్హికుంభి శుండాదండ సన్నిభంబైన మదనధ్వజ దండంబు నిగుడించి యమ్మహనీయ సాధనంబున నమ్మహీసురోత్తముల యుత్తమాంగంబు..................

......దకదంత లడంచియుఁ జెవులకొడంక లొత్తియు మొగంబులు మొత్తియు ముక్కులు నొక్కియు బరులు వ్రేసియు వీపులు చఱచియుఁ బండ్లు రాల్చియు నురంబులు ఱాచియు..............త్రికంబులు దాఁకించియు జంఘలు వొడిచియు జానువులు తాటించియు బడలు వఱచియుఁ దోలి తొప్పఱంబెట్టి యార్చి యమ్మహాలింగంబు నింగి దాఁకం బెరిగించుటయు నక్షత్రమండలం(బను) ముత్యాల గొడుగు నకుం బసిండికామభంగి నంగీకరింపజేసి సోమార్కమయ మహా సోపానంబుల డిగ్గు వియద్గంగా ప్రవాహంబు నభిషేకం బాపాదించి బ్రహ్మాండ కర్పరం బప్పళింపజేసి నాగ......................

క. సురగరుడ ఖచర విద్యా
ధర కిన్నరసిద్ధసాధ్యదానవముఖ్యుల్
పురహరుఁడు చాచిపట్టిన
యురులింగంబునకు మ్రొక్కి రురుతరభక్తిఁ.

సంస్తుతింపఁదొడంగి రప్పుడు బ్రహ్మ బ్రహ్మలోకంబునకు నిగిడిన యమ్మహాలింగంబునకుం గరకమండలంబు తీర్థంబు వారిధారాసహస్రంబుల నభిషేకం బాపాదించి గంధ పుష్ప ధూప దీప నైవేద్య తాంబూలాద్యుపచారంబుల నుపాసించి యథాపూర్వకంబుగా నిట్ల నిస్తుతియించె. దండకము- జయజయశివలింగ జ్యోతిర్మహాలింగ లింగోద్భవ శ్రీమహాలింగ వేదత్రయీలింగ నిర్లింగ సంప.........ద్యక్షుమాలింగ సద్భావలింగస్వభావై......................కాలవ్యవచ్ఛేదరాహిత్య లింగ స్వయంభూమహాలింగ పాతాళలింగ క్రియాలింగ పంచాక్షరీలింగ పంచ ప్రకారోపదీప్తక్రియాలింగ వారాణసీ క్షేత్ర కేదారసింధూగయా ............ విశోణాచల వ్యాఘ్రపుర్యాది నానావిధ స్థాన సంసిద్ధిలింగ ప్రణామాప్రమేయ ప్రభాలింగ ప్రతిష్ఠా

శశాలింగమూ..................నక్షోణత్రయీ గేహాగేహ ప్రధాలేక్షి కాస్యూతి భిందావపట్పుష్కరీ నిమ్న టంక్రోడ విష్టంభని ష్కంప శంపాలతాలంఘితబ్రహ్మరంధ్ర ప్రవచ్చంద్రసాంద్రామృత స్యందనస్వ ............ శూన్యస్వరూపాభిధాలింగ ఖట్వాంగ లింగాహిలింగాభ్ర గంగాసరిల్లింగ సారంగలింగాత్మ భూలింగ ఐంలింగ ఓం లింగ దివ్యాత్మ నానా విరూపాత్మలింగా నమస్తే నమస్తేనమః.

క. అని సంస్తుతించి వెండియు
వనరుహసంభవుఁడు దాను వాగ్భామినియుఁ
గనకారవిందముల న
గ్చవచేసిరి నీలగళుని సాధనమునఁ
ఇట్లు పూజించి విరించి కరకమలంబులు మొగిడ్చి.

సీ. ఉపహరింపుము త్రిపురదైత్యధ్వంస
యూర్ధ్వాండకర్పరం బొలియకుండ
బింకంబడంపుము సంకల్పసిద్ధి నీ
కుడువీథి గ్రగ్గోడుపడకయుండ
బిరుసుమాన్పుము జలంధరదైత్యమర్దన
యె.........................కుండ
దర్పంబు సడలింపు తరుణేందుశేఖర
యొరసి యోగాభిత్తు లొలియకుండ
తివియు వేగ మహాదేవ ధిక్కరింపు
ముదుపు మహిరాజుకంకణ యడఁపు రుద్ర
వాల్పుఖట్వాంగపాణి (పదల్పుమభవ ?)
మోహానంబైన నీమహామేహానంబు.

చ- అనినఁ బ్రసన్నుఁడై కహాకహాధ్వని నవ్వి లలాటనేత్రుఁ డి
ట్లనుభువనంబులెల్ల వినునట్లుగ నోపఁ మహర్షులార! యో
యనిమిషులార! తక్కుఁగల..................
యనుపమ దివ్యలింగమిది యర్చన కర్హము నేఁట నుండియున్.

క. లింగార్చనాపరుండగు
మంగళహృదయునకు నేను మక్కువతోడన్
సాంగత్యముగృపసేయుదు
నంగీకృత..................తోన్.

వ. అని శంభుండు నిఖిల బ్రహ్మాండ సంభార కుక్షింభరి యగు నిజమహాలింగ స్తంభంబు స్తంభింపం జేసె నప్పుడు ముకుళిత హస్తారవిందులై దేవదారు వన దివ్యాశ్రమస్థులగు............బులు జనియించి.........పాహిభూషణుని బహువిధంబుల భక్తివిశేషం బుల భజియించిరి. భోగమోక్షంబులు గాంచిరి.......వనవిహారంబు .........ఫలసిద్ధయగును."

భీమఖండము:—

శా. కాంచీకంకణతారహార కటకగ్రైవేయభూషావళుల్
లంచంబిత్తురు దూతికాతతికి లీలన్ వెంకపూఁదన్నునిన్
బంచాస్త్రప్రముఁదార తారకవయన్ బ్రార్థించి లోలోపలన్
బంచారామములందుఁ బల్వెలపురిన్ బ్రౌఢేందు బింబాననల్.

మఱియును:—

సీ. ముడువంగ నేర్తురు మూలదాపటికిరాఁ
చికురబంధములీఁగ జీరువాఱఁ

బొన్నపువ్వులఁబోలు పొక్కిళ్లుబయలుగాఁ
గట్టనేర్తురు సీర గటిభరమునఁ
దొడువంగ నేర్తురు నిడ్రువేలుఁజెవులందు
నవతంసకంబుగా నల్లిపువ్వు
పచరింపనేర్తురు పదియాఱువన్నియ
పసిఁడిపాదంబులఁ బట్టుచేల
పయ్యెదయునిగ్గుఁ (సిగ్గుఁ) బాలిండ్లఁ బ్రాఁక నీరు
తఱచుపూయుదు గోలగందంబుపసుపు
బందికత్తెలు సురతప్రపంచవేళఁ
గంచియలవత లసమాస్త్రఖడ్గలతలు.

ఈ పద్యము కాశీఖండము తృతీయాశ్వాసమున నున్నది. శృంగార ప్రసక్తిలేనివాఁడు భగవదారాధన పరుఁడు నగు శివశర్మయను బ్రాహ్మణుఁడు తీర్థయాత్ర సల్పుచు కాంచీనగరము మీఁదుగాఁబోవుట యక్కడి కథాసందర్భము. సంస్కృత కాశీఖండమున మీఁదనుదాహరింపఁబడిన పద్యమునకు మూలములేదు. పయిపద్యమునకుఁ బూర్వోత్తరపద్యములుమాత్రమే యక్కడ సరసములు సంగతములు మూలానుగుణములును; అట్టిచో నమూలకమయిన పై పద్యము నక్కడ శ్రీనాథుఁడ తకరించుట యనుచితము నసంగతమునుగనున్నది. శ్రీనాథుఁడు కాంచీపురమున కరిగెను. అప్పు డాతఁడు చెప్పు కొన్నచాటుపద్యము విడిగా నున్నఁజెడిపోవునన్న లోభ

ఋచే నిందు దూర్చినాఁడనియే నేను దలంచుచున్నాఁడను. సంస్కృతమున లేనిదాని, కథాసందర్భమున కనుచితమైనదాని నీ పద్యమును శ్రీనాథుఁడు చెప్పుటకుఁ గారణ మేమైయుండునో యించుక యోజించువారికి గోచరింపకపోదు.

మఱియుఁ గాశీఖండము సప్తమాశ్వాసమున దక్షాధ్వరధ్వంసకథలో

సీ. శితికంఠునకును నెచ్చెలికాఁడు గాఁడొకో
యటమటీఁడైనయీయక్షభర్త.

ఇత్యాది సీసపద్యముగీతిలో

ఏమిగుడువంగ వచ్చినా రిఁడ్లువిడిచి
హరుని వెలివెట్టినట్టి యీయాగమునకుఁ
బంచవదనుని కను జేవురించె నేని
తత్‌క్షణమునంద తమయూండ్రత్రాళ్లుదెగవె.

ఇందు శ్రీనాథుని కవనంపుఁ బొంపు, నిరంకుశత, భావోద్రేకము, దైవాఱుచున్నవి. వీరభద్రుఁడు కుబేరుని, అగ్నిని, చంద్రుని, ఇంద్రుని, తిట్టుచున్నాఁడు. 'ఏమి గుడువంగ వచ్చినా' రనుటలో భుజించుటయను నుచితార్థ మున్నను వేఱొకయశ్లీలార్థమును వ్యక్తమగుచునేయున్నది. 'ఈయాగమునకు' అనుచో నీ ఆగమునకు' అనికూడ ఛేదమున్నది. 'అల్లారీఆగమూ' అని

నానుడి. 'తమయాంద్రత్రాళ్లు తెగవె' ఇట్టి పలుకుములు కులు సాధారణకవుల రచనలలో సాగునవిగావు. ఈపద్య ముచదివినప్పుడెల్లఁ శ్రీనాథుఁడు గవి సార్వభౌముఁడై నాకుఁ గన్పట్టుచుండును. 'కుడుచు' ధాతువును భుజించు నర్థమున నీతఁడు ప్రయోగించుటఁ జూపి యిక్కడ నన్నె వ్వరే నాక్షేపింతురు గాఁబోలును! 'ఏమిగుడువంగవచ్చి నా' రనుటలో రెండవయర్థమెంత యశ్లీలమైనను నది వీరభద్రుఁడు దక్షాధ్వర ధ్వంసములోఁ జెలరేఁగి తిట్టెడు తిట్టులలో నిక్కడ సొంపునే సంపాదించుచున్నది. అపుడు వీరభద్రుఁడు సభ్యమైన, సరసమైన, హితోక్తు లాడుటయే యస్వరసమగును.

మఱియు హరవిలాసము సప్తమాశ్వాసమున మాయా కిరాతుఁ డర్జునునిఁ దిట్టుటలో

క. మండెడు బలు నారసమున
గుండియ వగులంగ నేసి కూల్చితి దీనిఁ
వెండి ప్రయోజన మేదీ
రండానుత! దీనిపై శరము నిగుడింపన్.

మఱియు శివరాత్రి మాహాత్మ్యమున:—

గీ. అనుచు విప్రుండు దమకించి యంటుకొనియె!
సమ్మతించియయుండె నా చంద్రవదన

శూకలాశ్వంబు నసరేపం జొచ్చినప్పు
డనుమతింపదె యత్తళుకైనబడబ.

సీ. గీ. ఎట్లు కనుం బ్రామి వచ్చునోయింటివారి
నెట్లొ (చీకటి నాం) టి మై నింటి కరుగు
నతివ పగలైన మాపైన నతనితోడ
నిచ్చ నొకసారి గావించు నిధువనంబు.

"యథాయకారాదిపదం రత్యుత్సవనిరూపణే"
అన్న యాచార్యదండి యనుశాసన మిక్కడ నాంగ లేదు. బ్రాహ్మణుడు భ్రష్టుండై చండాల కన్యతో సంగమించు టను జెప్పు సందర్భమున నీయశ్లీల రచనయుండుటలోం గొంత యాచిత్రిగలదే యగునని తలంచి నిరంకుశుండై శ్రీనాథుం డిట్టి రచనం జేర్చెను. క్రీడాభిరామమందలి రచనలు నిట్టివే. ఆంధ్రకవులలో శ్రీనాథునకుం బూర్వ మిట్టి రచనలను జేసినవారు గానరారు. నన్నిచోడండు మాత్రము:—

క. స్మరమందిరమ్ము శోభా
కరముగ మెఱుంగారుపసిండి కంబము లనంగాం
గర మొప్పు నగతనూజకుం
గరభోరులు వొలుచు మదనకరికరలీలన్.

గీ. అదిమి పట్టినం గరులైనం జదియునట్టి
కడిందిబలులగు మగిలొత్తి గౌంగిలింపం

గుసుమకోమలు లగుపతుల్ గొసరుచునికి
గనియు నెఱుఁగవె విపరీత కామశక్తి.

అని యించుక హద్దుదాటి కుమారసంభవము.
రెండు పద్దెములఁ జెప్పెను.

## శ్రీనాథుని శీలము.

సత్ప్రబంధములందుఁ గూడ నిట్టిరచనలను సంకోచింపక నిరంకుశముగాఁ జొప్పించుటకు శ్రీనాథుని శీలమెట్టిదై యుండఁదగునో యించుక యోజించిన గోచరించును. శివరాత్రి మాహాత్మ్యమును జెప్పు పవిత్ర గ్రంథమున సంస్కృత మూలమున లేని చండాలాంగనా బ్రాహ్మణ బ్రువసంభోగసంభారము నంత సంపూర్ణముగా వర్ణించియే తీఱవలెనా? కాశీఖండమున ననుచితముగాఁ గంచి యఱవతల ముచ్చటను బచ్చిగా వర్ణింప వలసినదే? హరవిలాసమున శివలింగోత్పత్తి కథ నంతకంటె సభ్యముగా సాగింపఁదగదా! సత్ప్రబంధములందే లేని జంకుఁ గొంకు లింక రసికులకొఱకే రచితమయిన క్రీడాభిరామమునఁ జూడఁబడునా? అనావశ్యకములయిన పట్టులఁగూడ నిట్టి రచనములను హెచ్చుగాఁ జేర్చుటను జేసియు, సరసమయిన శృంగారసందర్భములందింపులుసొంపులు పొంపిరి వోవునట్లును క్షుద్రహృదయులుగూడ రసార్ద్రహృదయు

ల్లను నమృతధారవంటి కవితాధార నలుఁగులు త్రించుటం జేసియు, జాటుమాటులేక తనస్వైరవిహార మునుచాటుధారలలోఁ జాటుటం జేసియు, సర్వాంధ్రదేశ మునందును, నందును బల్నాట స్థలనిర్దేశ నామనిర్దేశము లతోఁగూడనాతని స్త్రీలౌల్యప్రఖ్యాపకములయినకథలు, పద్యములుగడల్కొనియుండుటం జేసియు, అవియెల్లనప్రా మాణికములని యడఁగఁద్రొక్కుటకుఁదగిన వ్యతిరేక ప్రమాణములు గానరాకపోవుటం జేసియు, శ్రీనాథ కవీశ్వరునిఁగూర్చి నేను రచియించిన శృంగార శ్రీనాథమున మిక్కిలి జాగ్రత్తతోనే సూక్ష్మముగా నాతని స్త్రీలౌల్యమును సూచించితిని. దానిపై నొకరు పెద్దగా నాక్షేపములఁ బ్రకటించిరి. శ్రీనాథుని స్త్రీలౌల్య ప్రఖ్యాపకములయిన చాటుధారల నా గ్రంథమునఁ బ్రకటింప నయితి గాదయ్యెను. అట్టి పద్యములనందు ప్రకటింపకుండుటయుఁ బెద్దయాక్షేపమే యయ్యెను. ఆప ద్యములఁ బ్రకటింపకున్నచో వారి యాక్షేపములకుఁజాలి నంత సమాధానము ఘటిల్లదు గావునను బాహాటముగా వానిఁ బ్రకటింపఁ దగదు గావునను, నిప్పటివఱకు నే నా యాక్షేపములకేమియు సమాధానము చెప్పనయి తిని. పండితులు, కావ్యతత్త్వ పరిశోధకులు, ప్రౌఢులు,

నగువారికే పడయుఁదగినది గాన యిం దాపద్యములఁ బొందించుచున్నాఁడను. నా గ్రంథముపై వెల్లివిరిసిన యాక్షేపములపెల్లున కిఁక వేఱొకచోటఁ జల్లఁగా సమాధానములు సాగింపఁ గల్గుదును.

క. బూతుంబద్దెము లిఁక పైఁ
జేతులు పడఁ గాడ మనసు చీఁదఱపడఁగా
గోఁత జనింపఁగఁ గూర్చెద
నీతిపరుల్ లోఁ జదువుఁడు నిర్లిప్తులుగాన్.

## శ్రీనాథుని చాటుధారలు.

ఉ. హాజలజాక్షి! హాకిసలయాధర! హాహరిమధ్య! హాశర
ద్రాజనిభాస్య! హాసుగత తంత్రకళానిధి! యెందు వోయితే
రాజమహేంద్రవీథిఁ గవిరాజు ననున్ గికురించి భర్గకం
ఠాజిర కాలకూటఘుటికాంచిత మైనయమాసచీకటిన్.

ఈ పద్యము శ్రీనాథుని చాటుధార యని I కవిలోకచింతామణిని, లక్షణ సార సంగ్రహమునను, బాలబోధచ్ఛందమునను, లక్షణ దీపికను నుదాహృతమై కానవచ్చుచున్నది.

---

I కవిలోకచింతామణికర్త తాతంభట్టు శ్రీనాథునితర్వాత 100 ఏండ్లలోనివాఁడు. లక్షణసార సంగ్రహకర్త కూచిమంచితిమ్మకవి. బాలబోధచ్ఛందస్సుకర్త పేరెఱుఁగరాదు. అందు బహు ప్రాచీనములయిన గ్రంథము లుదాహృతము లయ్యెను. అప్పకవికంటెఁ దత్కర్త ప్రాచీనుఁడు గాఁదగును. అది ప్రాచ్యలిఖితపుస్తకశాలలోఁ గొంతగలదు. బ్రహ్మశ్రీ-మా-రామకృష్ణకవిగారిదగ్గఱఁ గొంతగలదు. వారు దఱచుగా నక్కడక్కడ నుదాహరించుచువచ్చిన ప్రాచీనపద్యరత్నము లనేకము లందలివి. రత్నఖనియగు నా గ్రంథమును

మఱియు నీపద్యము మోదుకూరిలో బల్లెం కనక రాజుగారియింటి తాళపత్రపుస్తకమునఁ గూడ శ్రీనాథు నిదిగాఁ గలదు. ఇన్నింటిలో నిట్లుదాహృతమయిన పయి పద్యమును శ్రీనాథేతరు లెవ్వరో సృష్టించిరనుట న్యాయ్య ముగాదు. అంతటియావశ్యకత యెవ్వరికి నుండదు. ఇతరులే సృష్టించి చేర్చిరని నిరూపింపఁగల బలవత్ప్ర మాణములు చూపినచో జోహారులు! పై చాటుధారలో 'రాజమహేంద్రవీథి' గలదు. 'కవిరాజు' గలఁడు. శ్రీ థుఁడు రాజమహేంద్రవరమునఁ గొన్నాళ్లుండుట సు సిద్ధము. అక్కడఁ జెప్పిన చాటుధార లింకనుగలవు. నేను ప్రకటించిన చాటుపద్యమణిమంజరి I, II భాగము జూడఁదగును. శ్రీనాథునకు 'కవిరాజు' అని బిరుదు గలదు. అది 'కవిరాజుకంఠంబు కౌఁగిలించెనుగదా' శ్రీనాథునియవసానకాలపద్యమునను "ఘనుఁడైన శ్రీనా కవిరాజ రాజు" అని పల్నాటి వీరచరిత్రమునను గల

---

గూర్చి వేఱుగా నొకవ్యాసము వ్రాయుదును. లక్షణదీపికగు నప్పకవికిఁ దర్వాతిదిగాదు. అప్పకవి స్మరించిన లక్షణదీపిక యి యేని కాఁదగును. ఆనందరంగరాట్ఛందస్సులో రఘునాథీయలక్షణ దీపిక యని కలదు. మఱి కొన్నింట వార్తాకవిరఘునాథయ్యగా లక్షణదీపికయని కలదు. క్రీ 1600 లో నీ రెండు గ్రంథములు వెలసి యుండవచ్చును.

రాజమహేంద్రవరవాస్తవ్యులు నేఁడు నొక కవిరాజు గారుగలరు. మున్నూఱేండ్లకుముందేయిదిలక్షణగ్రంథము లందు శ్రీనాథుని పేరనే యుదాహృతమయ్యెఁగాన వర్తమానకవిరాజులకీపద్యపు ముచ్చట వర్తిల్లదు. రాజమహేంద్రవర కవిరాజు వేఱొకఁడు ప్రాచీనుఁడుగానరాఁడు. ఈపద్యమునుబట్టి శ్రీనాథుని వర్తనమెట్టిదిగాఁ దెలియన గునో తెలుపుటకు ప్రాజ్ఞులు ప్రమాణము. మఱియుఁ గూచిమంచితిమ్మకవి లక్షణ సారసంగ్రహమున 'రంతు' లను పదము సాధురేఫము గలదనుటకు శ్రీనాథునిచాటు ధారగా నీక్రింది పద్యము నుదాహరించెను.

ఉ. అంగడివీథిఁ బల్లవుల కాసగ మామిడిపండు లమ్ముచుం
జంగమవారిపిన్నది పిసాళితనంబునఁ జూచెఁబో నిశా
తాంగజబాణ కైరవ సితాంబుజమత్తచకోర బాల సా
రంగతటిన్నికాయముల రంతులు సేసెడువాఁడి చూపులన్.

మఱియు నందే శ్రీనాథునిచాటుధారయని

మత్తేభగామిని వృత్తస్తనంబుల
నెలవంక లేమిట నిలుపువాఁడ

అను చరణ ముదాహరింపఁబడినది. ఈ చరణ ముగల పద్యమెల్ల నాకన్యత్ర చేకూరినది. తనచేతి ప్రేలి గోరు విఱిగిపోఁగా శ్రీనాథుఁడు చెప్పుకొన్నచాటు విది.

సీ. నీలాలకాజాలఫాలకస్తూరికా
తిలకంబు నేమిట దిద్దువాఁడ
అంగనాలింగ నానంగ సంగగఘర్మ
శీకరం బేమిటఁ జిమ్మువాఁడ
మత్తేభగామినీవృత్తస్తనంబుల
నెలవంక నేమిట నిల్పువాఁడ
భామామణీకచాంభరణ శోభితమైన
పాపట నేమిటఁ బాపువాఁడ
ఇందు సఖులను నేఁ బొద్దుఁ గ్రిందుపఱచి
కలికి చెంగల్వ రేకుల కాంతిఁ దనరి
.......................అహహా!
పోయెనా గోరు! తనచేతిపోరుమాని.

శ్రీ 1830 ప్రాంతములందు 'ఆంధ్రభాషామహా విద్వాంసు' లని 'సర్వజ్ఞు'లని నాఁటి మహావిద్వాంసుల చేతనే కీర్తింపఁబడిన మహనీయులు సి. పి. బ్రౌనుదొర గారు కథావివరణములతో శ్రీనాథుని చాటుధారలను గొన్నింటిని సేకరించిరి. అందుఁ గొన్ని వివరణములు పద్యములు వారిస్వహస్తాక్షరములతో నున్నవి. వాని నిక్కడఁ జూపుచున్నాఁడను.

శ్రీనాథుని వీథినాటకములోనిదని (ములుపాక) బుచ్చయ్యశాస్త్రి ఒక చరణమే చదివినాఁడట!

పయట కొం గిఱుకు గుబ్బలసందిఁ బడి బండి
గురిగింజదండతో సరసమాడ

చున్నది. ఈపద్యమునుబట్టి శ్రీనాథునివర్తన మెట్టిదిగాఁ దలఁపవలెనో తెలుపుటకు సహృదయులు ప్రమాణము. శృంగారశ్రీనాథములో నీ పద్యమునుగూర్చి కొంతవివృతి వ్రాసితిని. దానిపైఁ గొన్ని యాక్షేపములు వెల్వడెను. నిస్సారములు నిరర్థకములును నగు నాయాక్షేపముల ననువదించి సమాధానము చెప్పుట కిప్పుడు పూనుకొనను.

'హా జలజాక్షి' త్యాది పద్యమును రాజమహేంద్రవరమున శ్రీనాథుఁడు చెప్పినదాని నింతకుముం దుదాహరించితినిగదా! మఱియు శాస్త్రార్థైకప్రవణులగు తర్కవిద్వాంసులు తన్నును దనవిషయలౌల్యమును నుద్దేశించి యాసడింపఁగా శ్రీనాథుఁడు చెప్పినదని యీక్రింది పద్యము సర్వాంధ్రదేశమునను వ్యాప్తిగన్నది:—

శా. హంసీయానకుఁ గామికి*న్నధఃముగోమాళుల్ నధఃపుష్పముల్
సంసారద్రుమమూలపల్లవగుళుచ్ఛం బైనయచ్చోట వి
ద్వాంసుల్ రాజమహేంద్రపట్టణమునన్ ధర్మాసనంబుండి ప్ర
ధ్వంసాభావము ప్రాగభావమునుచున్ దర్కింతు రెల్లప్పుడున్.

ఈ ముదుకపరిహాసమునకుఁ దార్కికులు నాఁటికి నేఁటికిని దలలు వంప వలసినదేకదా! మహావిద్వాం

---

*ఈసంధి శ్రీనాథప్రయుక్తమే. శివరాత్రిమాహాత్మ్యమునఁ జూడఁదగును. 'కయ్యాధము' అనియేనికవి ప్రయోగము గావచ్చును.

సుఁడయ్యె శ్రీనాథుఁ డిట్టి స్త్రీలౌల్యమునఁ జెడ్డాఁ డని రాజమహేంద్రవరమున సోమయాజులు నిరసింపఁగా శ్రీనాథుఁ డీక్రిందిపద్యమును జెప్పెనట.

మ. శ్రుతిశాస్త్రస్మృతు లభ్యసించుకొని విప్రుం డంత నానాధ్వర
వ్రతుఁడై పోయి కనున్ బురందరు పురారామద్రుమానల్పక
ల్పతరుప్రాంతలతాకుడుంగ సుఖసుప్త ప్రాప్త రంభా భగ
ప్రతిరోమాంకుర పాటన క్రమకళాపాండిత్య శౌండీర్యమున్.

ఆయాక్షేపమును నీసమాధానమును వివేకులు విమర్శించి చూచినచో నిది శ్రీనాథుఁడే చెప్పఁదగిన పద్యమని తప్పకతోఁచును. ఈపద్యముతో రచనాసామ్యముఁగల పద్యము తిక్కనది గలదు.

*చ. ఉలిమిడిచెక్కయున్ మిగులనుక్కయుఁ జప్పనిదొట్టెముక్కయున్
మలినపుగుడ్డలున్ నలుకమంచపుఁగుక్కియుఁ జీకటిల్లునుం
దలఁచినఁగోఁతవచ్చు నొకనాఁటిసుఖం బొకయేఁటిదుఃఖ మీ
పలివెల వారకాంతల యుపస్థలకుం బదవేల దండముల్!

ఈ పద్యము స్త్రీవ్యాధిగ్రస్తుఁడై పలివెల వేశ్యలనుగూర్చి శ్రీనాథుఁడు చెప్పినదిగా బహుస్థలములందు వినఁబడుచున్నది. పలివెల శ్రీనాథునినాఁట వారకాంతలకుఁ బ్రఖ్యాతిగన్నది. భీమఖండమున

---

* బహుస్థలముల నిది శ్రీనాథకృతముగా నాకు వినవచ్చెను. శ్రీ దీ. పిచ్చయశాస్త్రిగారు చాటుపద్యరత్నాకరమున శ్రీనాథకృతముగాఁ జేర్చిరి. శ్రీ. బం. తిమ్మయ్యగారు పగటి భాగవతపు వేసగాఁడు చెప్పినదిగాఁ దాము విన్నట్లు వ్రాసిరి. ఏమో!

శా. కాంచీమౌక్తిక తారహార కటకగ్రైవేయ భూషావళుల్
లంచం బిత్తురు దూతికాతతికి లీలన్ బెండపూఁడన్ననిన్
బంచాస్త్రోపముఁ దారతారకవయన్ బ్రార్థించి లోలోపలన్
బంచారామములందుఁ బల్వేలపురిన్ బ్రౌఢేందు బింబాననల్.

అని పద్యముగలదు.

సీ. నగముఁబోలెడుమేను నగముచేసెనుగదా
భగము కాదది మహారోగముగాని,

ఇత్యాది సీసపద్యమును నర్సారావుపేటలో నొక విద్వాంసులు శ్రీనాథుఁడు స్త్రీవ్యాధి గ్రస్తుఁడై చెప్పినది యని చదువ వింటిని.

శ్రీనాథుఁడు కర్ణాటరాజధానియగు విద్యానగరమున కరిగినప్పుడు చెప్పిన పద్య మిది సుప్రసిద్ధము:

శా. కుల్లాయుంచితిఁ గోకసుట్టితి మహాకూర్పాసముఁ దొడ్గితిన్
వెల్లుల్లిన్ దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపఁగాఁ
జల్లాయంబలిఁ ద్రావితిన్ రుచులు దోసంబంచుఁ బోనాడితిన్
దల్లీ! కన్నడ రాజ్యలక్ష్మి! దయలేదా నేను శ్రీనాథుఁడన్.

'విశ్వస్తవడ్డింపు రుచింపలేదు !

ఇప్పటికిఁ బదునైదేండ్లకుఁ బూర్వము శ్రీజయంతి రామయ్య పంతులుగారు మద్రాసులో ప్రసిడెన్సీమేజస్ట్రేటుగా నుండఁగా వారియింటికి విద్యావయోవృద్ధులు ప్రామాణికవిద్వాంసులు బ్రహ్మశ్రీ రామదుగు రామకృష్ణ

శాస్త్రులుగారు విచ్చేసిరి. వారు శ్రీనాథుని పల్నాటి చాటుధారల నాకుఁ జదివి చెప్పిరి. అప్పుడు నే నీక్రింది పద్యములఁ గొన్నింటి వ్రాసికొంటిని. చాటుపద్య మణి మంజరిలోఁ బ్రకటించితిని. అంతకుఁబూర్వ మీపద్యము లెక్కడను బ్రకటితములు గాలేదు.

ఉ. అంగడియూర లేదు; వరియన్నము లేదు; శుచిత్వ మేమి లే,
దంగన లింపులేరు, ప్రియమైన వనంబులు లేవు, నీటికై
భంగపడంగఁ బాల్పడు కృపాపరు లెవ్వరు లేరు, దాత లె
వ్వంగను సున్న, గాన పలినాటికి మాటికిఁబోవ నేటికిన్.

క. గుడిమీఁదిక్రోఁతితోడను
గుడిలోపలినంబివారికోడలితోడన్
నడివీథిలంజెతోడను
నడిగొప్పులహోరుగాలి నడిగితిననుమీ.

ఈ పైపద్యమునకుఁ గథాసందర్భము లున్నవి. శ్రీనాథుఁ డొకనాఁటిరాత్రి యాయూర ననుభవించిన కష్టసుఖముల నీపద్యమునఁ జెప్పుకొన్నాఁడు. అడిగొప్పులలో నేఁటికిని దఱచుగా హోరుగాలి వీచుచుండునట!

క. తేలా కాయెను బోనము
పాలాయెను మంచినీళ్లు, పడియుండుటకున్
నేలా కఱవాయె నిసీ!
కాలినగురజాల నిష్టకామేశశివా।

భీతకురంగనేత్రయగు పెండెలనాగికి మర్మజాతసం
ఘాతము లుంచినందుకును గంగిని నల్పొనరించినందుకున్.

అను పద్యములు శ్రీనాథకృతములుగాఁ వినఁబడుచున్నవి. కాని యీ పద్యములు తురగారామకవిగ్రామణివని యీ క్రిందిపద్యము నిరూపించుచున్నది.

ఉ. పెండెలనాగి కొవ్వుపయిఁ బెద్దికటిస్థలి గంగిగుబ్బచ
న్గొండల నుండు రామకవికుంజరు హస్తము క్రిందు సేసె హా
పండక బంటుపల్లి; యదిపండిన నీకనుమాలధారుణీ
మండలనాథుఁబోలు నొకమానవమాత్రుని వేఁడఁబోవునే!

మఱియు

ఉ. రాతిరి నేను పస్తు హయరత్నము పస్తు కవీంద్రగాయక
వ్రాతము పస్తు..........................

ఇత్యాదిపద్యమునుగూడఁ గొందఱు శ్రీనాథకృతమందురుగాని యదియు రామకవికృతమేయని పలువుర పారంపర్యపు వినుకలి. ప్రతికూల ప్రమాణములుగలవాని నిట్టివానిని విడనాడవచ్చును. కాని శ్రీనాథునివిగా వినఁబడుచున్న చాటుధారల నన్నింటిని శ్రీనాథశత్రువు లెవ్వరో కల్పించినా రనువారి స్వకల్పితపువాదమునను నేను సంభావింపఁజాలను.

మఱియు " ఎట్టిజారుఁడయినను దనదుశ్చారిత్రమును దానే ప్రకటించుకొనుచుఁ బద్యముల వ్రాయునా?

కావున శ్రీనాథుఁడు జారుఁడను నపవాద మాతని కాలము లోలేక యాతని యనంతరము చాలఁగాలమునకుఁ బుట్టి యుండునని తలఁపవలసియున్నది" అని యొకయాక్షేప ముగలదు.. ఈ యాక్షేపమునకు లోకజ్ఞత చక్కఁగా సమాధానము నొసఁగఁగలదు. లోకమున విషయవాస నల జయింపగలవారే కాలమునఁగాని యసాధారణ ముగా నుందురు. లౌకికవిషయసముల్లాసముతో నుండువారికి భోగవాంఛలు పొంగారుచుండును. అయిన ను సర్వసౌభాగ్యములు గల్గియుండియు నందందుఁ గొంద లు సువిరక్తులై. నిర్వికారులై. పతివ్రతులై, వెలయుచుం దురు. సాధారణముగా ననేకులు స్వాంతము జజ్జువాఱు చున్నను లోకనిందకు వెఱచియు, సంఘమర్యాదకు జంకియు, నింకనుబలుబాధలకు భయపడియు సత్ప్రవర్తన మును సాగించుకొనుచుందురు. అట్లు వారు పవిత్ర వర్త నమును బడయుటగూడ నిజముగా భగవదనుగ్రహాయ త్తమే. సన్నివేశములు స్వాధీనములై దుష్ప్రవర్తనము నకుఁ ద్రోవలొసఁగుచున్నను, జిత్తము చిదుకుచున్నను, జిత్రముగా నపాయములకందకపవిత్రవర్తనమునే పడ యఁ గల్గుచుంటభగవదనుగ్రహాయత్తమే కాదా! రహస్యముగాఁ దమవర్తన మెంతేని క్రుళ్లువాఱి దుర్గంధిల

మై రోఁతగొల్పుచున్నను గొందఱు బాహిరముగాఁ బరిశుద్ధులువోలె శిష్టతను నటించుచు శ్రీరంగనీతు లాడుచుందురు. లోనెల్ల నపవిత్రతతోనిండియుఁబయికిఁ బరమ వేదాంతములు పలుకుచుఁ గాషాయములఁ దాల్చి సన్యాసి వేషములతోఁ గొందఱు పయోముఖ విషకుంభములు వోలె లోకమును మోసగించుచుందురు. తారతి సచ్చరిత్రులయ్యును కొందఱు పయికి దుశ్చరిత్రులువోలెఁ దోఁచునట్లు ప్రవర్తించుచుందురు. తమ సచ్చరిత్రభంగమును జాటుసేయక సంతాపముతో వెల్లడించుకొనుచుఁ గొందఱు కుందుచుందురు. తమ తప్పిదములను దప్పిదములుగాఁ గూడఁదలఁపక కొందఱు కొండాడుకొనుచుందురు. తప్పిదముల బలములుగూడఁ గాలభేదముల బట్టి తారుమారగుచుండును. ఒకకాలమునఁ బ్రబలముగాఁ దలఁపఁబడు తప్పిదము కాలాంతరమున దుర్బలముగాను, ఒప్పిదముగాను గూడఁ దలఁపఁబడుటయుఁ గలదు. లోకమింత వింత తీరులుగలది.

శ్రీనాథుఁడు సుఖదుఃఖములను, లాభనష్టములను, మానావమానములను, తనకుఁ దటస్థించినవానిని జాటుసేయక చాటిచెప్పుకొనుస్వభావము గలవాఁడు. తన గృహచ్ఛిద్రములను, దేశాటన క్లేశములను, దారిద్ర్య

మును, వానివలని యవమానములను నాతఁడు కల కాలము దెలియఁదగునట్లు కవితలో వెలయఁ జెప్పు కొన్నాఁడు. నేల పన్నుసీయఁజాలకపోఁగా రాచవారు నగరివాకిట నిలఁబెట్టి భుజముపై నల్లగుండుమోపుటను చేతులకు వెదురుగొడియ వేయుటను, కాళ్లకు నిగళయుగళము దగిలించుటను ఎదురెండలో నూరివీథులఁద్రిప్పుట ను, అవమానములని యడఁచి పుచ్చక చాటి చెప్పుకొన్న జగజెట్టికి, శ్రీనాథునకిఁకఁ దనవలచి వర్తించినశృంగార వర్తనమునుగూర్చియా సిగ్గుపాటు! అతఁడు దానినొక ప్రాభవవిశేషముగానే పరిగణించెను. ఆతఁడేకాదు; ఆత నినాదరించిన యాకాలపు మంత్రులుగూడ, నట్లే పరి గణించిరి. కాకున్నచో భీమఖండమునఁ "గాంచీమహా కీర్తి కతారహః" రేత్యాదిపద్యమును రచించుటయెట్లు?

కవులు గొంద ఱిట్టివారు గలరు.

కవికులతిలకమగు కాళిదాసునిఁ గూర్చియు నిటు వంటి ప్రతీతి గలదు.

శ్లో. ధన్యాం విలాసినీం మన్యే కాళిదాసో య దేతయా
నిబద్ధ స్స్వగుణై రేవ శకుంత ఇవ పంజరే.

ఇత్యాదిశ్లోకములు తజ్జ్ఞాపకములు గలవు. మేఘదూతమున నాతఁడు:—

"జ్ఞాతాస్వాదో వివృతజఘనాం కోవిహాతుం సమర్థః"

అని తన యాస్వాదజ్ఞతను జాటుకొన్నాఁడు.

కవిశేఖరుఁడగు రాజశేఖరుఁడు:—

శ్లో. కర్ణాటీదశనాఁకిత శ్శితమహారాష్ట్రీ కటాక్షాహతః
ప్రౌఢాన్ధ్రీస్తనపీడితః ప్రణయినీభ్రూభంగవిత్రాసితః;
లాటీ బాహువివేష్టితశ్చ మలయస్త్రీతర్జనీతర్జిత
స్సోఽయం సంప్రతి రాజశేఖరకవి ర్వారాణసీం వాఞ్ఛతి.

అని తన నానాదేశవిలాసినీభోగానుభూతిని వెల్లడించుకొన్నాఁడు.

ప్రచండపండితకవియగు జగన్నాథ పండితరాయఁడు:—

శ్లో. యవనీ నవనీతకోమలాఁగీ
శయనీయం మమ యాతి చే త్కదాచిత్
అవనీతల మేవ సాధు మన్యే
న వనీ మాఘవనీ వినోదహేతుః.

అని తనయవనీప్రియత్వపు ముచ్చటఁ జెప్పుకొన్నాఁడు. భామినీవిలాసము తత్ప్రియతాజ్ఞాపకముగా రచితమయ్యెనని యైతిహ్యమున్నది. కాశీపట్టణమున విద్వాంసులీపండితరాయని బహిష్కరించిరట!

ఇట్టివా రింకను గలరు; వీరు సంస్కృతకవులు; తెలుఁగుఁగవీశ్వరులు నిట్టివారున్నారు. ధూర్జటికవి కాళహస్తీశ్వర శతకమునందు "సంతోషించితిఁ జాలుఁజాలు రతిరాజ ద్వారసౌఖ్యంబులన్" అని తనిసి విసివినాఁడు.

ఈతనికవితామాధుర్యమునకు మెచ్చి శ్రీకృష్ణదేవరాయలవారొసఁగిన సమస్యయు నేకవియోచేసిన పూరణమును సుప్రఖ్యాతములు.

చ. స్తుతమతియైన యాంధ్రకవిధూర్జటి పల్కుల కేల కల్గెనో
యతులితమాధురీమహిమ; హాతెలిసెం జగదేకమోహనో
ద్ధతసుకుమారవారవనితాజనతాఘనతాపహారసం
తతమధురాధరోదితసుధారసధారలఁ గ్రోలుటంజుమీ!

ఈధూర్జటి మనుమఁడుగు కృష్ణరాయవిజయప్రబంధకర్తయునగు కుమారధూర్జటికవికూడఁ బై సమస్యను తనగ్రంథమునఁ బ్రశంసించుకొన్నాఁడు!

సాహితీసమరాంగణసార్వభౌముఁడగు మహారాజు విద్వద్గోష్ఠిలో నట్టి సమస్యాపూర్తి జరగినది. అది పూరించిన కవీశ్వరుఁడుగాని, విన్న మహారాజుగాని, అట్టి వర్తనముతోనున్న యాకవీశ్వరుఁడుగాని దానికి సేవగించుకొనువారుగా సందురేని యది సంభర్భించునా?

వేయేల? సీతివర్తనమువిషయమునఁ భూతకాలముకంటె వర్తమానకాలమే హెచ్చుగాఁ కీర్తనీయమని నానమ్మకము. రాజులకు, రాజమంత్రులకు, రాజాస్థానకవులకు, వేశ్యాప్రియత్వ మొకవిభవముగాఁ

దామోహాంధకారము? వీరివాక్యములు స్వతఃప్రమాణములుగాఁబోలును! విజ్ఞానభానూదయమునకు నాహృదయమునఁగూడ నవకాశము లేకపోయెనట! చేయి సాగినట్లెల్లఁ జెలరేగి వ్రాయుచుండు వ్రాఁతల కిట్టివాని కేమని బదుళ్లు చెప్పవచ్చును?

లాక్షణికోదాహృతులు.

క్రీడాభిరామము శ్రీనాథకృతమేయనుట కింత దాఁకఁ బెక్కుసాధనములఁ జూపితిని. కాని శృంగార శ్రీనాథముపై విమర్శము వెలయించిన విమర్శవిశారదు లింక నొక యాక్షేపమును నిక్షేపించిరి.

"అప్పకవి మొదలయిన యాధునిక లాక్షణికు లొకరిద్దఱు క్రీడాభిరామమందలి పద్యములను శ్రీనాథుని వీధినాటకములోనివని యుదాహరించినను బూర్వలాక్షణికులు పలువురు—అందులో శ్రీనాథున కించుమించుగా సమకాలికులగు శ్రీధరాదులుకూడ ఈగ్రంథమందలి పద్యములను వల్లభరాయని వీధినాటకములోనివని యే తమలక్షణగ్రంథములలో నుదాహరించియున్నారు. ఈవిషయము శ్రీశాస్త్రిగారి సిద్ధాంతమునకుఁ బ్రబల బాధకముగాఁ గలదు. శాస్త్రిగారీసంగతిని పూర్తిగా విస్మరించి యిందుంగూర్చి యేమియును జర్చింపరయిరి.

శ్రీనాథవల్లభరాయల దొంగతనమును గనిపెట్టు మన పాటి నైపుణ్యము వారికి లేకుండెనో?'' పైవాక్యములు బూటకంపు బూకరింపులబుంగలు. దుర్వివేకధురంధరములు. ఎట్లనఁగా:—క్రీడాభిరామమందలి పద్యములను శ్రీనాథుని వీథినాటకములోనివని యుదాహరించినవారు అప్పకవి మొదలయినవా రొకరిద్దఱుగారు. నలుగు రైదుగురు. అప్పకవీయము, లక్షణదీపిక, వీరరాజీయము, లక్షణ సారసంగ్రహము మొదలగు గ్రంథములఁ జూచునది. మఱియు వీరరెల్ల రాధునికులు నుగారు. ఆధునికులనుట వీరేశలింగము పంతులుగారు 'ఆధునికకవులు' అని చేసిన కవిచరిత్రవిభాగము ననుసరించినదేని క్రీడాభిరామపద్యములను, శ్రీనాథుని పేర నుదాహరించి వారిలో నొకరిద్దరే యాధునికకవుల లోని వారగుదురు. కాని పలువురు మధ్యకవులలోనివారు. లాక్షణికులు పలువురు క్రీడాభిరామపద్యములను వల్లభరాయని పేర నుదాహరించిరనుట దబ్బఱ. అట్టి లాక్షణికుఁ డొక్కఁడేని నాకుఁ దెలియరాలేదు. అనేకులు లాక్షణికులు శ్రీనాథుని పేరఁ గ్రీడాభిరామపద్యముల నుదాహరింపఁగా నొకరిద్దఱుమాత్రమే యట్లుదాహరించిరనుటయు, నొక్కలాక్షణికుఁడేని వల్లభరాయని పేర నాపద్యముఁ

నుదాహరింపక పోఁగాఁ బలువురు లాక్షణికులు అందును శ్రీనాథున కించుమించుగా సమకాలము వారగు శ్రీధరాదులు అట్లుదాహరించిరనుటయు, నప్రామాణికోక్తులు. శ్రీధరాదులగు లాక్షణికులు శ్రీనాథున కించుమించుగా సమకాలమువారట! ఇట్లనుటకుఁ బ్రబల ప్రమాణములు మృగ్యములు. శ్రీధరుఁడుగాక మఱి యిఁక 'ఆదులు' ఎవ్వరు? ఈవిషయములట నాసిద్ధాంతమునకుఁ బ్రబల బాధకములట! అందుచేత నేను వీనిని బూర్తిగా విస్మరించితినట! విమర్శకులు బలేపూర్వపక్షమును వెల్లడించి నావాదమును సిద్ధాంతము గాకుండఁ జేసిరిగదా! నే నెఱిఁగినంతలో లాక్షణికు లెవ్వరును క్రీడాభిరామ పద్యములను వల్లభరాయని పేర నుదాహరింపలేదు. ప్రబంధ రత్నాకరమను పేర ప్రబంధపద్యములను సంధానించిన పెదపాటి జగన్నాథకవి యొక్కఁడుమాత్రము (ఈతనిది లక్షణగ్రంథము గాదు.) వల్లభరాయని పేరఁ గ్రీడాభిరామపద్యముల సేకరించినాఁడు. ఈవిషయమును నేను శృంగార శ్రీనాథమున స్పష్టముగాఁ బేర్కొనియే యుంటిని. ఈజగన్నాథకవి పెద్దనాదులకుఁ దర్వాతివాఁడు. ఆంధ్రచ్ఛందో లక్షణగ్రంథములలో లక్షణసారము

అథర్వణచ్ఛందము ఉత్తమగండచ్ఛందము గోకర్ణచ్ఛందము కవిగజాంకుశము కవిసర్పగారుడము కవిలోక చింతామణి కవిరాక్షసచ్ఛందము నీలకంఠచ్ఛందము అనునవి. నే నెఱింగినంతవఱకుఁ బ్రాచీనములు. ఇందుఁగొన్ని శ్రీనాథునకుఁ బూర్వమే వెలసినవి. స్థూలదృష్టి నిట్లు చెప్పుటగాని వీని కన్నింటికిని రచనాకాలము స్పష్టముగా నిర్ణయింప శక్యముగాకున్నది. ఇవియెల్ల నముద్రితములు. ఇందుఁ బెక్కింటి యునికిఁగూడ నెఱుఁగరాకున్నది. ఇందు కవిగజాంకుశము కవిసర్పగారుడము లక్షణసారము కవిసార్వభౌమచ్ఛందము కవిలోకచింతామణి అనునవి మాత్రమే సమగ్రముగానో అసమగ్రముగానో దొరకినవి. వీనిలో నెందుగాని క్రీడాభిరామపద్యములు గానరావు.

శ్రీనాథునికిఁ జాలఁ దర్వాతివారిలో చిత్రకవి పెద్దన, ముద్దరాజురామన, గణపవరపు వేంకటకవి యనువారి గ్రంథములు సర్వలక్షణసారసంగ్రహము, కవిసంజీవిని, ప్రయోగరత్నాకరము అనునవి దొరకి యున్నవి.

ఆఱేండ్లక్రిందట మైసూరు దొరతనపువారియొద్ద నుండి కె. వి. లక్ష్మణరావుగారు కొన్ని తెలుఁగుగ్రంథము

లను సాహిత్యపరిషత్తునకై కొనిరి. చిత్రకవి పెద్దన సర్వలక్షణ సారసంగ్రహము, హరిభట్టు నృసింహపురాణము మొదలగునవియవి యాంధ్రసాహిత్య పరిషద్భాండారమున నిప్పుడున్నవి. మైసూరనుండి రాఁగానే వాని నేను గడముట్టఁ బరిశీలించితిని. వానిఁగూర్చి కొంతలఘుసూచిక వ్రాసికొంటిని. చిత్రకవి పెద్దనకృతిలో క్రీడాభిరామపద్యమున్నట్టు నేను వ్రాసికొన్న సూచికలోఁగానరాదు. అందాపద్యములు లేవనియే నానమ్మిక. ముద్దరాజు రామన గ్రంథమునను, గణపవరపు వేంకటకవి గ్రంథమునను గూడ క్రీడాభిరామ పద్యములు వల్లభరాయని పేరనుదాహృతము లగుట నాకుఁ గానరాలేదు.

శ్రీధరచ్ఛంద మింతవఱకు నా కెక్కడను గానరాలేదు. ప్రసిద్ధ గ్రంథాలయములం దెందును దానియునికి తెలియరాలేదు. రంగరాట్ఛందస్సు మొదలగు లక్షణగ్రంథములందు శ్రీధరచ్ఛందములోనివిగా నీ క్రిందిపద్యము లుదాహృతములయ్యెను.

క. మయరసతజభగణంబులు
నయధనభయవిలయబంధన శ్రీతేజో
జయములు క్రమమున నొసఁగును
ప్రియసరసవచోభిరామ పిన్నయసోమా!

క. సురనరతిర్యగ్గ్రాఁవ
వరగతులగు భూసురాదివర్గాక్షరముల్
గురులఘువులు నరసురగతు
లరిరాయవిఘాల! సోమయవనీపాలా!

వీనిఁబట్టి యది 'పిన్నయసోమ' భూపతి పేరఁ జెప్పఁబడినట్లు తెలియనగును. ఆతఁ డారవీటి బుక్క రాయలవంశమున పూర్వుఁ డే యని తలఁపఁదగును. పై పద్యము లిట్లు సోమభూపతిసంబోధనముతో నున్నను శ్రీధరచ్ఛందస్సులోనివిగా లక్షణగ్రంథములం దుదాహృతములగు పద్యములు పెక్కులు, విష్ణుసంబోధనములతోఁగూడ నున్నవి. ఇం దేపద్యములు సరియయినవో యెఱుఁగరాదు. ఆగ్రంథము దొరకినప్పుడుగాని దానిఁ గూర్చి యిదమిత్థమని నిర్ణయింపఁజాలము. శ్రీధరచ్ఛందము నేనుజూడలేదు కనుకఁ జెప్పఁజాలను గాని తక్కిన గ్రంథములందు క్రీడాభిరామపద్యములు వల్లభరాయని పేర నుదాహృతము లయ్యెననుట కాధారము నాకుఁ గానరాలేదు.

ఇప్పటికిఁ గ్రీడాభిరామము శ్రీనాథకృతము కాదనువారి సర్వవాదములకు శక్యమయినంతవఱకు సమాధానము చెప్పితిని. కాని, వేఱొకరు ప్రతికూల

విమర్శనంజ్వరమున బాగోగు లెఱుఁగఁజాలక యీ రసపువాదాభాసములతో నాసిద్ధాంతమును ఖండింప నేదేవ్రాసిరి. 1 అవ్రాఁత కింకొకప్రాజ్ఞులు బదులువ్రాసిరి. పనిలేనిపాటుగా వానినెల్ల నేనేల యిక్కడ వాకొన వలెను. ఆయాక్షేపములు వ్యుత్పన్నులు చేయఁదగినవి గావు. ఆసమాధానములు శృంగార శ్రీనాథమున నేను వ్రాయనివిగావు.

## ప్రేమాభిరామము.

రావిపాటిత్రిపురాంతక కవీశ్వరుఁడు ప్రేమాభి రామమనుపేర సంస్కృతమున రచియించిన వీథీరూప కము ననుసరించి తెలుఁగున నీక్రీడాభిరామము రచిత మయ్యెనని యిందుఁగలదు. ప్రేమాభిరామము నేఁడు గానరాదు. ఈక్రీడాభిరామ మాప్రేమాభిరామచ్ఛాయ ననుసరించి రచింపఁబడినదే కాని దానికి సరియయిన తె నుఁగుగాదు. త్రిపురాంతకుఁ డాంధ్రకవీశ్వరులలో నిరుప మానుఁడు. తత్కృతి యుదాహరణ 2 మొక్కటిమా త్రము నేఁడు గానవచ్చుచున్నది. ప్రబంధరత్నాకరిలో అంబికాశతకము, చంద్రతారావళి, యను తత్కృతుల

1 ప్రథవచైత్రభారతిచూచునది.

2 మా. రామకృష్ణకవిగారు దానిఁ బ్రకటించిరి.

లోని పద్యము లుద్ధృతములై కానవచ్చుచున్నవి. దొరకిన రచనములఁబట్టి చూడఁగా నాకవీశ్వరునికవిత యతి ప్రశస్తమని తలఁపఁదగియున్నది. క్రీడాభిరామ పద్యములకు మూలకల్పములనఁదగినశ్లోకములు నాకుఁ గొన్ని గానవచ్చినవి. పెదకోమటి వేమారెడ్డిగారు రచియించిన సాహిత్య చింతామణిలోఁ గానవచ్చుటచే నాశ్లోకములు ప్రేమాభిరామములోనివి గావచ్చునని నమ్మవచ్చును.

శ్లో. పరారి సందర్శితసన్నివేశా
పరుత్పరాభూతపయోజకోశా,
ఇహైవమ స్త్రాళఫలోపమానా
స్తనా కియన్తో పురతో భవేతామ్.

చ. దొరసెను? నందు చుట్టుకొని
తోరణకట్టె నుగోవిభాగముల్.

97 పుట చూడుము.

శ్లో. తరుణం సర్షపశాకం
నవౌదనం పిచ్ఛిలాని చ దధీని,
స్వల్పవ్యయేన సుందరి
గ్రామ్యజనో మృష్ట మశ్నాతి.

ఈశ్లోకము వృత్తరత్నాకర వ్యాఖ్యలో నుదాహృతమయ్యెను. దీనికి క్రిందిపద్య మనుకృతియే.

గీ. శీతకాలంబు కడి మాడ సేయఁ గుడుచు
భాగ్యవంతుండు జొన్నాడి పల్లెపట్లఁ

గొట్టయోరెంబు నిగురావ కూరతోడఁ
బిచ్ఛిలం బైననేతితోఁ బెరుగుతోడ.

18 పుట చూడుము.

'కొట్టయోరెంబు' అనుచో 'క్రొత్తయోరెంబు' అని కవిపాఠమై యుండవచ్చును.

శ్లో. పృథులజఘనభారం మన్దమాన్దోలయన్తీ
ప్రచలితకుచకుంభా సంభ్రమత్కర్ణపూరా,
మృదుచలదలకాన్తా ముగ్ధపుంభావలీలా
మభినయతి హరిద్రాపేషణచ్ఛద్మనైషా.

ప్ర. పరిపాటీఖర్వఖర్జూపరితసమ మసం
భ్రాంతసంభోగభంగిన్.

34 పుట చూడుము.

## గ్రంథపాతములు.

ఇప్పుడు ప్రకటితమయిన యీగ్రంథమున గ్రంథపాతములు పెక్కులు గలవు. తంజావూరిలైబ్రరీలో నున్న దీని మాతృకయగు తాళపత్రప్రతి వ్రాఁతలోనే పెక్కు గ్రంథపాతము లున్నవి. దాని మాతృకలోఁగూడ నవి యుండవచ్చును. ఈకృతియవతరణిక యెంత గ్రంథముగలదో? అదియిందు లేదు. కాని యందలి పద్యమొక్కటిమాత్రము, ప్రబంధరత్నాకరమునఁగలదు. దాని నిం దింతకుమున్ దుదాహరించితిని. 57 పుట కడపట

నొక గ్రంథపాతమున్నట్టున్నది. మాతృకలోనట్టు గాన రాదుగాని గ్రంథసందర్భమునుబట్టి చూడఁగాఁ గొంత గ్రంథలోప మున్నట్టు తోఁచును. 69 పుటలోఁ గొంత గ్రంథపాతముగలదు. తంజావూరి లైబ్రరీలోనే వేఱొక తాళపత్రగ్రంథ సంపుటమున నీగ్రంథపాతములోనిదిగాఁ దలఁపఁదగినపద్య మీక్రిందిది గానవచ్చెను.

సీ. తివిరి గోదావరీతీరదేశంబున
విధవల విషయించె వీనితాత
కాకొల్ని తిరునాళ్లఁ గలమాసఁమ్మల
వెదకి పొందినవాఁడు వీనితండ్రి
వరుసఁ జందురగిరి వాడముఁడల కెల్ల
వెఱపుదీర్చినవాఁడు వీనియన్న
గర్భమాదిగనోరుఁగంటియక్కలవాడ
వలఁతియై తిరుగాడువాఁడు వీఁడు,
అనఁగఁ దాత తండ్రి యన్నయుఁ దానును
పొగడునెగడునట్టి పుణ్యుఁ డితఁడు.
... ... ...
... ... ...

మఱియు నింతకుముం దుదాహృతమయిన పద్యము 'కలసి పెనంగుకాలమున' ఇత్యాదిక మీపట్టున నుండవలసినది గాఁదగును. 90 పుటలోఁగూడ గ్రంథ

పాతముగలదు. ఇంతదాఁకఁ జేర్కొన్న గ్రంథపాతము లం దేయేవిషయములుగలవో వానిపరిమితి యెంతో యెఱుఁగరాదు. 92,93,94 పుటలలోఁగూడ గ్రంథపాతములు గలవు గాని వానిలో పద్య గద్యభాగములు మాత్రమే లోపించినవి.

కథావస్తువిమర్శము.

ఓర్గంటివారగుమంచనశర్మ టిట్టిభసెట్టిగారల వృత్తమునుబట్టి వినుకొండకవి రచియించిన యీ వీథీనాటకమును బల్లాళరాజుల రాజధానియగుదోరసముద్రమున నుండినటులు విచ్చేసి, మోపూరి భైరవుని తిరునాళ్లలోఁ బ్రదర్శించినట్లుగా నేతత్ గ్రంథనిర్మాణము గలదు.

క. నటులది దోరసముద్రము
విటులది యోర్గల్లు కవిది వినుకొండ మహా
పుటభేదన మీ త్రితయము
నిట గూర్చను బ్రహ్మ రసికు లెల్లను మెచ్చన్.

98 పుట చూడుఁడు.

కాసల్నాటి మాధవునికుమారుఁడును మీసాలప్పయ్యగారి మేనల్లుఁడును, నగు గోవిందమంచశర్మ ఓరుఁగంటిలో ఆర్యవాటమునఁగల కామమంజరియను పునర్భువునకు ననుపుకాఁడై యుండెను. కార్యాంతర

వ్యాసంగమున నాతఁడు కొంతకాలము దేశాంతరమున వసించి యక్కడ మిత్రుఁడయిన టిట్టిభసెట్టితోఁగూడి తిరిగి యోరుఁగంటి కరుగుదెంచెను. ఆ మిత్రులిర్వురును నొకనాఁటి వేకువజామున నేకశిలానగరమునఁ బ్రవేశించి యానగరవీథులలోని వింతలు విశేషములు చూచుచు, వినోదించుచు రాత్రికి గంతవ్యస్థలమును జేరి యక్కడ కామోత్సవమునకుఁ గడఁగుట యిందలి కథావస్తువు.

ఇట్టికథలో నేకశిలానగరవీథులలోఁ గన్పట్టుటను బట్టి, ప్రసక్తానుప్రసక్తము లగుటనుబట్టి వివిధవిషయములు వర్ణితములయ్యెను. వాని యనుక్రమణి విషయసూచిలోఁ గానవగును.

## ఏకశిలానగరము

ఇందు వర్ణితములయిన విషయములఁబట్టి యేకశిలానగరస్థితి కొంతవఱకు గుర్తింపనగుచున్నది. నేఁడది పాడుపడుసఁబడి పరిఖ, ప్రాకారరేఖ, పెద్దగవని, కేశవ శ్రీ స్వయంభూని కేతనముల నేలమట్టములు మొదలగు శిథిలచిహ్నము లల్పముగాఁగలదై పల్లెరుపాడుగా నున్నది గాన దాని యానాఁటి సన్నివేశముల గుర్తించుట కీగ్రంథము కొంత తోడ్పడును. ఆ యీవిషయము నించుక విస్తరింతును.

ఏకశిలానగర ప్రాకారమునకు వెలుపలనుండి టిట్టిభమంచన శర్మలు సూర్యోదయకాలమునఁ జూడఁగా నగరములోని సౌధాగ్రములు గానవచ్చినవి. వారిర్వురు దాలుత వెలిపాళెమునఁ బ్రవేశించిరి. వెలిపాళెమనఁగా నగరప్రాకారమునకును బరిఖకును వెలితట్టుననున్న గూడెము. ఆవెలివాడలోఁ గట్టకడపట మేదరవాడ గలదు. అక్కడ కటకుటీరవిలాసినీవర్ణనము కొంత. అట పోవ నొక చండాలాంగన ఋతుస్నానార్థమై వచ్చుట గానవచ్చెను. దీనిఁబట్టి వెలిపాళెము నగరముచుట్టునుగల పరిఖకు వెలుపట దానినంటి చుట్టియేని లేక పెద్దగవనిప్రాంతములం జుట్టియేని కలదనియు నందుఁ దుట్టతుద మేదరవాడ గలదనియు నొకప్రక్క చండాలవాటిగలదనియు చండాలస్త్రీయగడ్తనీటిలో ఋతుస్నానముచేయనే తెంచెననియుఁ దెలియనగును. అట కొంత చనఁగా నొకకర్ణాటి కుండతో నీళ్లఁగొంపోవుట గానవచ్చెను. ఆస్త్రీ నీళ్ల నగడ్తనుండియే కొనిపోవుచుండవచ్చును. దీనిఁబట్టి య జలసమృద్ధమనియు, నాజలము వెలిపా స్నానపానాదులకుఁ దగియుండెననియుఁ ఆవల వారు హట్టమార్గమునఁ జ

ర్గమనఁగాఁ బెద్దబాట. నగరములోనికిఁబోవు ముఖ్యమా
ర్గము. అందు 'మైలసంత' గలదు. నగరములోపాళెమున
'మడిసంత'యు, వెలిపాళెమున 'మైలసంత'యు నుండె
డివి గాఁబోలును. మడిసంతలో నున్నతజాతులవారు
గొనఁదగిన వస్తువులు (కూరగాయలు మొదలగునవి)
యుండెడివి గాఁబోలును. మైలసంతలో నిమ్నజాతుల
వారికిఁ గావలసిన వస్తువు (మత్స్యమాంసాదు) లుండె
డివి గాఁబోలును. ఈమైలసంత యేకశిలానగరముననే
కాక విద్యానగరమందును గలదు. 1

మైలసంతలో 'సుసరభే'త్తను మందు నమ్ము
మందులదావిని మనకథాపాత్రములు గాంచిరి. ఈమం
దును బ్రాహ్మణుఁడగు మంచనశర్మ యింతకుముం
దెఱుఁగఁడు. కోమటిబిడ్డఁడగు (వర్తకుఁడుగాన కాఁబో
లును) టిట్టిభసెట్టి యెఱుఁగుచున్నాఁడు. (25 పుట చూ)
ఆనాఁ డిట్టిమందులు మైలసంతలో బాహాటముగా ఘో
షణముతో నమ్మఁబడుచుండెడివని తెలియనగును. ఈ
...మునఁ జెప్పఁదగినవి శాస్త్రీయములు, సాంప్ర
...లు నగువిషయములు పెక్కులుగలవు గాని,

---

1 ...ంధ్రదేశ శాసనసంచయము 4 వాల్యూం 248 పేం.

విడుచుచున్నాఁడను. నేఁడును 'మందులవాళ్లు'ను పేరఁ బల్లెటూళ్లలోఁ దిరుగాడు దేసదిమ్మరియాఁడువాం డ్రి టువంటి యౌషధములను గుప్తముగా విక్రయించు చుందురు. అటపోవఁగా వెలిపాళెము నడుమ హాలికవాటి గానవచ్చెను. తద్వర్ణనము కొంత. అటచనఁగా వీథివి టంకమున కర్ణాటవేశ్య గానవచ్చెను. ఈగ్రంథకర్త యిం దింతకుముందు మేదరకరణవేశ్య యని యిక్కడ 'కర్ణాటవేశ్య'యని పేర్కొన్నాఁడు. ఆయాజాతులలో వ్య భిచారవృత్తితోనుండు వారినట్లు పేర్కొనుటకలదు గాఁ బోలును. అవలఁ జనఁగా జూదరులగుంపు జూదమాడు చుండుపట్లు గానవచ్చెను. అక్కడనే 'కనుమయవ్వాలి దేశంబు కరణకాంత' యోరగంతను సంపెఁగనూనెయ కైట గానవచ్చెను. ఓరుఁగంటికిఁ గనుమయవ్వాలి దేశ నఁగా, కర్ణూలుమండలమగునో, కల్లఁగొండల పశ్చిమ మగునో!, సంపెంగనూనె నమ్ము నీ కర్ణాటకాంత కికులపుది. అక్కడి కుత్తరముగా మోహరివాడయు దు కుట్రపువాఁడు అవికలుకుట్టుటయుఁ గానవచ్చెను. హరివాడయనఁగా యుద్ధభటులుండువాడ యనుకొం ను. ఆవాడగడచి యుత్తరముగాఁ జనఁగాఁ గొన్నియిం నందు స్త్రీలు ఈరీర్చుకొనుట పసుపుమాటుకొ...

గానవచ్చెను. ఇప్పటికి బాహ్యకటకవీథీవిటంకము లను మనకథాపాత్రములు దాఁటిరి. లోఁతైన పరిఖ, ఆకాశమంటు ప్రాకారరేఖ, జనసంకులమైన వంకదార, (మలుపుద్వారము) స్వర్ణవికారములయిన తలుపులుగల పెద్దగవని అనువాని వారుసూచి చేరి ప్రవేశించి చొరఁబాఱిరి. అట్లువారు చొరఁబాఱుటలో రథ, ఘోట, శకట, కరటియూథముల యొత్తిడి కోసరిల్లుచుండ వలసెను. "రాజమార్గము ఏనుఁగులు, గుఱ్ఱాలు, బండ్లు, భటులు, మొదలగువారిచే సంకులమై దూళిరేఁగుచు కష్టముమీఁదఁ బోవఁదగినదిగానుండును కావున మన మందుఁ బోవలదు క్రంతత్రోవలు కలకలములులేక సుఖ వినోదములతో నుండును మఱియు నందుఁ బోవు టచే మనకు వేశవాటిక మధ్యవీథి దఱిసిపోఁగల్గు; అప్పటికి మధ్యాహ్నమగును. అప్పుడు 'అక్కలవా (పూటకూళ్లయిండ్లవాడ) చొచ్చుటకు వేడుకైయు ను." అని మంచనశర్మ యంతకుముం దానగరమం న్నవాఁడే కాన యీ విశేషములనెల్ల నుపన్యసించి మఱిబిడ్డ నందుల కంగీకరింపఁజేసినాఁడు. ఇర్వురు ఆలువరి (వప్రము) క్రిందిత్రోవగా నరిగిరి. అక్కడ ·· వీరుల యాలయము గానవచ్చెను. ఆ వీరులు :

ల్నాటివా_స్తవ్యులు గాన వారికిఁ బల్నాట నాలయముండు టయుక్తమే కాని, పదునాల్గవశతాబ్ది పూర్వార్థమునాఁటికే యేకశిలానగరమునఁగూడ వారికాలయము నిర్మితమగుట తత్కథామాహాత్మ్యాదుల కానాఁడు తెల్గుదేశమునఁగల గౌరవమును దెలుపుచున్నది. పల్నాటివీరచరిత్ర పాడువారిచేష్టలు, తత్కథాప్రకారములు, గొంత వర్ణితములయ్యెను. పల్నాటివీరచరిత్ర మాకోవెలలో గచ్చుచేసిన చిత్రంపుగద్దె పలకమీఁదఁ జిత్రితమయ్యెనట! అట కొంతచనఁగా నేకవీరాదేవిగుడి గానవయ్యెను. తద్వర్ణనమున నేకవీరాదేవి యేయేగ్రామములందు వెలసియున్నదో యాజాత్రలం దేమేమివింతలునడచునో అదియెల్లఁగలదు. ఆకాలమున నేకవీరాదేవి జాత్రలు హెచ్చుగా జరగుచుండెడివి. నేఁడును ఎఱ్ఱగొల్లలనుపేరి దేసద్రిమ్మరితెగవాండ్రు ఏకవీరాదేవికథలఁ బాడుచుందురు. పరశురామవిజయము, పరశురామరామాయణము, మాహురమ్మకథ, ఇత్యాదులు వారు పాడు ద్విపదప్రబంధము లిప్పుడునుగలవు. 'మాహుర' మను పేరుగలగ్రామమున వెలసినదగుటనే యేకవీరకు మాహురమ్మ యనియు నామాంతరము. ఏకవీరమ్మ కాకతమ్మకు సైదోడట! ఏకశిలానగరము రాజధాని

గా నాంధ్రసామ్రాజ్యమేలిన కాకతీయాంధ్రచక్రవర్తు లకు నీకాకతమ్మ యిలువేల్పు. ఆమెకు సైదోడగుటచే నీ యేకవీరకునుగూడ నేకశిలానగరమునఁ గోవెల వెల సెను. ఏకవీరగుడి గడవఁగానే కామవల్లీమహాలక్ష్మి వలపును బాడుచు నొకజక్కులపురంధ్రి గానవచ్చెను. తత్కథాదివర్ణనము కొంతగలదు. ఇందుఁ గొంత వి స్తరించి చెప్పవలసిన విషయమున్నది. కామవల్లీమహా లక్ష్మికే కామేశ్వరియని నామాంతరము. ఏవురక్క లలోఁ గడగొట్టుదైనను కామవల్లీ మహాలక్ష్మి ముఖ్యు రాలు కావున నామెపేరు ప్రధానముగాఁ బేర్కొనఁబడు చున్నది. తక్కిన యార్వురకును వేర్వేఱు పేరులుగలవు. మొత్తమున వారికెల్లరకును 'అక్క'లని పేరు. నేఁటికిఁ గూడ సర్వాంధ్రదేశమునను బ్రాహ్మణాది వర్ణముల వారి కీ కామేశ్వరి (అక్కలు) యిలువేల్పు. ఈదేవి యిలువేల్పుగాఁగల యిండ్లలో వివాహాది శుభకార్యము లు జరగినతోడనే యక్కలకొల్పును జరగును. ఆనాఁ డేడుగురు ముత్తైదువల కర్చనము జరగును. ఆంగ్లే యుల యుద్ధగీతములవలె నుద్రేకజనకమైన గానఫణితిని కామేశ్వరిపాట వీరవాద్యములతో నానాఁడు పాడుదురు. ఆపాటతీవరములో స్త్రీలకు కొందఱకు సివమెత్తు

ను. ఆయర్చనము జరగునాఁ డెంత తొందరించి నను భోజనము లగుటకు సూర్యాస్తమయ మగును. "అక్కలు లేచేటప్పటికి నక్కలు కూస్తాయి" అని నానుడి. నే నీయక్కలకథ నముద్రితములుగానున్న యాదిలక్ష్మీ విలాసము కామేశ్వరిచరిత్రము నను గ్రంథములమూలమునఁ గనుఁగొనఁ గల్గితిని. * కామేశ్వరి నిలువేల్పునుగా నర్చించువారు పలువు రెఱుఁగఁ గోరుచున్నారు గాన తత్కథాసారము నిక్కడ తెల్పుచున్నాఁడను.

## కామేశ్వరికథ.

శ్రీ మహావిష్ణువు శ్రీ రామావతారమున నుండఁగా శ్రీ మహాలక్ష్మిచూచి తన్మూర్తిని వలచెను. తన వాంఛ దీర్ప నుత్తరీయాంచలము నందుకొని వేఁడెను. రామచంద్రమూర్తి యేకపత్నీవ్రతుఁడననెను. అవతారభేదమేకాని నీవు నాభర్తవే యని లక్ష్మీదేవి నిర్బంధించెను. రామచంద్రమూర్తి గర్హించెను. నన్నిట్లీయవతారమున దుఃఖపెట్టితివి గాన యింకొక యవతార

---

* కామేశ్వరిపాట 'స్త్రీలపాటలు' అను పేర ఏలూరుమంజువాణిప్రెస్సులో ముద్రితము లయిన మూఁడుసంపుటములలో నొకదానఁ గలదు. కాని, యది యనేకదోషములతో నందదుకులుగా ననన్వితమై యసమగ్రమై యున్నది. అభణితిలో నే దానికిఁ బాఠాంతరముగూడఁ గలదు. అది సరిగా మరల ముద్రింపఁదగినది.

మెత్తి యిలువడిదప్పి గొల్లచేడెలఁ గాళ్ళ వ్రేళ్ళఁబడి వేఁడి కూఁడి జారుఁడవై మాఱడిఁ బడుదువుగాక యని యాది లక్ష్మి రామచంద్రమూర్తిని శపించెను. రాముఁడు ప్రతి శాపమిచ్చెను. "సరే కాని యానాఁడు నీవుగూడ ఆది లక్ష్మికామేశ్వరి యను పేర వెలసి నామీఁది మోహమున నవయుచునే యుండెదవు పొమ్ము." అని. ఆదిలక్ష్మి శ్రీ మహావిష్ణువుతో విన్నవించుకొనఁగా "నేను శ్రీకృష్ణావతారమందెదను. నీవు శ్రీ మహాదేవునకుఁ బుత్త్రివై వెలసి మద్విరహక్లేశము నందఁగలవు. నేను కల్క్యవతారమందినప్పుడు మరల నీవు నన్నుఁ బొందఁగలవు పొ"మ్మనియెను. శ్రీమహావిష్ణువు కృష్ణావతారమందెను. ఆదిలక్ష్మి, మహాతపమునను న్న శివుఁ జేరఁబోయి నన్నుఁ బుత్త్రినిఁగాఁ గాంచుకొన ననుగ్రహింపుమని వేఁడెను. శివుఁడు "నే నిప్పుడు మహాతపమునను ంటిని. గౌరి నింకను బెండ్లాడలేదు. అంతదాఁక నీ వీకొలన వసింపుము. గౌరిని బెండ్లాడినపిదప నీవు నాకుఁ బుత్రివై వెలయఁగలవు." అని యామె నొకకొలన నివసింపఁజేసెను. పిదపఁ గొంత కాలమునకు శివుఁడు గౌరిని బెండ్లాడెను. వారిద్వరు దాంపత్యసౌఖ్యముల నందుచు వినాయక వీరభద్ర కుమారాదులఁ గనిరి. గౌరి యొకనాఁడు దనకుఁ బుత్త్రి

కాసంతాన మనుగ్రహింపుమని విభుని వేఁడెను. ఆమె వేడుక దీర్ప నొకనాఁడు శివుఁడామెతోఁగూడ లక్ష్మియున్న కొలన జలక్రీడ సల్పుచుండెను. పరస్పరవిహారవిలాసక్లేశమున గౌరి యాకొలన నేడుదోసిళ్లనీరు ద్రావెను. లక్ష్మి యానీటితో గర్భమునఁ బ్రవేశించెను. "సప్తక్రమంబులఁ జవిగొన్నకతన" నామెకులక్ష్మి సప్తకన్యకలుగా సర్వాగర్భమునఁ బుట్టెను.

"పాదసైనమెఱుఁగుల ప్రోవుచందమున
పెదతల జనియించెఁ బెరవాణి యనఁగ
శిరసున జనియించె శిరవాణి యనఁగ
కొప్పున జనియించె కొండనా ణనఁగ
మొగమున జనియించె ముద్దరా లనఁగ
చన్నుల జనియించె జక్కులమ్మనఁగ
కన్నై లార్గురకును గడపటఁ బొడమి
ఒన్నారిపొన్నారి చెలియలై యపుడు
అన్నిటఁ గొదలేని యాకారరేఖ
గన్నుల నుదయించెఁ గామవల్లనఁగ
ఇటువలె శ్రీలక్ష్మి యేడ్వురై పుట్టె
శర్వాణి వెలుఁగించె సప్తకన్యకల—

సర్వేశ్వరుని "యిదేమి వింత? వీరిట్లు కలుగఁ గారణమేమి?" యని గౌరియడిగెను. శివుఁడు కథయెల్లఁ జెప్పెను.

వీరిని గొనిపోయి పెంచుకొందమని గౌరి కోరెను. వీరు మనమాట వినరు--

ఒకరిపై మోహించి యూరక భ్రమసి,
తికమకలను బొంది తిరుగుచుందురు,
కోమలి యిటువంటి కూతు లేమిటికి,
పోదము రమ్మని పురహరుం డపుడు,
మవ్వంపుఁజీరెలు మంచిసొమ్ములును,
పువ్వులు గంధకర్పూరంబు లొసఁగి."

వారికిఁ గాపుగాఁ బోతురాజును సృజించి యటనిలిపి తా నరిగెను. ఒకనాఁడు బ్రహ్మదేవుఁ డాకోలనికి వచ్చి వారిస్థితుల నెఱిఁగి దాదెమ్మ యనునామెను వారి పోషణకై సృజించి పోతురాజునకు శాంతి పుట్టింపఁ గాఁదగినయామెను కూనలమ్మను సృజించి యాపోతు రాజునకు భార్యనుగాఁ జేసెను. ఆకోలసిదగ్గఱనే కనకా వతీపురమను నొకపురము నిర్మించి యందు వారికి వలయు సర్వసౌకర్యముల నొడఁగూర్చెను. వా రందుండిరి. ఇట్లు కొంతకాలముగడవఁగా కామవల్లియొకనాఁడు శివు నికొల్వున కరిగి తదనుగ్రహము వడసెను. అప్పుడు

"ఆపార్వతీశ్వరుం డతిసంభ్రమమున
నిరవొప్ప యక్షుల నిద్దఱఁ బిలిచి
మురువొప్ప జక్కులముద్రలు చేసి

ఉరుములు మద్దెల లుపకరణములు
కరమొప్పఁ దగినవి గావించి యిచ్చి
ముత్యాలరంగముల్ ముగ్గులుచేసి
అత్యంతముదతో నడిగినవేళఁ
జెండెముల్ బోనముల్ శృంగారములును
అందముల్ పటికెలు నానందములును
ఆరీతి సంతస మందఁగాఁజేసి
సారెకు ముద్రల జక్కులఁ బిలిచి
రమణ మీవంశ పారంపర్య మెల్ల
కమలాక్షిఁగొలువుండు కామవల్లెమను
కామవల్లిని గొల్చు ఘనులెల్ల మున్నె
ప్రేమతో మిముఁ జాలఁ బ్రియముచేసెదరు.”

అని కట్టడ చేసెను. అట్లు జరగుచుండెను. ఒకప్పుడు శ్రీకృష్ణమూర్తి బృందావనమునఁ బశువులఁ గాచుచు విహరించుచుండఁగా నీయక్కలు సర్వాభరణభూషితలై యక్కడికొలన విహరింప నేఁగిరి. “గుభులు గుభుల్లనఁ గొలనిలోనుఱికి, వాల వాలేవాల వాలవా లనుచు వాలఁ బెట్టుచు” వారెల్లగనునోలలాడుచుండిరి. శ్రీకృష్ణమూర్తి తక్కినగోపాలకులతో గోవుల నీరుద్రావింపఁ గొలనికి వచ్చెను. ఆగోవులు కొలను చీకాకుపఱిచెను. కామవల్లి గోవులను గోపాలకులను శిలలుగా శపియించెను. కృష్ణుఁడు వారిచీరలహరించి పొన్నచెట్టెక్కి సంగీతముపాడెను.

శిలలెల్ల మరల గోవులు గోపాలురు నయిరి. కామవల్లి కృష్ణగీతాలాపములకుఁ జొక్కి దక్కి దక్కించుకొనఁగోరెను. కృష్ణుఁడు పరస్పర శాపవిధముల నతిఁగించెను. కామల్లి విరహోద్వేగమున మిగుల దుఃఖించి ప్రార్థించెను. ఎపుడు నన్నుఁ జూడఁగోరుదువో అపుడెల్ల నా యాకార రేఖ చూపుదును. దాన నీకుఁ గొంత శాంతి కలుగఁగలదు. మఱియు నీయవతారమున భీష్మకకన్యపతికి నీయంశము రుక్మిణియని జన్మించి నన్నుఁ బొందఁగలదు. దానఁ గొంతనీకు శాంతిగల్గును, మఱియు, ధర్మాగయాపరులయిన యాస్తికులు నిన్నిలు వేల్పుగా నర్చింపఁగలరు. వారి యర్చనలవలనఁ గొంత శాంతికలుగఁగలదు. వీనిచే మద్విరహావేగనాభరము నోర్వఁగలవు. నిన్నుఁ గొల్చుచుండువారి కభీష్టము లొసఁగుచుండుము. మఱియు, ధరణిపై నవివాహితలగు వధువుల నెల్ల నీవు పూనియుండుము. నేను వరులను బూనియుందును. వారిదాంపత్యమే మనదాంపత్యమగును. కల్క్యవతారమునఁ దప్పక నన్ను నీవు పొందఁగలవు. అని వరములిచ్చెను. కామవల్లి యంశమున రుక్మిణి జనియించి శ్రీకృష్ణునిఁ బొందెను. కామల్లీమహాదేవి ధరణిపై డెబ్బదిరెండు స్థానములకొలఁ కులందు మహోత్సవము లందుచు వెలయుచున్నది.

క్రీడాభిరామవర్ణనములుగూడ మీఁదికథనే సూచించు చున్నవి.

మనకథాపాత్రము లటవెడలి కొంత చనఁగా మైలారవీరభటులు గానవచ్చిరి. మైలారదేవర, భైరవునితోడి జోడట! స్కాందపురాణమున నేతన్మాహాత్మ్య మును జెప్పుఖండము 'మైలారఖండ'మని యొకటిగలదు. మైలారవీరభటుల చేష్టలలో గొరగపడుచు చేయువింత లు గొన్ని వర్ణితములయ్యెను. (48 పుటచూ.) ఆవింతల నిప్పుడును దొమ్మరిపడుచులు చేయుచున్నారు. గొరగలు శివార్చాపరులగు దేశద్రిమ్మరి తెగవారు గాఁబోలును. అట కొంతచనఁగా నీక్రింది దేవళము లొక్కటొక్కటి గాఁ గానవచ్చెను. భైరవునిగుడి, చముడేశ్వరీమహాశక్తినగరు, వీరభద్రేశ్వరాగారమంటపము, బౌద్ధవిహారము, ముద్దరాలు మసానమ్మవసతి, కొమరసామిగుడి, పాండవులగుడి, తురకమసీదు – వీని కన్నింటికిని నవ్వలఁ గొంతదూరాన గోపురములమీఁది బంగారుశిఖరములు రవిదీప్తిని బ్రజ్వలించి మేరుశిఖరములుంబోలెఁ దోఁపఁగా, కేశవస్వయంభూదేవుల దేవాలయములును గానవచ్చెను. అప్పటికి మధ్యాహ్నకాల మయ్యెను. రాచనగరిమోసాలమీఁది గడియారమునఁ బదునాలు గం

టలు ప్రోఁగెను. మనకథాపాత్రములు పూటకూ ళ్లింటికి భుజింపఁబోఁదలఁచిరి. ఏతత్కథాకల్పనా కాల మునాఁటికిఁ గాకతీయ ప్రతాపరుద్రదేవుని రాచనగరు సమధికప్రాభవముతోఁ గల దనియు, దానిమోసాల మీఁద ఘటికాయంత్రము (గడియారము, నేఁటి స్వడ్జ ర్లండు గడియారముగాదు) గలదనియు, సంపుగంటలు, గడియకొక్కటిచొప్పున ప్రోఁగుచుండెననియుఁ దెలియనగు ను. మఱియు నానాఁటికే యానగరమునఁ దురకల మసీదుగూడ వెలసిన దని యెఱుఁగనగును. ఆమసీదు, కాకతీయచక్రవర్తుల పాలితప్రజలలోఁ దురుష్కులు గూడ నుండుటచే వారి భగవదారాధనార్థ మాచక్ర వర్తులచేఁ బరమతాదరముఁబట్టి కట్టింపఁబడినదిగాఁ దలఁపఁదగును గాని, తురుష్కులచే స్వవిజయచిహ్న ముగా వెలయింపఁబడినదిగాఁ దలఁపఁదగదు. ఏలనఁగా తురుష్కు లానగరము నాక్రమించుకొన్నతర్వాత దాని కట్టి సౌభాగ్యమే లేదు. ఒక్కపెట్టె సర్వముఁ దుడిచి పెట్టఁబడినది. ఆంధ్రోర్వీశు మోసాలమీఁద గంటలు ప్రోఁగుచుండుకాలమునఁ దురుష్కులు విజయచిహ్న ముగా నక్కడ మసీదుగట్టుట సంభవింపదు.

పూటకూటింటికి మన కథాపాత్రము లరిగిరి.

పూటకూటిండ్లక్కడక్కడ నేఁడువోలె నాఁడును నాహారమున కేకాక విహారమునకును ననువుగల్గియుండుట వింత. కాని, నాఁడు రూకయిచ్చినచో కప్పురభోగిబియ్యపున న్నన్నము, గోదుమపిండివంట, గుప్పెఁడుపంచదార, అప్పుడుగాఁచిన యావునేయి, పెసరుఁబప్పు, కొమ్మునల్లనఁటి పండ్లు, నాల్గైదు పచ్చళ్లు, నూరుఁగాయలు, లప్పలతో డికమ్మని పెరుగు, గల దొడ్డభోజనము దొరకెడిదట! నేఁడో......! మనకథాపాత్రము లక్కడ కడుపార భుజించి యటవెడలి కొంతచనిరి. మొగలిపూవులమ్మ పుష్పలావిగానవచ్చెను. తద్వర్ణనము గొంత. అటచనఁగా వేశవాటిగానవచ్చెను. అందు మన్మథామ్నాయ విద్యోపాధ్యాయయు, ప్రతాపరుద్రధరణీశోపాత్త గోష్ఠీప్రతిష్ఠాపారీణయునగు మాచల్దేవియిల్లు గానవచ్చెను. తద్గృహసౌభాగ్యాదివర్ణనము కొంత. మాచల్దేవి ప్రతాపరుద్రదేవుని 'గోష్ఠీప్రతిష్ఠాపారీణ' యనియె కలదు గాని 'యుంపుడుకత్తె' యని స్పష్టోక్తి లేదు. ప్రతాపరుద్రదేవుఁడు తౌర్యత్రికప్రియుఁడు. ఆయన యాస్థానమునఁ బలువురు నృత్తగీతవాద్యనిపుణు లుండెడివారు. మాచల్దేవి తద్గోష్ఠిలో గొప్పప్రతిష్ఠ నందినది గానచ్చును. ప్రతాపరుద్ర నృపసార్వభౌముని నాళ్లలో నేకశిలానగర

మున మహైశ్వర్యసంపన్నురాలై మాచల్దేవియని వేశ్య నిజముగా నున్నదో లేదో కాని, మన శ్రీనాథకవిసార్వభౌ మునినాళ్లలో బెజవాడనగరమున మహైశ్వర్య సంపన్ను రాలై మాచల్దేవియనివేశ్య యొక్క ర్తె గలదు. ఆమె క్రీ 1437 ప్రాంతముల బెజవాడ పాపవినాశన దేవరకు ను, రుద్రపాదములకును, బహుగ్రామములందుండి దనకుం జెల్లివచ్చుచున్నభూముల నెన్నింటినో ధర్మముచేసినది. * ఈవిషయమునుజెప్పు బెజవాడ శిలాశాసనమున నామె నృత్యముచేయుచున్నట్లు విగ్రహచిత్రముగూడఁగలదు. ఆమె భాగ్యసంపన్నురాలు, ప్రఖ్యాతన ర్తకి, విజయవా టీనివాసిని కావున నిట్టియామెను శ్రీనాథకవిసార్వ భౌముఁ డెఱిఁగుండును. మనకథాపాత్రములు మాచ ల్దేవియిల్లుదాఁటి యటకొంతచని యింకొక వేశ్యయింట ముకురదీక్షోత్సవమును జూచిరి. 'ముకురదీక్షావిధానంబు మొదలలేక, వెలపడంతికిఁ గారాదు విటునిఁగవయ'' నట! మదనరేఖయను నావారకన్య కీమంచెనశర్మతండ్రి. ఈతఁడే యాముకురదీక్షను జరపెను. 'శ్రీవర్ధస్వ' మను మంత్రమునుజెప్పి యాబాలిక నాశీర్వదించెను. ద్వజే

---

* దక్షిణహిందూదేశ శాసనసంచయము 4 వాల్యూం 773 నెం. శాసనము చూచునది.

తరుల నాశీర్వదించునప్పుడు నేఁడును "శ్రీవర్ధస్వ" మని యారంభముగల సంస్కృతమంత్రమును బ్రాహ్మణులు పఠింతురు. పై వేశ్యయింటఁ గథాప్రసంగమున మన కథాపాత్రమగు మంచెనశర్మ శ్రీకాకుళాంధ్రనాయకస్వామికి వైశాఖపూర్ణిమనాఁడు జరగు దవనోత్సవమునాఁటి శృంగారవిహారవిశేషములఁ జెప్పినాఁడు. దానిలోని సారాంశములు:— కాకుళేశ్వరస్వామి నాగదేవ భట్టారకునింట కాఁకరపాములో వెలసినాఁడు. పసిఁడికోరను వేఁడిపాలారగించినాఁడు విప్రకన్యను బొందినాఁడు.' (ఇది శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యకథలోనున్నది.) శ్రీకాకుళపుణ్యక్షేత్రము పంద్రెండుక్రోశముల చుట్టుకొలతగలది. అక్కడితిర్నాళ్లలో, నా వెలనాటిదేశపు (ఆదేశమునకు వెలనాడని పేరు.) బాలవితంతువుల దుర్వర్తనముల జుగుప్సావహవర్ణన కొంత. ఆపట్టున శ్రీకాకుళేశ్వరుని యుత్సవమునకువచ్చినగోవాళ్లు 'బెరసి వెన్నెల గాయంగఁ బేరకమ్మపులినతలముల' విహరింతురని కలదు. నేఁడు శ్రీకాకుళక్షేత్రము కృష్ణామహానదివలపలి యొడ్డుననున్నది. పేరకమ్మపులినతలములనఁగా, కృష్ణానదీసైకతప్రదేశములా యని సందేహము తోఁచును. అట్లేని కృష్ణానదికే, పేరకమ్మయని నామాంతరముగా

వలెను. అ క్లెక్కుడను గానరాదు. గణపతిదేవ చక్రవర్తినాఁటిదగు మందరముశిలాశాసనమున (ఈగ్రామము శ్రీకాకుళపుకృష్ణ కింకను ఎగువను బెజవాడకు దిగువను కృష్ణడాపలియొడ్డునఁగలదు.) మందరముగ్రామము యొక్కయు, దానిలంకయొక్కయు హద్దులలో:— "వాయవ్యాం పేరకమ్మనుండి వెల్లిన ఇనుంగాలి కాల్వ తలపాలమేర" అనియు, "మందరానకున్నూ వెలంగపూండికిన్నీ వాయువ్యము పేరకమ్మనుండివచ్చిన పాపేటి తలపడుమటి సీమగాను మందరపులంక" అనియుఁగలదు. ఇందు కృష్ణగూడ సరిహద్దులలో వేఱుగాఁ బేర్కొనఁబడినది. 'పేరకమ్మ' పదము గుండ్లకమ్మవంటిదేమో! అది కృష్ణప్రక్కగాఁ బాఱుచుండిన వేఱొకయేఱు అగునేమో! ఈవిషయమింకను విచారింపవలసియున్నది. * మనకథాపాత్రములు వేళ నాటిలో పాములవాని నాగస్వరపుఁబాట, పాములాట, గడీనిగంతులు, మేషయుద్ధము, కుక్కుటయుద్ధము, చూచిరి. అటపోయి దక్షిణమున 'మధుమావతి' యను వేశ్యయిల్లు గాంచిరి. ఈమధుమావతి మన

---

* శ్రీకాకుళక్షేత్రమునుగూర్చి నేను, 'శ్రీకాకుళశ్రీహరి' శతకపీఠికలో హెచ్చువిషయములు వ్రాసితిని. వానినక్కడ చూడఁదగును.

మంచెనశర్మగారి తండ్రియగు మాధవశర్మకు ననపుం గత్తె. మధుమావతిచెల్లెలగు మదాలస యీమంచెన శర్మమేనమామయగు మీనాలప్పయద్వివేదులకొడుకు శ్రీధరుండు పరిగ్రహించిన ననుపులంజె. అక్కడివింతల వర్ణనము కొంత. అప్పటికి సూర్యుం డస్తమించెను. వేశ వాటిలోజరగు జారధర్మానసప్రశంస గొంత గలదు. ఇట్టిది శ్యామిలకుని పాదతాడితకప్రహసనమునం గూడ నున్నది. పిదప గోధూళిలగ్నమున మనకథాపాత్రము లిద్దురును నార్యవాటికం జేరిరి. ఒక్కతమ్మడిసానియిం ట విడిసిరి. ఆయింటిపూజరివిధవచేతం దనరాకం గామ మంజరికి మంచెనశర్మ యెఱింగించెను. నిండువెన్నెల గా యుచుండంగా శివనమస్కారచ్ఛలమునం బ్రాణనాయ కు నాపునర్భువు డాయంబోయి మ్రొక్కికౌంగిట దక్కి తని సెను. కోమటిబిడ్డండగు టిట్టిభునకుం గామమంజరీ మం చెనశర్మ లాతమ్మడిసానిం దగులుకొల్పిరి. జారజాయా పతులు నిండుంజందురునకు గొజ్జంగిపీట నర్ఘ్యమును పచ్చంగప్పురమున నారతియు నొసంగి మ్రొక్కి స్వస్తి వేడిరి. కథ ముగిసెను.

## కవితావిమర్శము.

శ్రీనాథుం డాంధ్రపద్యముల కబ్బపునిబ్బరపు నడ క నేర్పినాడు. శయ్యాసౌభాగ్య మాతనిరచనలలో

సర్వత్ర యతిమాత్రమై సాగును. నన్నయ, నాచనసోమన తొలుత నిట్టిత్రోవ ద్రొక్కిరి. శ్రీనాథుఁడు దాని ఘంటాపథము గావించెను. అన్నియర్వాతలకంటె నధికముగా శయ్యాసౌభాగ్యమునే శ్రీనాథుఁడు చక్కఁ జూచుకొనును. ఈ క్రిందిపద్యముఁ జదువుఁడు.

శా. ఆకాశాంచలవీథుల న్నిగిడె సంధ్యారాగరేఖావళుల్
ప్రాగ్నన్న్రద్రతి పారిభద్ర పటలీ పాండిత్య వైతండికో
త్సేక స్ఫూర్జిత చండ తాండవ గరిమోద్రేకా రభ ట్యుద్భట
శ్రీకంఠ స్ఫురకంఠ కోమల జటాశ్రేణి న్విడంబించుచున్.

భీమఖండము.

శయ్యబిగింపే కాని యిందర్థంపుసొంపేమున్నది? ఆకాశాంచల వీథులందు సంధ్యారాగరేఖలు సాగినట్లే యీపద్యము ప్రథమచరణమునఁ బదరచన సాగినది. తక్కిన చరణములును దానికిఁ దగినట్లు నెగడినవి. కొన్నిచోట్ల నిట్లున్నను నెన్నోచోట్ల శ్రీనాథుఁడు శ్రవణమాత్రముననే సంతోషముగొల్పఁజాలు గడుసరి నుడికారములను సంస్కృతాంధ్రములలో జతనుపఱిచిసరసార్థముతోఁ జతురరచనల నెఱపెను.

సీ. హాలాహలం బనునల్లనేరేడిపండు
మిసిమింతుఁడును గాక మ్రింగినాఁడు

పెనువ్రేలికొనగోర బిసరుహాసను మోము
కెందమ్మివిఁవోలె గిల్లినాఁడు.

... ... ...

చంద్రఖండములతో సరివచ్చునవచ్చు
విమలదంష్ట్రాప్రగ్రహములవాని.

... ... ...

అవఱవ మఁడు గొజ్జనిచంద్రమల్లెల
చోద్యంపుగుండాలు సొచ్చువారు.

ఇట్టిచోట్ల ముందుముచ్చటగొల్పునది పదచమత్కారము. చక్కనిశయ్యతో నింతవింతపదముల సంతరింపుతో నర్థంపు సొంపునుగూడ ననుగతపఱుచుట శ్రీనాథుని కవనమందే కాననగును. నన్నయాదులగు నాంధ్రకవీశ్వరుల రచనములను సవిమర్శముగాఁ జదువు సరసవిద్వాంసుల కెక్కువగా శ్రీనాథుని పద్యములుమాత్రమే జిహ్వానూఱించును. మఱపునఁబడకుండ మనసున నత్తుకొనియుండును. నాల్కపై నాట్యమాడుచుండును. శ్రీనాథునిశిష్యులయి యాతనిచరణములఁ బట్టుకొన్న తర్వాతి కవులకృతులలోఁగూడఁ గొన్నింట నట్టిరచనలున్నవి. శ్రీనాథునితర్వాతికవులకుఁ బలువురకు శ్రీనాథుని రచనలు మేలుబంతులు. పిల్లలమఱ్ఱి పినవీరన, దగ్గుఁబల్లిదగ్గన, తెనాలిరామకృష్ణుఁడు, రాధామాధవుఁడు,

పింగళిసూరన మొదలగువారు శ్రీనాథరచనలఁ బుడికి పుచ్చుకొనిరి.

మ. హర చూడా హరిణాంక వక్రతయుఁ గాలాంతస్ఫురచ్చండికా
పరుషోద్గాఢ పయోధర స్ఫుటతటీ పర్యంత కాఠిన్యముం
సరసత్వంబును సంభవించె ననఁగా సత్కావ్యముల్ దిక్కులన్
జిరకాలంబు నటించుచుండుఁ గవిరాజీగేహరంగంబులన్.

శ్రీనాథుని డెందము మెచ్చిన కవిత్వసందర్భమిట్టిది. శాస్త్రిసంప్రదాయములు, భాషాసంప్రదాయములు లోఁతుగా నెఱిఁగినఁగాని యెఱుఁగరానిరచన లీతనికృతుల లోఁ దఱచుగానుండును. ఉపలబ్ధములయిన శ్రీనాథకృతులన్నింటికంటెఁ గాశీఖండము పరిణతమయిన కవితాపాకముగలది. ఈ క్రీడాభిరామరచనము దాని కీడుజోడుగానున్నది. శ్రీనాథుఁడు దీనిని భీమఖండ హరవిలాస రచనానంతరము కాశీఖండరచనమునకు వెనుకనోముందో రచియించియుండును. హరవిలాసరచనము భీమఖండరచనముతర్వాత జరగెను.

ఈ గ్రంథమందలి యీక్రిందిపద్యము లతిప్రశస్తమయినవి.

మంచనవింటివో, ఎకసక్కెముగ, కటిభారము, కమఠావతారము, కందుకకేళి, ఈమరియింకనొక్కమరి, పంచారించిన, వ్రాలనినీ,

ఛాటుప్రౌఢి, ముసుఁగు వెట్టిన నేమి, మీనవిలోచనంబులు, కొలుచును జేనవెట్టి, పద్మలోచన, జతిపోయె, అమితోత్సాహము, కప్పురబోగ, ఆముఁగాను, పూపుంబోడులు, పాంథసీమంతిని, క్షమామహాదేవి, హాహాన్నపాల, పారిజాతపుఁబూవు, హా కుమారస్వామి, మలయజ గంధి, కంగటి కాలు, బంగారుతలుపులు, కలశపాథోరాశి — ఇత్యాదులు.

వ్రాలిననీచన్నులతో, వ్రాలెడుజక్కవలు సరియె, వలలం బెట్టం
జాలెడినీకన్నులతో బాలికి సదృశము లెవలఁబడు మత్స్యంబుల్

పూతాక్కరిపవనంబు పూఁదెంచుపుక్కిళ్లు
ముసిఁడిపండులతోడ ముద్దుగురియ
జాణవిప్రుండు సిగ్గుదాల్చెఁ జందమామ
కొండినాలికయగునొక్క (మొగలి) కొమరిరేకు
ముంజెపదనైన శంబరభంజనుగేహములు
జవరాలిఁ బొడగన్నసన్న్యాసి సైనేయుఁ
గులసిలేఁజిగురాకుఁదూపు మరుఁడు
పారిజాతపుఁబువ్వు నాఁ బరఁగుఁజూపు
తామ్రచూడంపుఁజూడాపథంపుజొత్తు
దస్పభరమున బ్రహ్మరంధ్రంబు నవయ
జించి వెడలిన క్రోధాగ్నిశిఖయుఁబోలె.

బంగారుతలుపులు పాయంగ ధట్టించి లావణ్యవిస్తమేలావ్యాయించె.

ఇత్యాదిరచనలసౌభాగ్యము సహృదయైకవేద్యమే. "పేర్చిననందడి," నిత్యాదిపద్యము జుగుప్సగల్గించుచున్నది. శ్రీనాథుఁ డిట్టిచాటుపద్యములఁ జాలఁ

జెప్పినాఁడు. ఇందలి యాతని "యుప్పరమెత్తుట"ను, శ్రీ కృష్ణరాయాములుగూడఁ గూర్చుకొనిరి.

## అసాధారణప్రయోగములు.

శ్రీకృష్ణదేవరాయాముక్తిగ్రంథమును బహువారములు పారాయణము చేసి యిందలి మేలిపలుకుబళ్లను తమగ్రంథములలో సమకూర్చుకొన్నారు. శబ్దరత్నాకరకారుల కీగ్రంథము దొరకలేదు గాన యిందలియసాధారణప్రయోగములను వారు సేకరింపఁజాలరయిరి. ఇందలి యట్టి యసాధారణప్రయోగములలోఁ గొన్నింటిని, వాని యితరకవ్యనుకరణములను, అర్థములను నిక్కడ చూపుదును.

గీ. జనని సంస్కృతంబు సకలభాషలకును
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స పుట-13

శ్రీకృష్ణరాయలవా రాముక్తమాల్యదలో దీనినే

ఎల్లనృపులు గొలువ నెఱుఁగవే బాసాడి
"దేశభాషలందుఁ దెలుఁగులెస్స." పుట-14

అని యుదాహరించుకొనిరి. గొజ్జంగిపూనీరు=పన్నీరు. జలపోసనము=మొలాము, నీరూఁదుట. జటిగొన్న=సరిగచుట్టిన,జరిగొన్న,సరిగొన్న, చరిగొన్న, జరిగొన్న,రూపములలో నేదిసరియో: అర్థమింకేమో అస్పష్టము.

జటివోని (గోని?) గడితెంపుఁ జిలుకచౌకంబులతో గఁబుట్టము' 44 పుటలో ప్రయోగాంతరము. శివరాత్రి మాహాత్మ్యములలోఁగూడ నిదిగలదు. పుట 15 అక్కలఁ జేయు = ముడుచుకొనఁ జేయు. ఇసుచంబడు = కుదియఁబడు. గుమ్మడిమాట = గుమ్మడిపండునాకృతిని గట్టినమాట. సుగ్గడితవు = సుఘట్టితము (వస్త్రము). తోఁపురెంటము = తోఁపువన్నెగల జమిలినూలిదుప్పటి. తట్టుపున్గు = సిద్ధమైనపునుఁగు పు 17 కోటఁడు = గుడ్లగూబ. మూఁగిలి మూఁగిలి = ఆఁచిసూఁచి. పూఁగొమ్మ = పూఁగొమ్మ. వలతీరు = కుడిపైపుగతి, ధర్మదార = యుద్ధాంతజ్ఞాపకముగా నూఁదుబాకా. దీనినూఁదినపిదప నిఁక యుద్ధము సేయరాదు. రెండుపక్షములును వైరమును వీడి ధర్మముగా వర్తిల్లవలెను. సంధిజరగిననో, ఏదేనొకపక్షము గెల్చిననో, ఉభయపక్షములకు విశ్రాంతివలసిననో దీని నూఁదుదురు.

"విఱిగిపాఱఁదొడఁగె వీరపనేఁడు
జయలక్ష్మిసేకొని స్వామివారపుడు
దయమీఱఁగా ధర్మదార పట్టించి
బంగారుబొమ్మను పాండ్యభూనాథుఁ
డింగితవేదియై యిచ్చిన మెచ్చి
తంజాపురము సేరి-" రఘునాథాభ్యుదయము.

"మేటిదుసేవాళ్ల మెఱయు వజీర్ల

ఘోటకమత్తేభకోటులఁ జనిమి
హేలఁ బైపైఁ జొచ్చి వెల్లిశాత్రవులఁ
ద్రోలి పెన్గొండకుఁ ద్రోవలనూఁకి
...అని వేఁడుకొనిన దయాదృష్టిఁ జూచి
తనయుపెద్దల ధర్మదారిఁ బట్టించి
సమరంబు సాలించి చయ్యన మరలి"

సౌగంధికాపహరణము కృత్యవతరణిక.

ఆముక్తమాల్యదలోఁగూడ నీపదము గలదు. చూ 5 ఆశ్వాసము 150 పద్యము. కాని యం దీపదము నీయర్థముననే కవి ప్రయోగించెనని చెప్ప శక్యముగాకున్నది. ఆపద్యము నర్థమును భావమును స్పష్టముగా లేవు. ధార, దార, పదములు వాద్యవాచకములుగా శాసనములందును గ్రంథములందును ప్రయోగింపఁబడినవి. చేఁబ్రోలి శాసనము, బసవపురాణము, చూడఁదగును. మఱియు,

"భేరిడమామీలు పిల్లఁగ్రోవులును
దారలుగిడిగిళ్లు తమ్మటధ్వనులు
నఫిరీలు రుంజలు నడవాద్యములును
విపరీతముగ మ్రోసె వినువీథినిండ." పల్నాటివీరచరిత్ర.

పు. 20, సొబగుపీఁడు = ఋతువగు. పు 21, పచరించు = ప్రకటించు, వెల్లడిసేయు. దిస్సవాఱు = దిస్సు(స్థిత

ధ్వన్యనుకరణము) మను. తీగనవ్వు=సాగిననవ్వు. ఈసీస పద్యమును రాధామాధవకవి యనుకరించెను.

సీ. కన్నులార్పుచుఁ గొన్నిసన్నలు గావించుఁ
దీగనవ్వులు నవ్వు దిమ్మరాలి
పయ్యెద దిగజార్చి పాలిండ్లు పచరించు
నటిత పేరులు చక్క నలవరించు
గాజులచప్పుళ్లు గలుగల్లు మనఁజేయుఁ
గొనగోళ్ల నందంద కురులు దీటు
నీలరాగము నెఱయించు నించుకజాఱఁ
దగవుమాటల జాడ తనముగాను,

రాధామాధవము 5 ఆశ్వాసము.

పు 23, వల్లవము=కొక్కుపుజాలె, పు 24, పటితాళించు=బెళుకులార్చు, మైలసంత=ఊరివెలుపలనుండు నిమ్నజాతులసంత, సుసరభేత్తు=సులువుగా రోమములు తొలఁగఁజేయునది. పు 25, సజ్జికపుంజాయ=కనుగంటని వన్నె? ఈపదముసర్థ మస్పష్టము. 'సజ్జికము' అని యిక్కడిరూపము 'సజ్జకము' అని కొన్నిచోట్లఁగలదు. జపగొప్పంలోను నచ్చుపుసజ్జకములైనవిరవాములకు'' ఉత్తరహరి. ఈ రెండు వేఱుపదములేమో విచారణీయము. తొలుసమర్తము=ప్రథమఋతువు, 'సమర్త' 'సమరత' రూపాంతరములు-'సమర్తయ' రూపమిది(క్రొ

త్తది. 'సమర్తి అకాలంపు' అనిఛేదము సరిగాదు. పు 26 కుసుమ=కుసుంభావర్ణము. పు 27 పంచారించు=కుదురు నిండి నెలవుకొను, ణిసిధాత్వర్థము=ముద్దు, డిచ్చరించు=ఉబికివచ్చు, పు 31, జంగాళము=జంఘాలము. పెచ్చుపొడుగుకలిగినది. మొరవంకకడియము=చేలవంపు (అందెవలె) గలకడియము? పు 32. తిరుపుటెద్దు=గానుగచుట్టుం దిరుగునెద్దు. పు 33, గానులది=తెలికిది. మోహరివాడ=సైనికులవాడ? 34 గోరంటయెత్తులు=గోరంటాకునెత్తిన గలవి. పు 35 గనపపరిఖ, వ్రాతప్రతిలో 'కనపపరిఖ' కలదు. గొప్పపరిఖ అర్థము గావచ్చును. వంకదార=పెద్దగవనికి ముందుండు మలుపుద్వారము. పు 36 అక్కలవాడ=వంటలక్కలవాడ, పూటకూళ్లమ్మలవాడ, ఈపద మిందు ఆ 63,87, పుటలలోంగూడంగలదు. ఆముక్తమాల్యదలోంగూడ నీపదమీయర్థముననే ప్రయుక్త మయ్యెను. 'అక్కవాడల నరకూళ్లుమెక్కి' 7 ఆశ్వాసము. కాని యీగ్రంథమునసే 87 పుటలో 'అక్కలవాడలోని వెలయాండ్రకు' అని యుండుటచే నీపదమునకు వేశవాటి యనికూడ నర్థమేమో యని సందేహము తోంచును. కాని యట్లు గాదనకొంటను. పూటకూళ్లయిళ్లవాడకు దగ్గఱగా వేశ

వాటిగాని, వేశ్యలయిండ్లుగాని యుండుట నేఁడునుగలదు. అట్లే పూఁటకూళ్లమ్మలవాడలో వసించు వేశ్య లని పై పద్యచరణమున కర్థము గావచ్చును. లేక 'మేదరకరణ వేశ్య, కర్ణాటవేశ్య'యని యింతకుఁబూర్వము ప్రయోగించినట్లుగా నీకవి పూఁటకూళ్లమ్మలవాడలో వ్యభిచార వృత్తితోనుండుపూఁటకూళ్లపొలఁతులనయినఁ జెప్పఁగాని యుండవచ్చును. పు 40, త్రిక్కొటి=త్రికాష్ఠి, తిగటును, ముక్కోణము? పు 41, గవడపేరు=పెద్దహారము? గొప్ప రుద్రాక్షలపూలకు గవడరుద్రాక్షలమాల యని, గొప్ప రుద్రాక్షలకు, గవడకాయలని నేఁడు వ్యవహారమున్నది. 'గవుడ'యని శ-ర. 'కానకకన్న' ఈపలుకుబడి శ్రీనాథోపజ్ఞమేయేమో! కేయూరబాహుచరిత్రమున మంచెన "చారుతరమూర్తి మండూకచక్రవర్తి" యనఁగా శ్రీనాథుఁడిందు "చారుతరకీర్తి బవనీలచక్రవర్తి" అనెను. ఇట్టిసంవిధానమున నేఁడు నుకరించిరి "సకలగృహవర్తి మూషకచక్రవర్తి" "సకలగృహవర్తి మార్జాలచక్రవర్తి" ఇత్యాదివిధములు ప్రాచీనులేకాక శ్రీజార్జి చక్రవర్తి పట్టాభిషేకపద్యరచయితలలో నొకరు "సకలగృహవర్తి మార్జాలచక్రవర్తి" యనికూడ దీనిననుకరించిరి. పు 44, ఓలగందము=ఈపద్యమును

శ్రీనాథుఁడు పలుచోట్ల ప్రయోగించెను. 'చిఱుబంతిపసుపాడి' యనియుఁగల యాతని ప్రయోగాంతరమునుబట్టి యీపదమునకు స్నానసమయమునఁ బూసికొనెడు 'పసుపుప్రూఁత' యర్థమగు ననుకొందును. సివమెత్తినవారికి స్నానానంతరముగూడ నాపసుపును మొగమునఁ బూయుదురు. కాన యిక్కడ నాయర్థము సరిపడును. 'చిఱుతచౌకంబులతోఁగట్టుఁబుట్టము' పాండురంగసుకవి దీనిని గైకొన్నాఁడు. "కట్టిరి చిఱుతచౌకముల క్రొంబుట్టముల్" దీనికిసరిగా సర్థముతోఁప లేదు. పు 45, ఎడపడదప=అప్పుడప్పుడు, ఈపలుకుబడిని శ్రీనాథుఁడు కాశీఖండమునఁగూడఁ బ్రయోగించెను. ఎడపగడప తమాభవుండెచట నుండుఁగానరాఁ డని గృహభర్త కాంతనడుగ 3 ఆశ్వాసము. జీవగఱ్ఱ=వీణతంతులకు కంబళిపీఁచుచుట్టి యాన్చియుంచెడు పీఁటవంటికొయ్య, లేక శ్రుతిని హెచ్చుతగ్గులు చేయుటకుఁ దీగలనుజుట్టి తుదిపట్టున గ్రుచ్చియుంచిన చెవివంటి బిరడా. 46, ఉరుమ=వాద్యభేదము, పిల్లదురులు=ధ్వనివిశేషము. 48 చంద్రమల్లెలు=చంద్రనిప్పులు, కరవాఁడి = చేసానపట్టినది, హొన్నాళము=బంగరు పిడిగలది? నెట్టికసీల=అడ్డిగసీల, కంఠాభరణము మరసీల. "అడ్డిగసీలంత ఉన్న

దో లేదో ఎంతమూటున్నదో మూను ఆపిల్ల'' ఇత్యా
దివ్యవహారము కృష్ణామండలమున నేఁడును గలదు.
ఈపదము ఆముక్తమాల్యద, ప్రభావతీప్రద్యుమ్నము
మొదలగు గ్రంథములందును బ్రయుక్తమయ్యెను. శబ్ద
రత్నాకరకారులు, ఆముక్తమాల్యదలోని ''నట్టనడు
ల్లలచ్చియల నీలయు భూసతి యుండ నీకు నినట్టిక
సీలపై మనసు నిల్చుటకే మనవచ్చు'' 7 ఆశ్వాస
పద్యము నుదాహరించి యీపదమును 'నైష్ఠికశిల'
పదవువికృతినిగా భావించి సదాచారపరతంత్రయని యు
ర్థము వ్రాసిరి. కాని యీప్రయోగమునకుఁగూడ 'చిట్టి
బొట్టికాయ' యనియే యర్థముయుక్తము. ''అరయనట్టి
కసీల లంటె లయ్యెడు బింకమున బ్రహ్మశిఖముట్టు ప్రోడ
లార!'' అని ప్రభావతీప్రద్యుమ్నప్రయోగము. పు 52
'రెండెనిముదుల్' 'ఎనిమిదుల్' అనియో 'ఎనిముదుల్'
అనియో కవిప్రయోగము. 'రెండుతో మిన్నుములు' అని
కాశీఖండప్రయోగముగలదు. ఇక్కడఁగూడ 'రెండెని
మిదుల్' కావచ్చును. అట్లైని చిన్నయసూరిగారి సూ
త్రమునకు వార్తికము చేర్పవలసివచ్చును. పెదె, తేఁడు=
పెదకు, బాఁడు=బ్రాహ్మణుఁడు, దీనినిగూర్చి నేను ప్ర
కటించిన లక్ష్మీపుర శాసనమునఁ గొంతపరిశీలనముగలదు.

పు 54 తాలఁబోయు=తాలింపువెట్టు, కఁటుబోడ.

బటివోవు=హద్దుమీఱు, పు 61 మయ్యెరఁ=వెంద్రుకతో?, ఇది శ్మశ్రుశబ్దవికృతిగావచ్చును, పు 62 అడియాలము=గుర్తు, అడి=పాదము, ఆలము=పల్లము, అడుగుపెట్టినచోటఁ బల్లముగ నేర్పడిన పాదచిహ్నము, ఇదివ్యుత్పత్త్యర్థము.-ఈపదమవమునఁగలదు. పు 65, పుల్లసిలు=కంపు, పు 66 లేఁబడు=లేఁతపడు. కోడె విధవల్=పడుచువిధవలు. పు 74 తస్సి=డస్సి. తట్టు వాఱు=చిదుకఁబడు. పు 75, మేంఠరాజు=గొఱ్ఱెతేఁడు. పు 76, నారికేళబకజాతీయంబులు=నారికేళ బకములను కొంగలనుబోలినవి, కోడిపుంజులు. కొబ్బరిచెట్లపై వ్రాలు బకములకు నారికేళబకములని పేరుండఁబోలును. తజ్జాతీయములగుకోళ్ల కాపేరుండఁబోలును. కేయూరబాహుచరిత్ర 3 ఆశ్వా. నారికేళబకమను కొక్కెరకథ గలదు.

క. కలిమిఁ దరముగాని వ్యయం
బులు పేరిమ్ములకుఁ జేసి పొలియరె దుర్బ
ద్ధులు నారికేళబక మను
పులుఁగు దుర్వార్యమహిమఁ బొలిసినభంగిన్.

అని తదాది.

పు 80 అహిం పెట్టు = తాకట్టుపెట్టు. పు 81, ఈఁగకును బోఁక పెట్టినయిట్టిభంగి = ..? 82 గుడిలోనుండియు గుడిదాలను దీసె వీఁడు" ఈనానుడి పాండురంగమాహాత్మ్యమునఁ గూడఁగలదు. పు 84 విసిముడి = భాగ్యము, లాఁతు = అధికము. ఈపద మాముక్తమాల్యదలోఁగూడఁ గలదు. ఘటశాసిపుంగవుండు = శాస్త్రివర్యుఁడు, ఈపద మాముక్తమాల్యదలోఁగూడఁగలదు. "ఘటశాసుల శ్రోతులఁ దప్పపట్టుదురు" 7 అశ్వాసము "కొమ్మనఘటశాసి కొంపయుఁ గమలె బమ్మన భట్లిల్లు భగ్గనఁగాలె 7 అశ్వాసము ఇది నేఁటి 'శాస్త్రి' అవధాని, బిరుదముల వంటిదిగాఁ బెక్కు శాసనములందును గలదు. పు 86,

గీ. మాఘమాసంబు పులివలె మలయుచుండఁ
బచ్చడం బమ్ముకొన్నాఁడు పణములకును
ముద్రితచన్నులు సొగసేనిముర్మురములు
చలికి నోర్జనోయ వెలుఁదు హైకపండు."

ఈపద్యము సాతవాహన సప్తశతి 3 వశతకము 39 వ గాథకుఁ దెలుఁగు

గా. విక్కిణఇ మాహమాస
మ్మి పామరో పాఇడిం వ ఇల్లేణ
ణిద్ధూమముమ్ముర గ్గి అ
సామలీయథణో పడిచ్ఛన్తో.

శ్రీకంఠే మేఘవర్ణే
హేమః ప్రావరణం బలీవర్దేన
నిర్ధూమమత్యగ్నిభా
శ్యామలాయాః స్తనౌ పశ్యన్.

తన తెనుఁగుసప్తశతినుండి యెత్తి యీపద్యమును శ్రీనాథుఁ డింటఁ గూర్చుకొన్నాఁడు. పచ్చడం బమ్ముకొన్నాఁడు పసరమునకు అను పాఠమేని మూలమునకు సరిపోవును. పైపద్యమందలి "పొగలేనిముర్మురము"లను పాండురంగసుకవి పరిగ్రహించినాఁడు. "పొగలేనిముర్మురంబులు మగువలపాలిండ్లు భోగమహనీయులకున్ 4 ఆశ్వా. పాండు. ఒఱగోయు=ఒఱనుండి కత్తిసిలాగు, అనఁగా ప్రతిఘటించు; పు 89, సోణము=నాసాస్థి, సోణము రూపాంతరము, 'సోడంబుతో ముక్కుమ్రోడుగాఁగోసి' బసవపురాణము, సోణాలంట ఘోణాచ్ఛిదన్ ఆముక్తమాల్యద, పు 97 దొరసెము?=పూర్వోత్తరవత్సరము. పు 08, బడిసిపైచు=దిగఁదుడిచిపైచు, హరకేచ్ఛ "అటునది దోరసముద్రము। నిటునది యోర్గల్లు కడఁదిని నుకొండ మహాపుటభేదనము-" అని ప్రథమ ముద్రణ పాఠము. దీనికర్థములేదు. శిథిలశిథిలమైయున్న మూలమును బరిశీలింపఁగా నేను ప్రకటించిన మంచిపాఠము

గా నవచ్చెను. 'కడిఁది నినుకొండ' యని, శ్రీనాథుఁడు ప్రయోగింపఁడు. ఆగ్రామము పేరు వినుకొండ కాని, యినుకొండ కాదు. ఈగ్రంథమునందే యన్యత్ర 'శ్రుత పర్వతపర్గ' మని వినుకొండ పేర్కొనఁబడెను. కనీ సంస్కారము చేయుట తప్పని యొకరు భారతిలో నాక్షే పించిరి. విజ్ఞతి లిట్లు వెలయుచున్నవి!

ముగింపు.

బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, తిన్నఁగా మాబోంట్లు కన్నులు తెఱవకపూర్వము అనఁగా నిప్ప టి కిర్వదేండ్లకుముందు అతిప్రశస్తములయిన యాంధ్ర గ్రంథముల ననేకముల గుర్తించిరి. అంత కింకనుం బూ ర్వమే శ్రీవీరేశలింగముపంతులుగారికిఁగవులచరిత్ర ప్రథ మరచనమునను, ప్రాచీనగ్రంథప్రకటనమునను, కడుంగ డుఁదోడుపడిరి. వారుగుర్తించిన ప్రకటించిన యాంధ్ర గ్రంథములలోఁ గుమారసంభవము, నీతిసారముక్తావళి, క్రీడాభిరామము,ననునవిరత్నత్రయము.త్రిపురాంతకోదా హరణము, శ్రీరంగమాహాత్మ్యము, మొదలగునవియు ను త్తమగ్రంథములు. సంస్కృతమునను వారు చాలవిలువ గలగ్రంథముల వెల్లడించిరి,వెల్లడించుచున్నారు. సంస్కృ

తాంధ్రభాషాభిమానులు వారియెడఁ జాలఁ గృతజ్ఞులు గావలెను. వారియనుజ్ఞగొనియే నేనీగ్రంథమును సంస్కరించి యుపోద్ఘాతము వ్రాసి యచ్చున కిచ్చితిని

తంజావూరికిఁబోయి యక్కడ తాటాకుఁబ్రతిలోని పాఠభేదములను ఇంకను నేవేవో నాకుఁదోఁచిన విశేషములను సేకరించి వ్రాసిపెట్టుకొన్న దీనిప్రథమముద్రణ నొకప్పుడు నేను బెజవాడ కరిగి యపుఁబ్రతిక్కడి రామమోహనగ్రంథాలయమున గోలుపోయితిని. నే నక్కడనుండఁగా దాని ప్రశంస మిత్రగోష్ఠిలో వచ్చెను. దానిని వారి కప్పుడు చూపితిని. ఆ తెలివిడిచే నెవ్వరో ప్రబుద్ధులు దాని నపహరించిరి. ఎందఱతోనో చెప్పితిని. ఎంతో తంటాలుపడితిని గాని నాకది మరల దొరకలేదు. ఈపీఠికాంత్యభాగము ముద్రితమగుచుండఁగా దానినాఁటిపోకడతీరు గొంత నేఁటికిఁ దెలియవచ్చినది. ఏమిలాభము! నేనందుకై మరలఁ దొందరపడి యప్పుడే తంజాపూరి కరిగి తునాతునకలై యున్నమాతృక నట్టట్టో పొందించుకొని, లుప్తభాగములను, సాధుపాఠములను సేకరించుకొని వచ్చితిని. ఈసారి మరల నెవ్వఁడేని యీప్రతి నెత్తుకొనిపోయెనా యిఁక దురద్ధమే క్రీడాభిరామము! ప్రత్యంతర మిఁక

లేదు! సాధుపాఠసంపాదన మిఁక శక్యముగాదు! దేశ చరిత్ర, సంఘచరిత్ర, భాషాచరిత్రాదులను బరిశీలించు వారికి బహూపకారకమయినది, శ్రీనాథరచితమయినది, ప్రశస్తరచనముగలది, యన్న యభిమానముచేతనే దీని నిప్పుడిట్లు సంస్కరించి మరలఁ బ్రకటించుట. అంతేకాని దీనిలోని రోఁతవిషయములమీఁది ప్రీతిచేతఁ గాదు. పామరుల కంటకుండఁ బండితులకే విక్రయింతు మని ప్రకటకులు బాసచేసిరి గావునను గుప్తపఱుచుట వ్యాప్తివధిక పఱుచును గావునను, యథావస్థితముగా ముద్రించుటే మంచి దని పలువురు ప్రాజ్ఞులభిప్రాయపడిరి గావునను, దీనిని వికారపఱుపక యున్న దున్నట్లుముద్రించితిని. ఈపీఠికలోఁగూడఁ దుచ్ఛములయినను గొన్ని శ్రీనాథరచనములను, దచ్చరిత్ర ప్రయోజనమునుబట్టి, కవితాచమత్కృతిమీఁది యాదరమునుబట్టి, చేర్చితిని. శ్రీనాథకవిసార్వభౌమునిరచన లేవియుఁ జెడిపోకుండ నిలకొనియుండుఁగాక యనియే నాకోరిక. ఆకవి యంత యభ్యర్హితుఁడు. ప్రఖ్యాతాంధ్రవిద్వాంసులతోఁ బలువురతో యోజించి యీగ్రంథమిట్లు ముద్రితమగుట యెంతయు నావశ్యకమేయని నిశ్చయించితిని. విద్యావైదుష్య విభవాధికులగు నాంధ్రమహాశయులు గొందఱీ గ్రంథప్రకటన

మునుగూర్చి యొసఁగిన సదభిప్రాయముల నిందు జతకూర్చుచున్నాను. పామరులకుఁగాక ప్రమాణపత్ర మొసఁగిన పండితులకే విక్రయించుటకుఁ బట్టుకలతోఁ గట్టుదిట్టములతో వర్తింతురుగా కని ప్రకటకులను, పామరులకంటఁబడకుండ, నెక్కడఁగాని దీనిమూలమునఁ జెడుగు గలుగకుండ భద్రపఱిచియుంచుకొందురుగా కని దీనిని గొను ప్రాజ్ఞులను హెచ్చరించుచున్నాఁడను. ఏమాటేండ్లనుండి జీవముతోనున్న యీగ్రంథమిఁక నంతరింపదు. ప్రాజ్ఞలోకమున కీగ్రంథము పరితోషము గూర్పఁగలదనియే నావిశ్వాసము.

విభవ
శ్రీకృష్ణజయంతి
7-9-28

విద్వద్విధేయుడు
వేటూరి-ప్రభాకరశాస్త్రి.

శ్రీః

# క్రీడాభిరామము

## కృత్యవతరణిక

గణనకెక్కిన దశరూపకములయందు
వివిధరసభావభావన వీథి లెస్స
యేకవీంద్రుడు రచియించె నీప్రబంధ
మనుచు మీ రానతిచ్చెద రైన వినుఁడు.

## కృతిపతివంశవర్ణన

సీ. అఖిలప్రపంచంబు నన్యథాకల్పించెఁ
బటురోషరేఖ సాఫల్య మొందఁ
ద్రైశంకవంబైన తారకామండలం
బాకాశమార్గంబునందు నిలిపె
మాలినీతీరనిర్మలసైకతములలో
మేనకాప్సరసతో మేలమాడె
నామ్నాయమాత గాయత్రీమహాదేవిఁ
బ్రణుతించి బ్రహ్మర్షిపదము గాంచె
నెవ్వఁ డాతండు సామాన్యఋషియె తలఁపఁ
దాటకాకాళరాత్రికి దాశరథికిఁ

గాలకంధరకోదండఖండనునకుఁ
గార్ముకాచార్యవర్యుండు గాధిసుతుఁడు.

స. ఆవిశ్వామిత్రుగోత్రం బనఁ జలనిధి యా
శ్లోకముం బొందుచుండన్
భూవిఖ్యాతప్రభావాభ్యుదయుఁ డు
దయముం బొందె *నాచంద్రకీర్తుల్.
ద్యావాపృథ్వ్యంతరాళాంతరముల
నతిని స్తంద్రచంద్రాతపశ్రీ
ధావళ్యస్ఫూర్తి లక్ష్మీతరళతరకళా
ధాళధళ్యంబు సూపన్.

శా. ఆమంత్రీశ్వరుకూర్మినందనుఁడు చం
ద్రామాత్యుఁ డంభోజభూ
భామారత్నపయోధరద్వయతట
ప్రాలంబనైపథ్యము
క్షామాణిక్యనిభాభిరూప్యపదవా
క్యప్రౌఢసాహిత్యవి
ద్యామాహాత్మ్యవిలాససమ్ముదితవి
ద్వన్మానసుం డిద్ధరన్.

---

* "మంచన్న" అని యుండునేమో.

శా. కర్ణాటక్షితినాథుఁ డైన పెదబు
క్కక్ష్మాపదేవేంద్రు న
ఘృణ్ణామాత్యుని దానఖేచరుని జం
ద్రాధీశు బంధుప్రియుఁ
వర్ణించుఁ గవికోటి శంకరజటా
వాటీతటాంతర్నదత్
స్వర్ణద్యంబుతరంగరింగణలస
త్సాహిత్యసాహిత్యుఁడై.

క. ఆచంద్రమంత్రిమణికిని
బోచాంబారత్నమునకుఁ బుట్టెను బుధర
క్షాచణుఁడు మంచనార్యుఁడు
వాచస్పతిసదృశబుద్ధివైభవుఁ డగుచున్.

సీ. మంచనార్యునిప్పమకును సుపుత్రులు
నలువు రెన్న సింగనయును దిప్ప
నయును మల్లనయును నయనీతిసత్కళా
న్వితుఁడు చెన్నమంత్రివిభుఁడు ననఁగ.

సీ. సింగనామాత్యసుతుఁడు సుస్థిరగుణుండు
మానినీమన్మథుఁడు చంద్రమంత్రివరుఁడు
వెలసె వైభవముల దేవవిభుని బోలి
సకలబుధతతి యెల్లను సంస్తుతింప.

క. మిరుతూరివిట్ఠమంత్రీ
శ్వరుతనయ వరించె మల్లసచివాగ్రణి శం
కరుఁ డద్రిరాజనందనఁ
బరిణయ మగుభంగి నధికభాగ్యోన్నతుఁడై.

ఉ. మల్లనమంత్రికిం ద్రిపుర
మాతరళాక్షికిఁ గాంతిరోహిణీ
వల్లభు లాత్మసంభవులు
వల్లభలింగనతిప్పనకూమా
వల్లభమంత్రిశేఖరులు
వారవధూజనపుష్పభల్లులు
త్ఫుల్లయశోవిభాసితులు
పుణ్యులు సింగనక్ష్మారవేంద్రులున్.

వ. అందు,

సీ. తారకామందారతారాచలంబుల
తోరాయునెవ్వానిచారుకీర్తి
భావసంభవభద్రదేవేంద్రసూనుల
మఱపించునెవ్వానిమహితమూర్తి
జీమూతవాహన శిబి సూర్యతనయుల
ధట్టించు నెవ్వాని దానశక్తి
భార్గవగార్గ్యగీష్పతిమతిప్రౌఢిమ
నిరసించు నెవ్వాని నిశితబుద్ధి

యతఁడు రిపురాజరాజ్యసప్తాంగహరణ
కరణపరిణతయుక్తిప్రకాశమానుఁ
డతులితాచారవిజితగంగాత్మజుండు
మర్త్యమాత్రుండె వల్లభామాత్యవరుఁడు.

సీ. వాచాలసురధునీ వీచికాగంభీర
వాచావిలాసుఁడు భైచమంత్రి
పల్లవోష్ఠీమానసోల్లాసకృతిపుష్ప
భల్లావతారుండు మల్లవిభుఁడు
పన్నగాలంకారపన్నీరజధ్యాన
సన్నతాత్ముఁడు పోచన్నశౌరి
ప్రత్యగ్రసహజసాహిత్యవిద్యాకళా
న్వత్యుండు తిప్పనామాత్యఘనుఁడు

నందనులు చంద్ర మందార కుంద కుముద
గంధకీ గంధసార సౌగంధ్యబంధు
బంధురోదారకీర్తి సౌభాగ్యనిధికి
మల్లికార్జున * మంత్రికి వల్లభునకు.

మ. కనకాద్రిప్రతిమానధైర్యనిధి లిం
గడ్మాపమంత్రీంద్రుతో

---

* నుసుతునకు' అని యుండవచ్చును.

ననతారాతినృపాలమంత్రిజనతా
హంకారతారాహిమా
ర్కానిలో రూపరతీంద్రులో హరిహర
క్షోణీంద్రసామ్రాజ్యవ
ర్ధనులో సాటి సమాన మీఁడు గలరా
రాజన్యసైన్యాధిపుల్.

గీ. తిప్పమంత్రి జగదుదీర్ణవితీర్ణుఁ డు
ద్వాహమయ్యె నధికవైభవమున
హరితగోత్రజలధిహరిణాంకుఁడగు తిప్ప
నార్యతనయఁ బెద్దమాంబ నెలమి.

స్ర. అమల్లామాత్యవర్యుం * డయుగనయనపూ
జానుసంధానసంధా
సామగ్రీపుండరీకేక్షణుఁడు వెలసె నై
శ్వర్యసంపత్సమృద్ధిన్
సీమాదంతావళాభ్యుచ్ఛ్రితకరటతట
క్షేత్రనిర్యన్మదాంభస్
స్తోమవ్యాలోలభృంగస్తుతవిమలతర
స్ఫూర్తిసత్కీర్తిలక్ష్మిన్.

* 'మాత్యపుత్రుండయుగ' అని యుండునేమో!

సీ. సత్యవ్రతాచారసత్కీర్తిగరిమలఁ
జంద్రుతోడను హరిశ్చంద్రుతోడ
నభిమానవిస్ఫూర్తి నైశ్వర్యమహిమల
రారాజుతోడ రైరాజుతోడ
సౌభాగ్యవైభవజ్ఞానసంపన్నత
మారుతోడ సనత్కుమారుతోడ
లాలిత్యనిరుపమశ్లాఘావిభూతుల
భద్రుతోడను రామభద్రుతోడ
సాటియనదగు ధారుణీపాలసభల
వీరహరిహరరాయపృథ్వీకళత్ర
రత్నభండారసాధికారప్రగల్భు
మల్లికార్జునుత్రిపురారి మంత్రివరుని.

మ. కపటాచారవిరోధిరాజసచివ
గ్రావోగ్రదంభోళికిఁ
నృపనీతివ్యవహారకార్యఘటనా
నిర్ధారణాశాలికిఁ
దపనీయాచలరాజధైర్యనిధికిం
ధర్మైకపాథోధికిం
త్రిపురారాతిమహాప్రధానునకు నే
రీ యుద్దు లిద్ధారుణిఁ.

మ. అటవీసూకర మేల యేల ఫణి యే
లా కొండ లేలాది శా
తట వేదండము లేల కూటకమఠా
ధ్యక్షుండు సప్తాబ్ధిసం
ఘటనాలంకృతమధ్యమైన నిఖిల
క్ష్మాచక్రవాళంబు నె
క్కటి దాల్పం దిపురారివల్లభుభుజా
కాండద్వయం బుండఁగన్.

ఉ. గంధవతీప్రతీరపుర
ఘస్మరపాకబిసప్రసూనపు
ష్పంధయచక్రవర్తి శ్రుత
పర్వతదుర్గమహాప్రధానరా
డ్గంధగజంబు తిప్పన య
ఖండిత ధీనిధి గాంచెఁ బుత్త్రులన్
బాంధవకల్పవృక్షముల
పైచన* మల్లనతిప్పమంత్రులన్.

వ. అందు,

కృతికర్త ప్రశంస

సీ. మూఁడు గ్రామగ్రాసములతోడఁ గూడంగ
మోపూరు పాలించె ముల్కినాట

* 'వల్లభ' అని యుండవలెను.

## కృతికర్తృప్రశంస

నాశ్వలాయనశాఖయందు ఋగ్వేదంబు
కరతలామలకంబుగాఁ బఠించెఁ
బ్రత్యక్ష మొనరించి భైరవస్వామిచే
సిద్ధసారస్వతశ్రీ వరించెఁ
గామకాయనసవిశ్వామిత్రగోత్రంబు
వంశగోత్రంబుగా వార్తకెక్కె
నెవ్వఁ డాత్రిపురాంతకాధీశ్వరునకు
రాయ నవరత్నభండార రక్షకునకుఁ
బ్రియతనూజుండు చందమాంబికకు సుతుఁడు
మనుజమాత్రుండె వల్లభామాత్యవరుఁడు.

క. అహరవధిసమయనృత్య
త్తుహినాంశుధరప్రచారధూతాభ్రధునీ
లహరీభ్రమఘుమఘుమముల
వహిఁ దిప్పయవల్లభన్న వాగ్వైభవముల్.

క. హాటకగర్భవధూటీ
పీటీకర్పూరశకలవిస్మరసార
భ్యాటోపచాటుకవితా
పాటవ మరుదవని వల్లభన్నకు నమరున్.

క. హల్లీసకనటనోద్భట
వల్లవ హరికృష్ణ కంఠ వనమాల్య మిళ

ద్గల్లత్ సురభులు తిప్పయ
వల్లభరాజప్రధానవాగ్వైభవముల్. 2

క. అమృతరసమథనసంభవ
ఘుమఘుమితపయఃపయోధికోలాహలమున్
భ్రమియించుఁ దిప్పసచివో
త్తమువల్లభవిభునిచాటుధారాఫణితుల్.

క. భిల్లావతారమఘభి
ద్వల్లభుజాస్ఫాల్యమానపటుచాపజ్యా
వల్లీమతల్లి చెల్లెలు
వల్లభరాయప్రధానవాగ్వైభవముల్.

క. నెల్లూరితూముకాలువ
హల్లకములకమ్మఁదావి నపలాపించున్
సల్లలితలీలఁ దిప్పయ
వల్లభరాయప్రధానవాగ్డంబరముల్.

క. ఉపమించెద ధారాధర
తపనజ రైరాజ రాజ ధారానగరా
ధిప ధారాధరవాహులఁ
ద్రిపురాంతకవల్లభుని వితీర్ణిప్రౌఢిన్.

క. సరివత్తు రీవి నిర్జర
పరివృఢమణి ధనద జలద బలి ఖచర నిశా

కర సురతరు సురధేనువు
లగుదై త్రిపురారివల్లభామాత్యునకున్.

శా. సారాచారమునన్ వివేకసరణిన్
సౌభాగ్యభాగ్యంబులన్
ధౌరంధర్యమునం బ్రతాపగరిమన్
దానంబునన్ సజ్జనా
ధారుం దిప్పనమంత్రివల్లభునమా
త్యగ్రామణిం బోల్పగా
వేరీ మంత్రులు సింధువేష్టితమహో
ర్వీచక్రవాళంబునన్.

సీ. మందారవారుణీమదఘూర్ణితాత్ముచే
వెడఁదకన్నుల చిన్ని వడువు చేత
డమరుఖట్వాంగదండకపాలపాణిచే
ధూర్తబాలకచక్రవర్తిచేతఁ
గుక్కురపరివారకోటిసేవితునిచే
వెలఁదికోఱలమోము వేల్పుచేత
(చరణముకొఱఁత)
విశ్వవిశ్వంబుపాలించువిభునిచేతఁ
పార్వతీదేవిగారాపుఁబట్టిచేత
నీప్సితము గాంచుఁ దిప్పమంత్రీంద్రతనయుఁ

* దర్శవణి వల్లభామాత్యుఁడహరహంబు.

ప్రేమాభిరామప్రశంస

వ. ఆ మంత్రిశేఖరుండు రావిపాటిత్రిపురాంతకదేవుం డను కవీశ్వరుం డొనరించిన ప్రేమాభిరామనాటకంబు ననుసరించి క్రీడాభిరామంబను రూపకంబు తెనుంగుబాస రచియించినవాఁడు.

గీ. ఆతఁ డెంతటివాఁడు ప్రేమాభిరామ
మనఁగ నెంతటియది దాని ననుసరించి
వీథి యనురూపకము మది వెఱపులేక
తిప్పవిభువల్లభుం డెట్లు తెనుఁగుఁజేసె.

వ. అని యానతిచ్చెద రేని.

ఉ. నన్నయభట్టతిక్కకవి
నాయకు లన్న హుళిక్కిభాస్కరుం
డన్నను జిమ్మపూడి యమ
రాధిపుఁ డన్నను సత్కవీశ్వరుల్
నెన్నుదుటం గరాంజలులు
నింతురు జే యని రావిపాటితి
ప్పన్నయు నంతవాఁడ తగునా యిటు
దోసపుమాట లాడఁగన్.

---

"డార్యమణి" అని యుండవచ్చును.

గీ. జననిసంస్కృతంబు సకలభాషలకును
దేశభాషలందుఁ దెనుఁగులెస్స
జగతిఁ దల్లికంటె సౌభాగ్యసంపద
మెచ్చుటాఁడుబిడ్డ మేలుగాదె.

వ. నేపథ్యమున.

### కథాప్రస్తావన

చ. గతిరసికుండ! షట్చరణ!
గానకళాకమనీయ! యోమధు
వ్రత! వికచారవిందవన
వాటిక నేమిటికిం బరిత్యజిం
చితి వటవీప్రదేశమునఁ
జెట్టులుసేమలు నేమి గల్గినన్
బతి చెడి సంచరించెదవు
ప్రాఁబడిపోయెనె నీ వివేకమున్

గీ. చేర వచ్చివచ్చి దూరంబుగాఁ బోదు
డాయవత్తు దవ్వు పోయిపోయి
మాట లింకి నేల మాపాలిటికి
మాయలేడి వైతి ః

వ. ఆకర్ణించి సూత్రధా
శిలానగరంబునం జార్యవ

పునర్భవునందు బద్ధానురాగుండై కార్యాంతరవ్యాసంగంబునం దేశాంతరగతుండైన కౌసల్నాటి గోవిందమంచనశర్మ నుద్దేశించి యన్ముద్దియ పుత్తెంచినయసంబంధీభూతప్రేమసంధుక్షణాగర్భంబైన మదనలేఖనందేశపద్ధతి యది పఠియించుచున్నవాఁ డతనికట్టనుంగుఁ జెలికాఁడు టిట్టిభసెట్టి గావలయు నయ్యిరువురు నాబాల్యమిత్రంబులు వీరి యోగక్షేమంబు లనుసంధించెదంగాక యని నిష్క్రాతుండయ్యె నిది ప్రస్తావన.

సీ. కన్నెరుపూఁజాయ కరమొప్పు నీర్కావి
మడుఁగుదోవతి పింజె విడిచి కట్టి
గొజ్జంగిపూనీరు గులికి మేదించిన
గంగమట్టి లలాటకమునఁ దీర్చి
వలచేత బంగారుజలపోసనముతోడఁ
బ్రన్ననిపట్టుతోరము ధరించి
పిరిగొన్న వెలిపట్టుజన్నిదంబులలుంగ
యంటులు వాయంగ నటుల వైచి
గావికోకయుఁ వలుఁదశిఖయుఁ
వులు చిన్నినగవు
గోవిందశర్మ
పరిమన్మఖుండు.

క. కౌసల్నాటిశ్రేష్ఠుఁడు
మీసాలప్పయ్యగారి మేనల్లుఁడు ధా
త్రీసురతిలకుఁడు కుసుమశ
రాసనసముఁ డంధ్రనగరయాత్రోన్ముఖుఁడై.

వ. తూర్పుఁగనుంగొని టిట్టిభునింజూచి, వయస్య! సుప్రభాతంబు సుఖనిద్రయయ్యెనే? శీతంబుపద్రవంబు వాయదుగదా యీపుష్యమాఘంబులందు.

చ లి

ఉ. ప్రక్కలు వంచివంచి ముని
పండ్లను బండ్లను రాచిరాచి ఱొ
మ్ముక్కలఁ జేసి జేసి తల
యల్లనఁ గాళ్లకు నందియందిలో
చక్కికి నొక్కినొక్కి యిరు
చంబడఁ గుమ్మడిమూటగట్టి వీ
పెక్కి దువాళిచేసి చలి
యిక్కడనక్కడఁ బెట్టు వేకువన్.

ఉ. కుమ్ములు హవ్యవాహములు
గుత్తపుసుగ్గడితంపుఁ దోఁపు రెం
టమ్ములు దట్టుపున్గు మృగ
నాభియుఁ జాఁదును నోడె సద్దిరా

యమ్మక చెల్ల! యింక నవ
యౌవనదర్పనఖంపచంబులౌ
గొమ్మలచన్నులన్ సరకు
గొనటు లున్నవి వో తుషారముల్

శా. స్థూలద్విత్రిపటావకుంఠనముఁ గ
స్తూరీరజఃపాలికా
కాలాగుర్వనులేపనంబులను ను
ద్ఘాటించి ధాటీగతిన్
బ్రాలేయంబు దువాళిసేసిన భయ
భ్రాంతంబులై యూష్మముల్
వాలాయంబుగఁ బ్రాఁకె నంధ్రవనితా
వక్షోజశైలాగ్రముల్.

శా. స్థూలద్విత్రిపటావకుంఠనములున్
ధూపోపచారంబులుం
గాలాగుర్వనులేపనంబులు వధూ
గాఢోపగూహంబులుం
గేలీగర్భనికేతనంబులును గ
ల్గంగాక లేకున్న నీ
ప్రాలేయాగమ మెవ్విధంబున భరిం
పన్ వచ్చురా టిట్టిభా!

వ. శీతోపద్రవంబు లేక సుఖనిద్ర యయ్యెనే యని యడిగి వేకువ యగుచున్నయది గావున నిదియ మనకుఁబ్రస్థానకాలం బని నిమిత్తం బనుసంధించి.

శకునములు

ఉ. చుక్క యొకింత నిక్కి బల
సూదనుదిక్కున రాయుచుండుటన్
జక్కఁగ వేగ దిప్పుడు ని
శాసమయం బిది ప్రస్ఫుటంబుగా
ఘుక్కని మాటిమాటికిని
గోటఁబువల్కెడు వామదిక్కునం
జొక్కటమై ఫలించు మన
శోభనకార్యము లెల్లఁ డిట్టిభా!

క. మూఁగిలి మూఁగిలి వృక్షము
పూఁగొమ్మనుండి పక్షము ప్రకాశింపన్
లేఁగాదమ నెమలి పల్కెడుఁ
గేఁగోఁయని వైశ్య మనకు గెలుపగుఁ జుమ్మీ.

సీ. కొనకొనం గోడి యేట్రింత కొంకనక్క
నమలి యీనాలుగిటిదర్శనంబు లెన్న
వీనివలతీరుఁ బలుకు సర్వజనులకుఁ
గొంగుబంగార మంద్రు శాకునికులు

కోడిపూఁత

వ. అనిన నాకర్ణించి టిట్టిభుండు.

ఉ. మంచన వింటివో వినవొ
మున్నుథుఁ డేకశిలాపురంబులోఁ
జంచల నేత్రలం బతుల
శయ్యలపై రతికేలి రాత్రి పో
రించి ప్రభాతకాలము ప
రిస్ఫుట మైనను ధర్మ దార వ
ర్తించుచున్నవాఁ డదె కు
టీగతకుక్కుటకంఠనాళముల్.

వ. అని యటవోయి ముందట.

గీ. శీతకాలంబు కడి మాడ సేయఁ గుడుచు
భాగ్యవంతుండు ఆపాడి పల్లెపట్లఁ
గొట్టమోరెంబు నిగు రావకూరతోడఁ
బిచ్చిలంబైన నేతితోఁ బెరుఁగుతోడ.

ఒక ముచ్చట

వ. టిట్టిభ ! తలంపునం బాల నొక్కనాఁ డేనునుం గామమంజరియును ప్రేమంబెలర్పఁ గలసిమెలసి కూడిమాడి పొందిపొసఁగి యనఁగిపెనఁగి చొక్కి తక్కియుండ దైవవశంబున గోత్రస్థలనంబు కార
— ంతారత్నం బలిగిన.

గీ. ఎట్టకేలకు నలుక రే యెల్లఁదీర్చి
యువిద యధరామృతము గ్రోలుచున్నాకుఁ
బానవిఘ్నంబుగా వ్రాసెఁ బాపజాతి
జాతిచండాల మైన వేసడపుఁగోడి.

వ. టిట్టిభ! యస్మదనపట్టాభిషేక మత్తేభరాజగమన నట్టనడుమ సుకతకాలంబున వసంతసమయంబు నంబాసి మల్లికాధవళాట్టహాస మహాకాళమూర్తి యగు తపర్తుసమయంబులంఘించి లాంగలీకుసుమ కేసరపరాగరేణువిసరపిశంగిత దశదిశాహట్టంబగు వర్షాసమయుం బెట్టకేలకుం గడపితిఁ బ్రావృట్కాల ప్రవాసంబును మరణంబును రమణీరమణులకు నొక్కసమంబ యది యెట్టిదనిన.

మ. పటుఝంఝూపవనోత్కృ ణాలయములో
భద్రంబునం బట్టికం
కటిపై ముచ్చుముడింగి నిర్భరవియో
గగ్లాని శోషించి యె
క్కటి నిద్రించుచు నున్నవాఁడ వని తర్క
గ్జావచః ప్రౌఢిమన్
దటిదుద్ద్యోతము చూపు నట్టనడు రే
ధారాధరశ్రేణికిన్.

వ. అనిమంచనమతియును బ్రాగ్దిశాంచలము వీక్షించి.

అరుణోదయము

గీ. దాసనపుఁబువ్వుచాయతోఁ ద్రస్తరించు
చుదయమయ్యెడు నదె చూడు మొదలిసంజ
సొబగుపీడినఁ గట్టబ్బ సోఁకినట్టి
కామమంజరి నెమ్మోముకాంతివోలె.

సూర్యోదయము

మ. అదె మాణిక్యపుఁబూర్ణకుంభము వయస్యా! కార్యసంసిద్ధికై
మొదలం దోఁచినయట్టి మంచిశకునం బుం గా విచారింపరా
యుదయం బయ్యెడు భానుబింబము దిశావ్యోమావకాశంబులం
బదియార్వన్నెపసిండి తీగలగతిన్ బ్రాఁకెం బ్రభాజాలముల్.

శా. ఓరుంగంటిపురంబుసౌధములపై నొప్పారెడిన్ జూచితే
యీరెండల్ మణిహేమకుంభములతో నేకాంతముల్ సేయుచున్

స్వారాజ్యప్రమదాఘన స్తనభర
స్థానంబులం బాసి కా
శ్మీరక్షోదము ప్రాణవల్లభదృఢా
శ్లేషంబులన్ రాలె నా.

వ. అనుదిననియమవ్రతంబుగావున నిట క్రితంబ సంధ్యాగ్నిహోత్ర క్రియాకలాపంబులు నిర్వర్తింపంబడియె నీవు ముఖమజ్జనంబుసేసి యిష్టదేవతాభివందనంబుగావించితివిగదా గోధూళిలగ్నంబునం బురంబు ప్రవేశింపవలయు విశేషించి యుషఃకాలంబు సర్వప్రయోజనారంభంబులకుం బ్రశస్తంబు.

గీ. గార్గ్యసిద్ధాంతమత ముషఃకాలకలన
శకున మూనుట యది బృహస్పతిమతంబు
వ్యాసమతము మనఃప్రసాదాతిశయము
విప్రజనవాక్య మరయంగ విష్ణుమతము.

వ. అని పరిక్రమించి వెలిపాళెంబు కట్టకడపటం గటకారు కుటీరవాటికం బ్రవేశించి.

మేదరవాడ

సీ. ఏకసక్కెముగ నాడు నేదైననొకమాట
పాడు నొయ్యన పాట పాటపాట

యలఁతియగ్గపుఁబిల్ల యలవోక వీక్షించుఁ
గోనగోరఁ బదనిచ్చి కుఱులు దీర్చు,
పయ్యెద దిగజార్చి పాలిండ్లు పచరించు
డస్సు వాఱఁగ నవ్వుఁదీగనవ్వ
ధవళతాళీపలాశ తాటంకంబులు త్రిప్పు
కలికిచూపులఁ జూపు గర్వరేఖ
కటకుటీద్వార వేణుకాకాష్ఠ పీఠ
మధ్యభాగనిషణ్ణయై మదము మిగిలి
వీటి పామరవిటుల తంగేటిజున్ను
కాముబరిగోల మేదరకరణవేశ్య.

క. పుటభేదనబహిరంగణ
కటకశ్రీ కారకూటకటకం బగుసీ
కటకారకులవధూటీ
కుటికాగారంబు గరడి కుసుమాస్త్రునకున్.

క. కోసినవెదురుసలాకల
నేసిన యిరుదల శిఖండినిడుమంచమునం
దోసరిలి కటకుటీరవి
లాసిని రమియించు మిండలసహస్రములన్.

చ. పల్లవతస్కరుం డొకఁడు
ప్రాక్సముపార్జితతారపంక్తితోఁ

వల్లువ మొత్తికొంచుఁ బెడ
వాకిట వెళ్ళిన నాఁటనుండి పా
టిల్లినశంక నీకటకు
టీరవిలాసిని యహ్హహా! పఁకీ
పల్లవకోణముల్ బిగియఁ
బట్టి రమించును మిండగీలతోఁ.

వ. ఆచేడియం జూచి యట పోవంబోవ ముంగట.

చండాలాంగన

శా. గండాభోగముపజ్జ లేనగవు శృం
గారింపఁ గ్రేఁగన్నులన్
మెండై మించు మెఱుంగుఁజూపుగమి క్రొ
మ్మించుల్ పిసాళింపఁగాఁ
జండాలాంగన వచ్చె నొక్కతె ఋతు
స్నానార్ద్రమై యిక్షుకో
దండుం దేర్చినబాణమో యనఁగ సౌం
దర్యంబు నిండారఁగన్.

వ. అట్లు పోవం బోవ ముంగట.

కర్ణాటి

మ. కటిభారంబును జన్నుదోయిభరముం
గల్పించె నాబ్రహ్మ పి

న్నట కోఁదీగకు మున్న యిష్ట విమలా
 ర్ణఃపూర్ణమై యున్నయీ
ఘటిభారం బొకఁ డెక్కుడయ్యె ననినన్
 గణ్ణాటి క్రొల్లసన్నలన్
బటితాళింపుచు నవ్వె నీలకబరీ
 భారంబు కంపింపఁగాన్.

వ. అనుచు గోవిందమంచనశర్మ నర్మసఖుండగు టిట్టిభుండును దాసనహట్టమార్గంబునం జనునప్పుడు.

గీ. జిగురుటుండలు నించి డాచేతియందుఁ
బెద్దయేనుఁగుదంతంబు పెట్టఁబెట్టి
యింతులకుఁ బ్రీతిగా మైలసంతలోన
సుసరభేత్తని ఘోషించె జోటి యోర్తు.

వ. ఇది యేమి ఘోషించుచున్నయది కిరాటకులరత్నంబ! నీవు తేటపడ నెఱింగి మాకు నెఱిఁగింపుమనుచు మంచనశర్మ యడిగిన.

చ. ముసిముసినవ్వుతో నతని
 మోముగనుంగొని వైశ్యుఁ డిట్లనున్
రసికకులావతంసుఁడవు
 బ్రాహ్మణ! యింతకుము న్నెఱుంగవే?

యసమశరాలయంబునను
హత్తినవెంద్రుకకప్పు వోవఁగా
విసరుసమీరణం బయిన
వేడుకమందిది గొందు రంగనల్.

సీ. కమఠావతారంబుఁ గైకొన్న దైత్యారి
కమనీయ చరమభాగంబువోలె
నాదియుగంబునం దావిర్భవించిన
జిననాథదేవుని శిరసువోలెఁ
గసటువోవఁగఁ దోమి కడిగి బోరగిలంగఁ
బెట్టిన తామ్రంపుబిందెవోలెఁ
గంగమట్టియతోడ సాంగత్య మెడలిన
నునుపారు మునిమిట్టనుదురువోలెఁ
జిఱుతప్రాయంపు నాఁటిసజ్జికపుఁ జాయ
తొలుసమర్తయ కాలంపువిలసనమునఁ
దరుణులకుఁ బంచబాణమందిరము లమరు
సుసరభేత్తను నీమందు సోఁకినపుడు.

వ. ఇది నిర్యాసమయంబును సరభేదన సమర్థంబును నగుటం జేసి సుసరభేత్తను నామంబు దీనికిం గలిగెఁ గామనిలయాఘాట రోమాటవీ సముత్పాటన పరిపాటికై పాటలగంధులు దీనిం బాటింతు

రనుచు నెఱింగించి యేటపోవంబోవ ముందట వెలిపాళెంబు మధ్యప్రదేశంబున హాలికవాటి యందు నొక్కచక్కని జవరాలు కట్టెఱ్ఱతొగ రుంగట్టుల యొల్లియయొట్టుగల నితంబభారంబున నమర్చి బాలార్కకిరణసంపర్కంబునఁ జాంపేయ కుసుమచ్ఛకచ్ఛాయాదాయాదంబులైన యవ యవంబులు మిసమిస మెఱవం గుక్కుటాసనం బునం గూర్చుండి.

పామరభామ

ఉ. కందుకకేళిసల్పెడుప్ర
కారమునం బురుషాయితక్రియా
తాండవరేఖచూపెడువి
ధంబునఁ బామరభామ లేఁతయూ
రెండప్రభాతవేళ రచి
యించె నితంబభరంబుఁ జన్నులున్
గుండలముల్ గురుల్కదల
గోమయపిండము లింటిముంగిటన్.

వ. అప్పామరభామారత్నంబు నుద్దేశించి.

గీ. పొలపములు లేవు కరివంకబొమలయందుఁ
జిన్నినగవులు లేవు లేఁజెక్కులందుఁ
గలికితనములు లేవు క్రాల్గన్నులందుఁ
గాఁపుటిల్లాండ్ర కిట్టిమాగ్ధ్యములయొప్పు.

కర్ణాటాంగన

వ. అట చని వీథీవిటంకంబునఁ డిట్టిభుండువిటపే.
ప్రకాఘటిత కృకాటికానికట(?)చేటికానుయ
యగు కర్ణాటాంగనం గనుంగొని.

కర్ణాటాంగన

మ. కుసుమం బెట్టినచీరకొంగు వ్రాలయం
గ్రొవ్వాగుపాలిండ్లపైఁ
ప్రదిసరంబుల్ పొలుపార వేణి యవటూ
ద్దేశంబుతో రాయ న
ష్ప్రస మెవ్వాఁడో యొకండు రాత్రి సురత
ప్రౌఢిం దనుం దేల్చినన్
వసివాళ్ వాడుచు వచ్చుచున్నయది క
ర్ణాటాంగనం జూచితే.

గీ. వాహకుం డెక్కి విడిచినవారువంపుఁ
గొదమయునుబోలి రతికేళిమదము డిగ్గి
యలసభావంబుతోడఁ గర్ణాటవేశ్య
వచ్చుచున్నది యదె విప్రవర్య కంటె.

ఉ. ఈమఱి యింకనొక్కమఱి
యింకొకమా ఱికనొక్కమాఱు నా
నోములపంటగా యనుచు
నోడలఁబెట్టుచు(?) రే యొకండునా

ల్జాపులు దీనితోఁ గుసుమ
సాయకతంత్రము సల్పఁబోలు లే
దా మృగశాబనేత్ర యఖి
లాంగములం దసివాళ్ళు వాడునే?

వ. అనిన మందస్మితంబుతో గోవిందమంచనశర్మ నర్మ గర్భంబుగా దర్భాంకురాలంకృతంబులగు తనకరపంకజంబులం గర్ణపుటంబులు ముట్టుకొని పూతిమాషగోత్రంబును మంచననామధేయంబు నుం జెప్పి నమస్కరించి యిట్లనియె.

శా. పంచారించిన నీ పయోధరము లా
స్ఫాలింతునో; లేఁతబా
మ్మంచుఁ గెంజిగురాకుమోవి నిశిథా
త్వర్థం బనుష్ఠింతునో;
పంచాస్త్రోపనిషద్రహస్యపరమ
బ్రహ్మస్వరూపంబు నీ
కాంచీదామపదంబు ముట్టుదునో; యో
కర్ణాటతాటంకినీ!.

క. వ్రాలని నీ చన్నులతో
వ్రాలెడుజక్కవలు సరియె? వలలం బెట్టం

జాలెదు నీకన్నులతో
బాలకి సదృశము లె? వలలఁబడుమత్స్యంబుల్

శా. చాటుప్రౌఢిఁ బిసాళి మాడెదవు కా
సల్నాటిబాఁపండవో
శాటీహాటకనిష్కముల్ వెలిగ
ఘాటం
ర్ణాటస్త్రీలుకఁ

డా టా

గీ. ఙ
,
స

ఓ

జాటుచేసిననేమి చక్రవాకలఁబోలు
పాలిండ్లమెఱుఁగులు బయలుపడియె
ఁగ్గు నటియించి మా వేడ్క చిన్నఁబుచ్చి
ఱటు పిసాళించె దిం దేమిసిద్ధి
ట్టంబు గట్టె నన్ను
హాకరణకాంత.

విందమంచనశర్మ
భోవఃముందట.

షాంగం బ్రాకలితాంతరావలయుక్త
ఘ్యాభాగముద్రాలస
ద్భంగివిష్ఠితకాష్ఠశంకుకము పాప
ద్యూత మీపన్నిదం
బంగీకారము సేయువారి మొలలం
బ్రాపించుఁ గౌపీనముల్.

గీ. నీకు నా నీకు నా నంచు నెమకి నెమకి
ముగుద లగువారి భ్రమియించి మోసపుచ్చుఁ
బశ్యతోహరుఁ డత్యంతపాపబుద్ధి
పట్టణములోఁ దగుల్వరిపంచెగాఁడు.

వ. అనుచు నట ముందట శతానంద గేహినీకరరుహ ప్రరోహశిఖర ముఖరవీణాక్వాణ పాణిందమంబైన మధురస్వరంబున.

కరణకాంత

సీ. విజ్జోడు పడ నిడ్డ వెంద్రుకజందెంబు
వలిగుబ్బపాలిండ్లకెలఁకు లొరయఁ
గరమూలమున వెండిమొఖ్వవంకకడియంబు
మూఁడుపూలలలింగముద్ర లొత్త
జంగాళముగఁ బింజె సవరించికట్టిన
మడుఁ గొంటిపొరను లోఁదొడలు మెఱయ

బలితంపువిచ్చుటాకులదుద్దుఁగమ్మలు
నిద్దంపుఁజెక్కులనీడఁ జూడ
నోరుఁగంటిపురంబులో 'నోరగ్రంతఁ'
బెద్దయెలుఁగున నమ్మె సంపెంగనూనె
కోకిలము పంచమశ్రుతిఁ గొసరినట్లు
కనుమయవ్వాలి దేశంబు కరణకాంత.

గీ. పలికినప్పుడు తేనియ లొలికిపడెడు
జళుకుఁజూపులఁ గ్రొమ్మించు లులికిపడెడు
ములికినాటెడి కాబోలుఁ జెలి కిరాట
కలికి చిలుకలకొలికి యీ తెలికెజోటి.

గానులకన్నె
ఉ. ఈనళినాక్షి దాఁ దిరుపు
పెద్దప్రతోదము మోపి రొప్పుచున్
గానుగపట్టెపైఁ దిరుగు
గట్టిఁడి టిట్టిభ! మందరాద్రిమం
థానకమధ్యమానతిమి
ధామజలభ్రమిమండలం బధి
ష్ఠానముగా భ్రమించునల
సంపవచేడియఁ బోలకుండునే.

ఉ. మీనవిలోచనంబులును
మీఁటిన ఖం గనుగుబ్బచన్నులిం

పైనవచోమృతంబు సోఁగ
సైనమదాలసమందయానముం
గా నొఁసరించి దీని గణి
కామణిఁజేయక నిర్దయాత్ముఁడై
గానులదానిఁ జేసిన వి
కారవిధిం దలమొత్తఁగాఁదగున్.

వ. అట యుత్తరంబునం గత్తెరనొత్తి పెక్కువన్నెల
పొత్తుల బహువిధవర్తనల హత్తించి యెత్తి
కట్టిన పూగొత్తులు మత్తకోకిల కలహంస దా
త్యూహ వ్యూహంబులుం గలిగిన మోహరివాడ
యందు.

కుట్రపువాఁడు

చ. కొలుచును జేనవెట్టి కుచ
కుంభయుగం బెగడిగ్గఁ గన్నుఁగ్రే
వలఁ బరికించుఁ గఱుముల
వైచును దృష్టులు మాటిమాటికిం
గలికితనంబునం దఱచు
గా నగు సాచికపల్లవుండు గం
చెల వెసఁ గుట్టియాఁడు వెల
చేడియకున్ విషయాభిలాషియై.

వ. అనుచు నవ్వాడ గడచి యట యుత్తరంబు సను నప్పుడు ముందట నొక యింటిముంగున మచ్చెకంటిం జూడగని.

ఈరీర్ప్యుట

ఉ. సారెకు సారె కేమిటికిఁ
జంపెదు గోరఁటయెఱ్ఱనైన వా
లారు నఖాంకురంబుల వ
యస్యకచంబునఁ బాటపాట యీ
రీరిచి సీత్కృతుల్ చెవుల
కింపొనరింపఁ జకోరనేత్ర! నీ
చారుకుచద్వయంబు మముఁ
జంపెడుదోసము నీకుఁ జాలదే?

వ. అనుచు నయ్యింటిముందట;

పసుపునూఱుట

స్ర. పరిపాటీఖర్వఖర్జూపరతిసమయసం
భ్రాంతసంభోగభంగీ
దరణీరత్నంబు హేలాతరళగతి హరి
ద్రారజఃకర్దమంబుం
గురు లల్లాడంగ వీఁగుంగుచములు గదలం
గొంతుగూర్చుండి నూరెన్

గరవల్లీ కాచభూషాకలమధురఝణా
త్కారముల్ తోరముల్ గాఁగ.

వ. అని యచ్చోటు వాసి బాహ్యకటకవీథీవిటం
కంబు లతిక్రమించి.

ఓరుఁగల్లు

సీ. సప్తపాతాళవిష్టపమహాప్రస్థాన
ఘంటాపథంబైన గనపపరిఖ
తారకామండలస్తబకావతంసమై
కనుచూపుగొనని ప్రాకారరేఖ
పుంజీభవించినభువనగోళముభంగి
సంకులాంగణమైన వంకదార
మెఱుఁగుటెక్కులతోడి మేరుశైలముఁబోలు
పెనుబైఁడితలుపులపెద్దగవని
చూచెఁ; జేరెఁ; బ్రవేశించెఁ; జొచ్చెఁ; బ్రీతి
సఖుఁడు దానును రథఘోటకకటకరటి
యూథసంబాధముల కొయ్య నోసరిలుచు
మందగతి నోరుఁగల్లు గోవిందశర్మ.

వ. ప్రవేశించి టిట్టిభనామధేయుండైన కోమటి
సెట్టిగారితో నాతఁ డిట్లనియె.

సీ. రాజమార్గంబు వారణఘటాఘోటక
శకటికాభటకోటిసంకులంబు
ధరణీస్థలీరజస్త్రస రేణుబహుళంబు
గావున మన మందుఁ బోవవలదు
క్రంతత్రోవల నొండుగలకలంబులు లేవు
తలచుగా సుఖవినోదములు గలవు
మఱియు విశేషించి మన్మథకూటమౌ
వేశవాటిక మధ్యవీథిఁ దఱిసి
చిత్తమున కెక్కినట్టి లంజియలతోడ
సరససల్లాపసౌఖ్యంబు సలుపవచ్చు
నంత మధ్యాహ్నసమయమౌ నపుడుగాని
వేడుకై యుండ దక్కలవాడ సొరఁగ.

గీ. అనినఁ డిట్టిభుఁ డౌనంచు ననుచరింప
నాలువరిక్రిందిత్రోవగా నరిగి యరిగి
విప్రిఁ డీక్షించెఁ బలినాటివీరపురుష
పరమదైవతశివలింగభవననాటి.

పల్నాటివీరులకథ

మ. ద్రుతతాళంబున వీరగుంభితకథుం
ధుంధుంకిటాత్కారసం

గతి వాయింపుచు నాంతరాళికయతి
ప్రాగ్గామాభిరామంబుగా
యతిగూడం ద్విపదప్రబంధమున వీ
రానీకముం బాడె నో
త్కృత ప్రత్యక్షరముం గుమారకులు ఫీ
ట్కారంబునం దూలఁగన్.

సీ. గర్జించి యరసి జంఘాకాండయుగళంబు
వీరసంబెటకోల వ్రేయు నొకఁడు
ఆలీఢపాదవిన్యాస మొప్పఁగ వ్రాలి
కుంతాభినయముఁ గైకొను నొకండు
బిగువుఁ గన్నుల నుబ్బు బెదరుఁజూపులతోడ
ఫీట్కార మొనరించుఁ బెలుచ నొకఁడు
పటుభుజావష్టంభ పరిపాటి ఘటియిల్ల
ధరణి యాస్ఫోటించి దాఁటు నొకఁడు
ఉద్ది ప్రకటింప నొక్కరుం డోలవాఁడు
బయలు గుఱ్ఱంబు భంజళ్లఁ బఱపు నొకఁడు
కొడుము దాటింపుచును బెద్దగోలువులోనఁ
బడఁతి పల్నాటివీరులఁ బాడునపుడు.

గీ. కులముదైవతంబు గురిజాలగంగాంబ,
కలనిపోతులయ్య చెలిమికాఁడు,

పిటికికండలేని యటువది వేఁగురు
పల్లెనాటివీర బాంధవులకు.

గీ. ఆరువల్లినాయి * నారిదుర్మంత్రంబు
కోడిపోరు, చాపకూటికుడుపు,
ప్రథమకారణములు పల్నాటియేకాంగ
వీరపురుషసంప్రహారమునకు.

ఉ. పచ్చనిపిండిగందమును,
బాలముసేసయు, నెట్టుపూవులన్
గ్రుచ్చినకంఠమాల్యములు,
గొప్పగనల్లినవేణిబంధముల్,
కుచ్చులవీరసంబెటయుఁ,
గ్రొత్తమణుంగుకాసెపుట్టముల్,
అచ్చలకెక్కినట్టి రవ
ణంబులు వీరకుమారకోటికిన్.

క. నల్లంగొండయు, నాగరి
కల్లును, ధరణీస్థలిం బ్రగల్భస్థలముల్
పల్లేరు నాగులేరును,
బల్లెత్సాకాంత యెల్లప్రారంభంబుల్.

* యురాలి అని యుండవచ్చును.

సీ. ఇచ్చోట భుజియించి రేకకార్యస్థులై
సామంతనృపతులు చాపకూడు
ఇచ్చోటఁ జింతించె నిచ్చ నుపాయంబు
నళినాక్షి యార్వెల్లినాయురాలు
నిజ మనుశుద్ధికై నిప్పులయేటిలో
నోలాడె నిచ్చోట బీలసాని
ఇచ్చోటఁ బోరిరి యిలపణంబుగ నొల్ల
సవతితల్లులబిడ్డ లవనిపతులు
ధీరులగువార లేవురు వీరపురుషు
లై మనోద్ధతి నిచ్చోట నాజిఁబడిరి
యనుచుఁ జెప్పుదు రైతిహ్య మచటనచట
జనపపెద్దలు పల్లెదేశములయందు.

ఉ. చిత్తముగూర్చి మాచెరల
చెన్నుఁడు శ్రీగిరిలింగముం గృపా
యత్తతఁజూడ *ముల్కివిష
యంబున కామహిమంబు చెల్లెఁగా
కుత్తరలోన మింట జల
ముట్టినమాత్రన నాపదాలలో

* 'బల్లె' అని యుండునేమో?

విత్తినయూవనాళ మభి
వృద్ధి ఫలించుటయెట్లు చెప్పుమా?

మ. మగసింగంబులు సంగరాంగణములన్
మత్తిల్లి రున్మత్తులై
జగదేకస్తుతు లంచు నేమిటికి సం
శ్లాఘింప! నాభూమిలోఁ
జిగురుంబోఁడులఁ గాఁపుగుబ్బెతల న
క్షీణప్రభావంబునన్
మగసింగంబులఁగా నెఱుంగుదురు పుం
భావప్రసంగంబులన్.

గీ. కోలదాపునఁ ద్రిక్కుటిఁ గూడియున్న
గచ్చుసేసినచిత్రంపుగద్దెపలక
వ్రాసినా రదె చూడరా వైశ్యరాజ!
శీల బ్రహ్మాదివీరనాసీరచరిత!

వ. ఈ వీరపురుషులు మనకుం గార్యసిద్ధిసేయుదురు గాక పదపద మనుచుం గతిపయపదంబు లరిగి నింబపల్లవ నికురుంబ సందానిత వందనమాలికాలంకృత ద్వారం బగు నేకవీరాగార గోష్ఠంబు గనుంగొని.

## ఏకవీర

సీ. వందనం బిందిరావరు కన్నతల్లికి,
దండంబు ఫణిరాజమండనకును,
నంజలి సోమసూర్యానలనేత్రకు,
నభివందనము జగదంబికకును,
మొగుపుఁజేతులు దేవమునిసిద్ధసేవ్యకు,
జమదగ్ని గారాపుసతికి శరణు,
జోహారు రమణీయశోభనాకారకు,
నమితంబు గిరిరాజనందనకును,
నిత్యకల్యాణి, కలికులనీలవేణి,
కాదిశక్తికి, వేదవేదాంతసార,
కేకవీరకుఁ, బూర్ణరాకేందుముఖికి,
నఖిలజననికి, సాష్టాంగ మనుదినంబు.

సీ. పద్మలోచన భృగుబ్రహ్మసంయమివంశ
పరిపాటి కభినవాభరణ మయ్యె
రమణి త్రేతాద్వాపరములసంధ్యావేళ
మగనితోఁ బెక్కేండ్లు మనువు మనియె
నెలఁత కానకకన్న నెయ్యంపుఁగొడుకుచేఁ
జంపించె ముయ్యేడుసారె నరుల
తరుణి హైహయరాజదంతాస్థిపటలంబు
గవడపేరుగఁ జేసి కట్టెనుత

మండపాకను, బెనుఁబాక, మాహురమున,
నాగవరమున, పోలాస, ననిచె నింతి
యోరుఁగంట వసించె నీలోత్పలాక్షి
కాకతమ్మకు సైదోడ యేకవీర.

సీ. అలిగి యెంతటిరాజునాండ్ర నైనను బట్టి
పుట్టుఁబాపలఁ జేయురట్టుకత్తె
ఘనుఁడైన జమదగ్నిమునినాథుకూరిమి
వెలయించుపెనుఁబాక వేడ్కకత్తె
సుక్షత్త్రియకులంబు నిక్షత్త్రముగఁజేయు
కొడుకుఁ గాంచినయట్టి కోపకత్తె
బవనీలజవనికపాటల నిల్లాండ్ర
రమణఁ ద్రుల్లాడించు రంతుకత్తె
యోలిమి గదుళ్లవాఁగులో నోలలాడు
కలికిపల్లికదేబెలఁ గన్నతల్లి
వాసికెక్కినయట్టిపోలాసయిల్లు
చక్కమెప్పులమాహురమ్మక్కనాచి.

బవనీఁడు

సీ. కక్షనిక్షిప్తవికస్వరస్వరవిలా
సశ్రీనివాసంబు జవని కందుఁ

గట్టినతంత్రికిఁ గంఠశ్రుతికిఁ గూడఁ
జొక్కంబుగా నారి సొబగు మీఱ
నాలాపములశుద్ధసాళవ సంకీర్ణ
వివిధరాగంబులచవులు చూపి
డమడమధ్వనులఁ బొటారించి యెడనెడఁ
గత్తెరమార్గంబు బిత్తరిల్ల
వాద్యవైఖరిఁ గడునెఱవాది యనఁగ
నేకవీరామహాదేవియెదుట నిల్చి
పరశురామునికథ లెల్లఁ బ్రౌఢిఁ బాడెఁ
జారుతరకీర్తి బవనీలచక్రవర్తి.

మాలెత

మ. అలరుంబోఁడి జనంగమప్రమద మ
ధ్యానద్ధఘంటాధ్వనుల్
చెలఁగంబాడె సమస్తలోకజననిన్
శ్రీయేకవీరాంబికన్
వలరా జొక్కకమూర్ఛనాస్వరమునన్
బ్రాణంబు గల్పింపఁగాఁ
గలకంఠీకలకంఠకోమలకుహూ
కారంబు తోరంబుగన్.

మ. అకలంకస్థితిఁ గోరి కొల్చెదరు బ్ర
హ్మానందభావంబునన్

సకలానందమయైకమాత యగుచున్
సంతోషచిత్తంబునన్
తకదుందుమ్ములు తాళముల్ జవనికల్
తందాన లమ్మయ్యకున్
ఏకవీరమ్మకు మాహురమ్మకును బో
హ్రీంకారమధ్యాత్మకున్.

శా. ఆలోకింపక ప్రొక్కరాదు నిజభ
క్త్యావేశసంపత్తిమై;
నాలోకించినఁ జిత్త మెట్లగునొ కా
మావేశసంయుక్తిమై;
నేలా గోయి కిరాట! మానుదమొ; సం
వీక్షింతమో; చెప్పుమా!
శ్రీశాశూన్యకటీరమండలము దే
వీ శంభళీవ్రాతమున్

సీ. చటివోనిగడితంపుఁ జిఱుతచౌకంబుల
తొగరుఁబుట్టము కచ్చుఁదోడివి కట్టి
మొలగందపుబొట్టు నుపరిభాగంబుపై
సిందూరతిలకంబుఁ బొందుపఱచి

పసరుదారెడునింబపల్లవంబులదండ
గుబ్బచన్నులమీఁదఁ గుదురుకొల్పి
క్రొత్తదోమినదంతకోరకంబులయందుఁ
దాంబూలరాగంబుతళుకుగూర్చి
సకలసంధ్యంగములకుఁ దేజంబు గలుగ,
మధుమదారంభ మణఁకువ మరలఁద్రోవ,
దేఁకువయు నారజంబునుఁ దేటపడఁగఁ
బురమునకు వచ్చె, నొకకాఁపుఁబూవుబోఁడి.

వ. అయ్యవసరంబున నేకవీరాంబకుం బ్రణమిల్లి యట చనునప్పుడు.

జక్కులపురంధ్రి

సీ. కోణాగ్రసంఘర్షఘుమఘుమధ్వని తార
కంఠస్వరంబుతో గారవింప
మసిబొట్టుబోనాన నసలుకొల్పినకన్ను
కొడుపుచేఁ దాటించు నెడపదడప
శ్రుతికి నుత్కర్షంబుఁ జూపంగవలయుచోఁ
జెవిత్రాడు బిగియించుజీవగట్టి
గిల్కుగిల్కునమ్రోయు కింకిణీగుచ్ఛంబు
తాళమానంబుతో మేళవింప

రాగమునమండి లంఘించు రాగమునకు
నురుమ యూరుద్వయంబుపై నొత్తిగిల్లి
కామవల్లీమహాలక్ష్మి కైటభారి
వలవు వాడుచు వచ్చె జక్కులపురంధ్రి.

అక్కలు

సీ. ముద్రికామాణిక్యములదీప్తి కెంగేలి
పింఛెంబుఁగుంచెతో బిత్తరింప
నుపవాసమునఁ దగ్గియును సన్ననగు కౌను
చనుదోయిభరమున జలదరింపఁ
దోకచుక్కలఁబోలు తోరంపుఁదెలికన్ను
బ్రాఁసరాగా లానైళమున సిగ్గు నతకరింపఁ
నిద్దంపు వెలిపట్టు నెఱిక దూలినయప్డు
తొడలమించులు వెలిఁ దొంగలింప
నురుమచప్పళ్లకును బిల్లదురులమ్రోఁత
కంతకంతకుఁ బేరుబ్బు నావహింప
నాడెఁ బీఁటలపై నోలిఁ గూడియున్న
యక్కలేడ్వురలో నొక్కయలరుబోఁడి.

చ. హరహర యింత యొప్పునె మ
హారభటీక జగఝుంకృతస్వన

న్మురళివిమిశ్రితాంకరవ
మూర్ఛలఁ జిత్తము లుబ్బి యక్కటే
ద్వారు నదె యాడఁజొచ్చిరి క
దుం గడువేడ్కసమున్నమత్పయో
ధరయుగభారభీరుతమ
తన్వవలగ్నము లైన నృత్యముల్.

వ. ఇదె యీయింటి యజమానుండు సంతానకాం
క్షియై ప్రతిబంధ నోదనార్థంబు యక్షకన్యలం
బరితోషారాధనంబు సేయుచున్నవాఁడు గావలయు
మాణిభద్రకులోద్వాహులైన దేవతలు కామవల్లి
శ్రీమహాలక్ష్మితోఁగూడి యపేక్షితకార్యంబు మ
నకు నవ్యాక్షేపంబునం జేయుదురుగాక యనుచు
విశ్వాసంబుతో నమస్కారంబు సేసి కాసల్నాటి
గోవిందమంచనశర్మ నర్మసఖుండు దాను నటచని
ముందట.

గీ. మంద్రమధ్యతార మానత్రయాభిన్న
మహిషశృంగనాద లహరిఁ గూడి
డమరు డిండిమంబు డమడమధ్వని మ్రోసె
నద్భుతం బదేమి యార్భటంబు.

మైలారభటులు

వ. అని టిట్టిభుం డడిగిన;

సీ. అవఅవ మందు నెఱ్ఱనిచంద్రమల్లెల
చోద్యంపు గుండాలు చొచ్చువారు
కరవాఁడియలుఁగుల గనపపాఁ తర్లలో
నుట్టిచేరులు గోసి యుఱుకు వారు
గాలంపుఁగొంకిఁ గంకాళచర్మము గ్రుచ్చి
యుండుపీఠి నుయ్యేల లూఁగువారు
కటి కయోనాళంబు గండగ త్రెరవట్టి
మిసిమింతులును గాక మ్రింగువారు
సందులను నారసంబులు సలుపువారు
యెడమకుడిచేత నారతు లిచ్చు వారు
సాహసముమూర్తి గైకొన్నసరణివారు
ధీరహృదయులు మైలారవీరభటులు.

గీ. వీరు మైలారదేవర వీరభటులు
గొండ్లి యాడించుచున్నారు గొరగపడుచు
నాడుచున్నది చూడు మూర్ధాభినయము
తాను నెట్టికసీలంతగాని లేదు.

చ. వెనుకకు మొగ్గవ్రాలి కను
విన్నను వొప్పఁగఁ దొట్టినీళ్ళలో

మునిఁగి తదంతరస్థమగు
ముంగర ముక్కున గ్రుచ్చికొంచు తే
చెను రసనాప్రవాళమున
శీఘ్రము గ్రుచ్చెను నల్లపూస పే
రనుపమలీల నిప్పుడు చు
పాయము లిట్టివి యెట్టు నేర్చెనో?

సీ. శనివారసిద్ధి సజ్జనపారిజాతంబు
వరదాత యాదిత్యవారభోగి
మాడచీరమణుంగు మాయావినోదుండు
మాళవీప్రియభర్త మహితయశుఁడు
పల్లెమ్మనాయకుం డెల్లవేల్పులరాజు
గనపవేఁటలవేడ్క కాండ్రభర్త
క్షేత్రశాలస్వామి కరుణాపయోరాశి
పుణ్యకీర్తనుఁ డైనప్రోలియయ్య
మంచు కుంచాలఁగొలువంగ మాయలెల్లఁ
బట్టికట్టంగ నేర్చినబాసవెల్లి
భైరవునితోడిజోడు మైలారదేవుఁ
డోరుఁగంటినివాసి మేలొసఁగుఁగాత.

మ. అదిగో! యెత్తినవారు పట్టణము మ
ధ్యశ్రేణి సింహధ్వజం

బదిగో! కట్టినవారు నింబదళమా
ల్యాంశోరణ వ్రాతముల్
విదితం బయ్యె మహోత్సవంబు నెఱయన్
వీక్షివిటంకంబులం
దదిగో! నిల్పినవారు పూర్ణకలశం
బాబాలవృద్ధాంగనల్.

మ. అకలంకస్థితి శీధుపానరుచులై
యాసాను లుప్పొంగి యో
యకరో యమ్మకరో యమక్కరో యదీ
యట్టట్టకో యంచుఁ బా
యక తప్పెట్లునుఁ దప్పెతాళములు నిం
పై సొంపు రంజిల్లఁగాఁ
జకజుంజుం జకజుంజు జుమ్ము మనుచున్
సాగుం గడున్ వాద్యముల్.

వ. అటచని ముందట.

నగరావలోకనము

సీ. అదె, భైరవస్థాన మటమీఁద నల్లదె,
చముడేశ్వరీమహాశక్తినగరు
వీరభద్రేశ్వరాగారమంటప మదె,
యదె, బౌద్ధదేవువిహారభూమి

అదె, ముద్దరా ల్మసానమ్మనివాసంబు
నల్లదె, కొమరుసామయ్య నగరు
అదె, పాండవులగుడి యటదక్షిణంబునఁ
గర్తారుఁ డుండు తురకలమసీదు
కొంతదవ్వుల నదె, మహాగోపురముల
పైఁడికుండలు రవిదీప్తిఁ బ్రజ్వలించి
కానవచ్చెను మేరుశృంగములఁబోలెఁ
గేశవశ్రీస్వయంభూ నికేతనములు.

వ. అనుచు నట చని ముందట నొక్క భైరవాలయంబుఁ బొడగని నమస్కరించి కానల్నాటి మంచనశర్మ యిట్లనియె.

భైరవుఁడు

మ. అమితోత్సాహముతోడ నీవు పటుబా
హాఢక్కనొక్కొక్క మా
టు మనఃకంపము నొందఁ జేయఁ దొలఁకా
డుర్గా వార్ధి వేలాలుర
త్కమఠంబై, వలమానమీనము, యు
ద్యన్నక్రమై, యుత్తర
త్తిమివై, యుల్లలదంబుమగ్నధులివై,
ధీరా మహాభైరవా!.

వ. అనియూర్ధ్వం బవలోకించి యిప్పుడు మధ్యా
హ్నకాలం బగుచున్నయది.

మధ్యాహ్నము

శా. ప్రాలెన్ దిక్కుల భానుభావ్యతికర
ప్రక్రీడదర్కోపల
జ్వాలాజాల జటాలజాంగలతటీ
వాచాలకోయష్టులై
రోలంబంబులు మూతిముట్ట వెఱచెన్
గ్రొవ్వేఁడి బీరెండలన్
జాలంగ్రాఁగి కరంబు వేఁడి యగుకా
సారాబ్జమైరేయముల్.

వ. అనియనంతరం బాకాశంబునం జెవివెట్టి శ్రుతినభి
నయించి గోవిందుండు.

గడియారము

మ. ఉడువీథిన్ శిఖరావలంబియగు నం
ధ్రోర్వీశుమోసాలపై
గడియారంబున, మ్రోసె రెండెనిముదుల్
ఘంటాఘణాత్కారముల్
సడలెన్ భానుఁడు పశ్చిమంబునకు వై
శ్యా! పూటకూటింటికిన్

గుడువంబోదమె లెక్కయిచ్చి? కడు నాఁ
కొన్నార మిప్పట్టునన్.

వ. విచారించిన నదియును మనకు విశ్రమస్థానంబు.

పూటకూటియిల్లు

గీ. సంధివిగ్రహయానాదిసంఘటనల
బంధకీజారులకు రాయబారి యగుచు
పట్టణంబున నిత్యంబు పగలు రేయి
పూఁటకూటింట వర్తించుఁ బుష్పశరుఁడు.

వ. అనుచుఁ గొంత దవ్వరిగినం దమకు నెదురుగా
నేతెంచు నొక్క బ్రాహ్మణుం గనుంగొని.

ఉ. వీఁడిదె తెల్లనాకులను
వీడెముసేయుచు వీధి వచ్చుచు
న్నాఁడు మదించి తిండి తిని
నాఁడు చుమీ యిటమీఁద నేడకో
తేఁడఁగఁబోమెడిం గరణ
దేశపుజాణఁడుగాఁగఁబోలు నీ
బాఁడు; పణోపహారపరి
పాటిమెఱుంగగవచ్చు వీనిచేఁ.

వ. ఇఁతడు వెడలివచ్చు నవ్వాడయె పూఁటవంట
కంబువెట్టు బాడబులవాడ గావలయు నది
యెట్లంటేని.

ఉ. ఘ్రాణపుటీకుటీరములఁ
గాపుర ముండఁదొడంగె నిప్పు సా
షాణఘరట్టఘట్టనవ
శంబునఁ బుట్టిన సత్తుగంధ మ
క్షీణకఠోరసౌరభవి
జృంభణదిక్కులఁ జల్లఁజొచ్చె సా
స్రాణికపదార్థజాలములు
బ్రాహ్మణకాంతలు తాలఁ బోయఁగన్.

గీ. మాంక వేగంబుతోఁ గ్రొత్తములఁక వాళ్ల
కిఱ్ఱుచెప్పులు మొరయ నుంకించి నడుచు
కరణ బ్రాహ్మణవిటముఖ్యుఁ గదియవచ్చి
పూతిమాషాన్వయుండగు భూసురుండు.

వ. పూఁటవంటకంబుల వృత్తాంతం బడిగిన నతండు.

క. ఆహారవిహారములకొ
యాహారంబునకునో విహారంబునకో
బేహారము మీకీసం
దేహారంభంబు మాకుఁ దెలియఁగ వలయున్.

వ. ఆహారంబున కంటేని.

ఉ. కప్పురభోగివంటకము
కమ్మనిగోధుమపిండివంటయున్

గుప్పెడుపంచదారయును
గ్రొత్తగఁగాంచిన యాలనే పెస
రప్పును గొమ్మునల్లనఁటి
పండ్లును నాలుగు నైదు నంజులున్
లప్పలతోడఁ గ్రొంబెరుగు
లక్ష్మణవజ్ఝలయింట రూకకున్.

వ. విహారంబున కంటేని దద్గృహంబున.

క. అఱుగాను గుబ్బచన్నులు
మెఱుగుంగన్నులును గలుగు మెచ్చుల నవలా
కఱుబోడ ముండరత్నముఁ
బఱ్ఱోవఁగ విడిచినట్టి బ్రహ్మకు జేజే.

శా. పూవుంబోఁడులు లేరె విప్రవిధవల్
భూమండలిన్ దానిరే
ఖానైగర్వ్యవిలాసవిభ్రమకళా
గర్వంబు లట్లుండనీ
యావిర్వ్వస్త యుగస్తచాయ నవల
తూఁకిశఫాలస్థలీ
సౌవర్ణస్థిరపట్టబంధసుషమా
సౌభాగ్యలక్ష్మిన్ గనన్.

ఉ. కోయిల పంచమస్వరము
క్రోల్చినభంగిని విద్దికూచి రా

మాయణ మాఱుకాండములు
నచ్యుతజాగర వేళఁ బాడె నా
రాయవితంతురత్న మను
రాగముతోడ "నమశ్శివాయ శాం
తాయ సమస్తదోషహర
ణాయ" సమానమె దాని కెవ్వరున్?.

ఉ. సంకృతిపూతినూపకుల
సాగర శారదపూర్ణిమాకురం
గాంకుఁడు మంచి లక్ష్మణుగృ
హంబున నెచ్చెలికాఁడుఁ దానునుం
జంకలబంటిగా మెసవి
చక్కని వేడుకకత్తెఁ జూచి తా
రింకొకమారు వత్తమని
యేఁగిరి కార్యభరంబు పెంపునన్.

వ. అటఁబోవంబోవ ముందట.

గేదఁగిపూవు

సీ. పాంథసీమంతినీ ప్రాణమత్స్యములకు
గాలాములగు కంటకముల తోడ
గరుడపచ్చలచాయఁ బరిహాసింపఁగఁజాలు
దళమైన బాహ్యాపత్రముల తోడ

జీర్ణకీకసకణశ్రేణిఁ జిడ్డులుచేసి
యవియఁదోమినయట్టియన్నుతోడఁ
బదియాఱువన్నియ బంగారు సరివచ్చు
సంవర్తికాపలాశములతోడ
శివునిచిచ్చుఱకంట వెచ్చిన యనంగు
బూది కెనయైనకమ్మఁబుప్పొళ్లతోడ
దావిఘనమైన కమ్మగేదఁగిపూవు
భూసురునకిచ్చెఁ దగ నొక్కపుష్పలావి.

వ. ఇచ్చినం జూచి.

ఉ. క్రొన్నెల రేఖతోడఁ గడఁ
గూడి సుఖింపఁగ భాగ్యమబ్బమిన్
ఖిన్నతనొందుఁగాని సవ
కేతకి శూలి వివేకహీనుఁడై
తన్నుఁ దిరస్కరించుటకు
దైన్యమునొంద దచే వివేకసం
పన్నిధి దానిపాలి పెరు
మాళ్ళొకఁ డెక్కడనైన లేఁడొకో!

గీ. అందుకొని పుష్పలావికిఁ ద్యాగమిచ్చి
బ్రాహ్మణుల కందు నొక్కొక్కపత్ర మొసఁగి
జాణవిప్రుండు సిగఁదాల్చెఁ జందమామ
కొండనాలికయగు నొక్కగోమలితేకు.

* * *

* ఇట గ్రంథపాత మేమో?

వ. అదె విద్వేషిభువన జిగీషాసంరంభ విజృంభమాణ ఝుషధ్వజ భుజపరాక్రమ సముత్సాహ నాటక ప్రస్తావనా ప్రథమనాందీశ్లోకంబగు వేశవాటికానికటంబు.

గీ. చందనంబున గలయంపి చల్లినారు
ముగ్గులిడినారు కాశ్మీరమున ముదమున
వ్రాసినా రిందురజమున రంగవల్లి
కంజములఁ దోరణంబులగట్టినారు.

వ. ఇదియెవ్వరియిల్లొకో! శోభనంబు మొడివడుచున్న యది యనుచు నాకాశంబువీక్షించి యచ్చటివారల నేమి యని యడిగిన.

మాచల్దేవి

శా. ద్వీపాంతంబుననుండివచ్చితివె? భూ
దేవా! "ప్రశాంతం మహా
పాపం" సర్వజగత్ప్రసిద్ధసుమనో
బాణాసనామ్నాయవి
ద్యోపాధ్యాయి ప్రతాపరుద్రధరణీ
శో పాత్తగోష్ఠీప్రతి
ష్ఠాపారీణ నెఱుంగవయ్యెదవె మా
చల్దేవివారాంగనన్.

వ. చిత్రశాలాప్రవేశంబు చేయుచున్న యది పుణ్యాహావాచనకాలంబు మీరును బచ్చని పిల్లికూటంబుఁ జూడవచ్చునది యనిన,

గీ. లెస్సగాక కిరాట! యీ లేమచరిత
మూడుమురు నాటకంబుగ నవనిలోన
దీనిఁ జూడంగఁ బోదమా యీ నెపమున
నరసి చూతము మన కేమి యచట? ననుచు.

వ. అనుచుఁ బ్రవేశనాటితకంబునఁ జిత్రశాలఁ జొచ్చి పూతిమాపగోత్రుం డచ్చోటం బిల్లికూటంబున నిలువుసంగైసేసి హంసతూలికాతల్పంబుమీఁదం గూర్చున్న హావభావ విభ్రమవిలాసనిధి మాచల్దేవిఁ గనుంగొని.

గీ. అంకుశాఘాత రేఖల నంద మొందు
గంధగజకుంభములతోడఁ గలహమాడు
క్రొత్తనఖములతోడి నీ కుచభరమున
కతివ యభ్యుదయపరంపరాభివృద్ధి.

గీ. కల్లఁ జెప్పము విను నీకుఁ గలప్రసిద్ధి
ఢిల్లిసురతాణికిని లేదు పల్లవోష్ఠి
యాదిలక్ష్మికి నీకును భేద మేమి
యుదధి జనియింపకుండుట యొకటి దక్క.

గీ. ఓరుఁగంటిమాచాంబ పయోరుహాక్షి
పంచబాణావతారుని మంచిఁ జూచి
కంకణాలంక్రియారుణాత్కార మెసఁగ
"నయ్యగారికి జోహారు" లనుచు మ్రొక్కె.

గీ. అగురుధూపాధివాసితాభ్యంతరంబు
మగువ నీమన్మథచ్ఛాత్రమంటపంబు
సర్వయోషిదసామాన్యసౌష్ఠవంబు
కాచుఁగావుత మోర్గంటికటకవిటుల.

వ. అనుటయు.

సీ. ఎందుండి వచ్చితి రీరు? కాసల్నాట
నుండి వచ్చితిమి మే ముత్పలాక్షి,
యెవ్వరివారు మీ? రేము సంకృతి పూతి
మాషమాధవునికుమారవరుఁడ
మీదివ్యనామకం బేదియో? గోవింద
మంచనశర్మసమాహ్వయులము
మీర లిచ్చటికిరాఁ గారణం బెయ్యది?
చేరి మీబోంట్ల నాశీర్వదింప
నైనవిచ్చేసి కూర్చుండ నవధరింపు
వార్చి వచ్చెద మటువోయి వనరుహాక్షి
యెచ్చటికి వార్వ.బోయెద రెఱుఁగఁ జెప్పఁ?
డక్కవాడకు మేము బ్రాహ్మణుల మగుట.

వ. చిత్రావలోకనంబు చేసి టిట్టిభునకు గోవింద మంచనశర్మ యిట్లనియె.

చిత్రశాల

సీ. అదె దారువనభూమి, యసమనేత్రుఁడు వాఁడె,
సంయమీంద్రులపుణ్యసతులువారె,
యదె కన్యకారత్న, మబ్జాసనుఁడు వాఁడె,
యదె రతిక్రీడావిహారశయ్య,
వాఁడె వైకుంఠుండు, వారె గోపస్త్రీలు,
యమునానదీసైకతాంత మదియె
అదె యహల్యాదేవి, యమరాధిపుఁడు వాఁడె,
యదె పర్ణశాలికాభ్యంతరంబు
చందురుఁడు వాఁడె, యదె బృహస్పతిపురంధ్రి,
జాలరియు నదె, శ్రీపరాశరుఁడు వాఁడె,
కుశికజుఁడు వాఁడె, యదె యింద్రుకొలువులేమ,
చిత్తజునిశౌర్య మెఱిఁగించెఁ జిత్రశాల.

ఉ. తియ్యనివింటిజోదు రతి
దేవిచనుంగవ నొత్తిగిల్లి యొ
య్యొయ్యన వంకచక్కఁబడ
నొత్తెదుఁ జూచితె పుష్పబాణముల్
మయ్యెరవాసెఁ జిత్తరువు
మాఁగిలిమాఁగిలి; చిత్రకారుఁడా!

దయ్యముగాక; నీవిపస
దానము టిట్టిభ! వీనికీఁదగుర్.

వ. అనుచుఁ దద్గృహంబు నిర్గమించి పూర్వానుభూత యగు గాంధారిగృహంబు సొచ్చుచుండి కతిపయమందిరంబులకు నవల సిందువారలతికా కుడుంగం బడియాలంబున నెఱింగి యనుంగు మొగసాలం జొచ్చిన దాసదాసీజనంబు ససంభ్రమంబుగా నెదురేఁగి తోడ్కొనిపోవంబోయి యభ్యంతరమందిరంబున మహోత్సవవ్యాపారపారీణయైయున్న యవ్వారముఖ్యం జేరి యాసనార్ఘ్యపాద్యాది సముచితసత్కారంబులం బొంది సుఖాసీనుండై.

ఉ. గోత్రమువార లెల్లఁ గెడ
గూడినవారు వ్రతంబొ; దేవతా
యాత్రయొ; పండువో; మనగృ
హంబునశోభనమేమి? శోభనం
బత్రిసమాన!, నేటియప
రాహ్ణసమాగమవేళఁ బుష్యన
క్షత్రమునందు నీయనుఁగు
గాదిలికూఁతురు చూచు నద్దముఁ

క. ఆవేళ నీవు బిడ్డకు
దీవనమంత్రంబుచెప్ప దీర్ఘాయువగున్
లావణ్యంబు వివేకము
ప్రావీణ్యము వైభవంబు భాగ్యము గలుగున్.

గీ. ముకురవీక్షావిధానంబు మొదల లేక
వెలపడంతికిఁ గారాదు విటునిఁ గవయ
యాయజూకున కెట్లు చేయంగవచ్చు
నరణిసంగ్రహ మొనరింప కధ్వరంబు.

గీ. లంజవారికి శ్రీమహాలక్ష్మిగాదె
దర్పణము విప్రముఖ్య గంధర్వగణము
పుణ్యచారిత్ర దృష్టాంతభూమిగాదె
దర్పణమ్మువివర్తవాదములకెల్ల.

ఉ. ఉన్మదమత్తకోకిలకు
హుంకలపంచమరాగరాజసం
పన్మహనీయమైనమధు
మాసపుఁబున్నమనాఁడు బిడ్డకున్
మన్మథవేదదీక్ష పది
నాళ్ళగుమాత్రము నేతదర్థమై
సన్మతినుండఁగావలయు
జక్కనివాఁడవ యక్కవాడలోన్.

సీ. అదె నీకుమారిత మదనరేఖాకన్య
వదనరేఖా వైభవమునఁ జంద్రుఁ
దొరఁ గూర్చికొన్నది ధూర్త దేవత నిన్నుఁ
దండ్రిఁ బోలినయట్టి తరళనయన
సాముద్రికాగమజ్ఞానపారీణులు
కడు భాగ్యసంపదగలది యండ్రు
భాగ్యసంపదకల్మి ప్రస్ఫుటంబయ్యెఁగా
మీరలిందులవచ్చి మీఱియుంట
జనకుడవు కర్త వోజ్జవు సజ్జనుఁడవు
క్రొత్తలంజెలకాముండ వుత్తముఁడవు
తొడలనిడుకొని ముద్దుకూఁతునకు నీవు
మించుటద్దంబు చూపరా మంచిరాజ.
గీ. కేలఁ గ్రొమ్మించుటద్దంబు గీలుకొల్పి
మంచితొడమీఁద నొప్పారె మదనరేఖ
ముద్దునెమ్మోము లావణ్యమున జయించి
కువలయాప్తునిఁ జెరవెట్టుకొన్నకరణి.
క. దీవించి మంచి కూఁతురు
"శ్రీవర్ధస్వంబు" చెప్పి చెవి టిట్టిభసె
ట్టీ! వెస నిప్పింపుము సం
భావన నొకవెండి బిడ్డ పసపున కనియెన్.

వ. అనంతరంబ గాంధారి పూర్వసంబంధంబునన్నైన
ప్రేమానుబంధంబునఁ గేలు గేలం గీలించి యిట్ల
నియె.

గీ. ఎందు పోయితి గోవింద ముందరట్ల
మెండరతివల వలపించి తెచటనెచట
తలఁపు పుట్టించెనే నీకు దైవ మిట్లు
పాయసం బారగించినప్రాంతపట్టు.

శ్రీకాకుళపుఁదిర్నాళ్లు

గీ. దవనపున్నమఁ గాకుళాధ్యక్షుఁడైన
తెలుఁగురాయఁడు దేవతాధీశ్వరుండు
భువనహితముగ నుత్సవం బవధరింప
నందుఁబోయితి మీ పోయినట్టి యేఁడు.

గీ. కారవేల్లమతల్లికాకల్పవల్లి
కడుపు నిండారఁ గాంచినకొడుకుఁగుఱ్ఱ
జారచోరమహాధూర్తచక్రవర్తి
దేవవేశ్యాభుజంగుఁడు తెలుఁగుభర్త.

గీ. పసిఁడికోర వేఁడి పాలారగించినఁ
బుల్లసిలిన యధరపల్లవమున
విప్రకన్యచనువు వెలయించుచున్నాఁడు
విశ్వమునకుఁ గాకుళేశ్వరుండు.

ఉ. ఈరసమెత్తు వేదములు
హ్రీవహించుఁ బురాణసంహితల్
సౌరభహీనమా నుపని
షత్తులు లేఁబడు నాగమావళుల్
గారవముల్లసిల్ల సిరి
కాకుళనాథుఁడు నాగదేవభ
ట్టారకునింటఁ బుట్టి ప్రక
టంబుగ వేడుక నాదరింపఁగన్.

స్ర. గరుడస్తంభప్రతిష్ఠాకలన మొదలుగాఁ
గల్పమంత్రోక్తపుష్పా
ధ్వరపర్యంతంబు కృష్ణాతటినితటమునన్
ద్వాదశ క్రోశధాత్రీ
పరివేషాభ్యంతరశ్రీ పరమపదమునం
బర్వకాలంబునందున్
బరనారీసంగమాదుల్ భగవదనుమతిం
బాపముల్ గాకయుండున్.

శా. వ్యామగ్రాహ్యనితంబబింబకుచహా
రాభీలభద్రాకృతుల్
కామాంధల్ వెలనాటి కోడె విధవల్
కాకొల్ని తిర్నాళ్లలో

*నామాంధాత్రుఁడు భీమసేనుఁడు హిడిం
బాధీశ్వరుం డో పునో
ఁః మోకాని తెమల్ప నేర రితరుల్
హేలారతిక్రీడలన్.

ఉ. పేర్చినసందడిం బెనలి
పిల్చి రయంబునఁ జన్నులొత్తి చే
దూర్చి యనంగ మందిరము
దూకొని కూరిమిమీరు జుఱ్ఱినన్
గార్చుకొనంగఁ జేసి యిఱుఁ
గౌఁగిట నుప్పరమెత్తి యేటికిం
దార్చి రమింతు రూళ్ల వి
తంతువులం దిరునాళ్ల పల్లవుల్.

క. ముంజెపదనైన శంబర
భంజనుగేహములు గలుగు బ్రాహ్మణవిధవా
పుంజము లుండఁగ నూరక
లంజియ లేమిటికిఁ గాకుళయ తిరునాళ్లన్.

సీ. జవరాలఁ బొడగన్నసన్న్యాసిపై నేయుఁ
దులసి లేఁజిగురాకుఁదూపుమరుఁడు
వేదవిప్రుఁ గన్నవిధవపై ఝుళిపించు
దర్భపల్లవహేతి దర్పకుండు

---

* మాంధాళుఁడు,

కటకారకులకన్యఁ గనిన హాళికుమీఁదఁ
బొడుచుఁ బూవునికోలఁ బుష్పశరుఁడు
నాడింధమునిఁ గన్ననాతిపై సేయును
నలరుఁజిచ్చుటకోల నంగభవుఁడు
బెరసి వెన్నెల గాయంగఁ బేరకమ్మ
పులినతలముల నాయూయి కొలము లెఱఁగి
తాల్చు శస్త్రాస్త్రములు జారదంపతులకు
ససమబాణుండు తిరునాళ్ల సన్నినాళ్ల.

వ. అని యనంతరంబ యాముందటం జనుదెంచు వితంతుసమూహముం గని యాశీర్వదింపవలయు నని.

వితంతువులు

సీ. చెలఁగిచెలఁగి పొత్తిచీరలు గట్టెడు
మాసకమ్మకు దీర్ఘ మాయురస్తు
సారెసారెకు దేవసదనంబునకు నేఁగు
చెడిపెకు సంకల్పసిద్ధి రస్తు
నిత్యంబు వ్యభిచారనిష్ఠతో నుండెడు
విధవకుఁ బుత్రాభివృద్ధిరస్తు
దళముగాఁ దులసి పేరులు ధరియించినయట్టి
విశ్వస్త కారోగ్య విభవమస్తు

మిండముండకు సంపత్సమృద్ధి రస్తు
పరచు తెంపికి నిత్యసౌభాగ్య మస్తు
వదరుఁబోఁడికి నీప్సితావా ప్తిరస్తు
బలువితంతుకు మైథునప్రా ప్తి రస్తు.

వ. అనియటఁజనునప్పుడు.

(ఇక్కడకొంత గ్రంథపాతమైయుండును)

వ. అనిన గాంధారి పరదేశపట్టణంబుల వితంతువుల చేత వక్షఃకుట్టనంబుసేయించుకొనమరగి నీవెట్టు మమ్ముం దలంతువు పదపద విచ్చేయు మనుచు నీర్ష్యాకుటిలంబగు కటాక్షంబునం జూచిన,

చ. లవలవఁ జన్నుదోయి గడ
లఁ దోలుకొాగు మెఱుంగుఁదీగలం
గవకవ నవ్వడాలుదెలి
కన్నులమించులు చౌకళింపఁగా
నవనవ యౌవనంబుగల
నాఁటి భవత్పురుషాయితోద్ధతుల్
శివశివ యెన్నిభంగులనుఁ
జిత్తములో మఱవంగవచ్చునే?.

వ. కార్యాంతరవ్యాసంగబున నార్యవాటికిం బోవుచున్నవాఁడ మనమదనరేఖాకవ్యా...వలోక

ముహూర్తంబు సుముహూర్తం బయ్యెడుఁ
బోయివచ్చెద నని.

నాగస్వరము

గీ. వెడలి పశ్చిమదిశ నాల్గుగడియ లంత
పొద్దు గలుగంగ నడువీధి బోయిపోయి
కేలిసఖుఁడును దా నాలకించి చనియె
నాగసరములమ్రోఁత యన్నాగరికుఁడు.

పాములాట

క. నాగస్వరసుషిరసర
న్నాగవరాళ్యాదివివిధనానారాగ
ప్రాగల్భ్యప్రకటఫణా
భోగములై యాడఁజొచ్చె భోగీంద్రంబుల్.

సీ. కద్రూమహాదేవిగారాపుసంతతి
మధుకైటభారాతిమంచముగుఁజాన్పు
కాలకంఠునియంఘ్రి గండపెండారంబు
భానుమంతుని తేరి ప్రగ్రహంబు
నక్షత్రవీధి నెన్నడిమి పెద్దగ్రహంబు
మూలాలవాలంబు మొదటిదుంప
యాదిభైరవదేవు యజ్ఞోపవీతంబు
క్రీడావరాహంబు తోడిజోడు

యర్క నందనుసెలకట్టె యంపకోల
పులుఁగురాయని తాత్కాలపుణ్యభిక్షు
కేతకీపుష్పవాసనాకృత్రిమాసి
పర్వతేంద్రంబుతరిత్రాడు పాపఁడేఁడు.

వ. ఇమ్మహానాగంబులు మనకుం గార్యసిద్ధి యొసఁగుంగాక యని చని ముందట.

సీ. కడగోరఁ దీర్చిన కస్తూరిగీర్బొట్టు
నెక్కసక్కెంబుగాఁ జుక్కమెఱయ
నద్దంబు ద్రికటంబునై యురస్స్థలమున
గంధసారస్థాసకములు మెఱయ
జాల నిగ్గులు గుల్కు పాలతెక్కల కుచ్చు
నామకర్ణంబుతో వక్కళింపఁ
బెనచి వెంట్రుకలతోఁ బెనవెట్టి చుట్టిన
ప్రాఁతచెంగిదికవన్నె పాగయమర
జన్నిదంబుగఁ బెనుఁబాము సవదరించి
యంఘ్రికటకంబు ఘల్లుఘ ల్లనుచు మొరయ
నాహితుండికగరళవిద్యాధిరాజు
వచ్చెఁ బాములమొంగఁడు వదరులాఁడు.

సీ. ఘూత్కారపవనంబు పూరించుపుక్కిళ్ళు
ముసిఁడిపండులతోడ ముద్దుఁగురియ

సందిటిసంకుపూసలసద్దు టుతుంబి
నాదస్వరోజ్జృంభణముల నడఁప
నేడురంధ్రమ్ములు నిరుకేల వ్రేళ్లను
వివృతిసంవృతిలీల విస్తరింప
నాలాపతాళాంతరాంతరంబులయందు
విక్కనుశబ్దముల్ చొక్కటముగ
నాగసింధుప్రభేదనానావరాట
రాగగంధర్వలహరికారంభణముల
మిహిపదంబుగఁ బాములమెంగఁ దూఁదె
భోగిరాజులు వర్తింప నాగసరము.

వ. అటచని ముందట నొక్కమంటపంబున విటభట
పటలంబు నెదురుకట్ల నార్భటింప టిట్టిభుండు
విని గోవిందశర్మ నడిగిన,

గడఁడు

సీ. నున్ననై నలుపెక్కి నొసలిచేసువకంటి
కెకువవై చినశిఖ పెకలుచుండఁ
గరసానఁ దిగిచినకలివెగండపుబొట్టు
తిరి కట్టుకొని మోము దిరిగియుండఁ
దటపెట దిమికిట ధ్వను లోలిఁ బుట్టింపఁ
జాలు గుమ్మెట చంక వ్రేలుచుండ

నలుకనై మీఁజేత నంటినయూక్రొత్త
మువ్వలత్తెము సారె ములుగుచుండ
నొసలు స్రుక్కించు నావుర్న నోరుదెఱచు
గ్రుడ్లు మిడికించు రాగంబు గుమ్మరించు
పాడుగతులకుఁ దను దానె పరగిమూడు
నల్లమూతండు వో తూప్పునాటిగడిఁడు.

మేషయుద్ధము

వ. అనుచు నటుపోవఁ గంటె కిరాట! రెండు మేష కంఠీరవంబులు నీరాటిరేవున నీరను ముంచి నస్యంబు సేయుచుఁ బెంచుటంజేసి ధేనువుల ననుధావనంబు సేయు వత్సంబులుంబోలె వాత్సల్యంబునం దనఘోలికలవెంటఁ గంఠగ్రైవేయ ఘంటికాటంకారంబులును విషమవిషాణకోటి ఘటిత కపాలాయసాశ్వక్త పల్లవగుళుచ్ఛ రించ్ఛోళికా ఘణఘణాత్కారంబులు చెలంగ యుద్ధ క్రీడాసన్నద్ధంబులై వచ్చుచున్నయవి యీనజీవద్యూతంబు చూతము కాక యనుచుఁ గౌతూహలంబున నిలిచియున్న యవసరంబున వాహ్యాలి ప్రదేశంబునం బందెగాండ్రు పందెంబు నొడిసి తలపెట్టిన,

చ. ఉభయము భావవీథి జయ
 మొందినభంగి భయం బొకింతలే
కభిముఖ మయ్యె వెన్వెనక
 కై యట కొన్నిపదంబు లేఁగుచున్
రభసముతోఁ దువాళిగొని
 భ్రగ్గునఁ దాఁకెడు చూడు సెట్టిటి
ట్టిభ! దిధిఫీ యనంగను
 గడింది యదభ్రము లీ యురభ్రముల్.

క. నిటలమ్ము లవిసి నెత్తురు
పొటపొట వడియంగ సమరశూరోత్తములై
కటుకునను మెండుతగరులు
చటులాటోపమున రెండు సరిఁబడఁ బోరెన్.

గీ. వట్టివెదురు మోపు వైచినచందాన
గుండు గుండుమీఁదఁ గూలినట్లు
కడిఁదిమ్రోఁత మేషకంఠరవంబులు
తాఁకి తాఁకి తస్సి తట్టువాఱె.

వ. ఇట్లు తట్టువాఱి పొట్టేళ్లు నాస్కందం బుడిగి మం
దనిశ్వాసోచ్ఛ్వాసంబులై డిల్లపడి మూర్ఛిల్లిన,

సీ. హా హా! నృపాలసింహాసనాధిష్ఠాన
 రత్నకంబళకాభిరామరోమ!

మజ్ఝా! కృపీటసంభవమహాదిక్పాల
హేలావిహారవాహ్యాళివాహ!
మాయురే! ప్రవిలంబమానాండసరపాత
కుతుకానుధావితక్రోష్టురాజ!
అహహా! శ్రీవీరభద్రావతారమహేశ
నిహతదక్షకబంధనిహితవదన!
భళిరె! మేషరాజ బాపుఱభ్రేశ!
ఔర! ఏడకేంద్ర యరరె తగర!
మమ్మ హుంక్రియాభిమానాక రిద్రాణ
మేలుమేలు గొఱ్ఱెమిండగీఁడ.

వ. మీఁకు నీగండంబులు దొలంగుంగాక యనుచు నట చని ముందటఁ గక్షవిలంబితతామ్రచూడు లగు నూఁడుపందెగాండ్రఁ గనుగొని యిదియును నొక్కసజీవద్యూతంబ యీఁదుగందరక్రీడావిహారంబు నాదరింపవలయుఁ బానుగంటి కలుకోడి తోడఁ బుట్టువులువోని యీఁజగజెట్టి కోడిపుంజులయందుఁ బ్రత్యేకంబు.

కోళ్లపోరితము

గీ. పారిజాతపుఁబూవు నాఁ బరగు జూడు
తామ్రచూడంబు చూడాపథంబుజొత్తు

దర్పభరమున బ్రహ్మరంధ్రంబు నడుముఁ
జించివెడలిన క్రోధాగ్ని శిఖయుం బోలె.

వ. టిట్టిభ! యవలోకింపు నారికేళ బకజాతీయంబులై
యాజగజెట్టి గోడిపుంజులు మెడలునిక్కించుచు
ఱెక్కలల్లార్చుచుఁ "గొక్కొ-క్కొ" యని కాల్గ్రి
వ్వి క్రొవ్వెక్కి తరళతారకోద్వృత్తరక్తాంత
లోచనమండలంబులై యొండొంటిం గదిసి
మొఱమొఱఁజూచి మోచిన కోపాటోపంబున
గుప్పించి యుప్పర మెగసి చరణాంగుళీకుటిల
నఖశిఖాకోటికుట్టనంబులం జిగుడొగడు లెగయం వ
క్షస్స్థలంబులు వ్రచ్చి వంకరలాడియుం ద్రోసియు
లాసియు నాసాపుటంబులం బుటబుటనడు నెత్తిం జొ
త్తిలు నెత్తురు విత్తుగాఁ గఱచియుఁ బఱచియుఁ గొఱ
కొఱం గొఱుకుముఖంబున గురుకుగురుకు మనుచు
సవ్యాపసవ్యంబుల నోహరిం బక్ష విక్షేపంబులం
బడలువడ నడిచియు నొడిచియు నడికి నడికిఁ దప్పిం
చుకొని సలిచప్పుడుగాకయుండం గాళ్లక్రిందికిఁ
దూరియు జీరియు మాటిమాటికి "ఘాటఘాట
ఘాట" యని కృకాఘాటంబుల్కుఁ దండసంబులు
వోనిముక్కులం జెక్కులం జిక్కఁగా నొక్కి యిట్ట

ట్టనక బిట్టూనిపట్టి గాలంపుఁగొంకులభంగి వంక లగుకొంకికత్తులం గడుపులొడిచికొని చించి చెండాడి కొండొకసేపు వాలిసుగ్రీవుల విధంబున, వింధానువిందుల చందంబున, మురారిచాణూరుల ప్రకారంబున, నేకాంగయుద్ధంబుసేసి చారణగంధర్వ గరుడ విద్యాధర శ్లాఘనీయంబుగా నమోఘపరాక్రమంబు సలిపి వీరవ్రతంబేపాఱ వాహ్యాళీమండలంబుపం దమకుఁదార పాయగిలం బడి పోటుగండ్ల రొప్పు రుధిరంబులం దొప్పఁదోఁగి మూర్ఛాంధకారంబున మునుంగుచున్నయవి.

సీ. హా! కుమారస్వామియానవాహ్యములార
హా! మంత్రదేవతావాహ్యములార
హా! కాలవిజ్ఞానపాకకోవిదులార
హా! భూతభుక్తికుంభార్హులార
హా! యహల్యాజారయభనహేతువులార
హా! బలాత్కారకామాంధులార
హా! నిరంకుశమహాహంకారనిధులార
హా! కామవిజయకాహళములార
హా! ఖగేంద్రంబులార కయ్యమున నీల్గి
పోవుచున్నారె దేవతాభువనమునకు

మీరు రంభాతిలోత్తమా మేనకాది
భోగకార్యార్థమై కోడిపుంజులార.

వ. అని యటపోవుచు నాదక్షిణంబున పైఁడికుం
డల మొగసాలతోడిది మాధవశర్మకూఁతురు
మధుమావతీదేవి మందిరంబు.

మధుమావతియిల్లు

సీ. సింహళద్వీపమునఁ గాని సృష్టిలోనఁ
బద్మినీజాతి లేదనుపలుకు కల్ల
తెఱన మధుమావతీదేవి దేవకన్య
పద్మినీజాతి దోర్గంటిపట్టణమున.

చ. మలయజగంధి యైనమధు
మావతి యూర్పులకమ్మఁదావి చెం
గలువల సౌరభంబునకుఁ
గాదిలిచుట్టము చక్రవాకులం
కలకల నవ్వు దానిచను
కట్టు విశాలతదీయనేత్రముల్
తొలకరిక్రొమ్మెఱుంగు సయి
దోడులు మిండలు గండుమీలకున్.

ఉ. టిట్టిభసెట్టిగారు వినుఁ
డీ! యొకచోక్కపుఁజోగి రేయి రో

వట్టిడి దీనితోఁ గలసి
భైరవతంత్రముఁ దీర్చి మెచ్చి సా
ధాట్టమునన్ లిఖించె నఖ
రాంకురభంగిఁ దెనుంగుఁబద్యముల్
బుట్టుపుపే రనాగతము
భోగము భాగ్యముఁ బ్రస్ఫుటంబుగన్.

క. ఈతలిరుంబోడికిఁ గల
భూతభవద్భావికాలముల జన్మములున్
జాతులు ప్రస్ఫుటములుగా
నాతఁడు లిఖియించెఁ బద్య మల్లదె కంటే!

సీ. అలకాపురంబున నంగారవర్ముఁడన్
గంధర్వపతికన్య కమలపాణి
యాదివ్యగంధర్వి కపరావతారంబు
మధుమావ తోర్గంటిమండలమున
నాసుందరాంగి దాక్షారామమునఁ బుట్టు
భువనమోహిని చిన్నిపోతియనఁగ
నట్టినత్ స్త్రీజాతి యానానికూఁతురు
చిరకాలమున సదాశివునిఁ గూడి
పావనంబైన తమిలేటిపరిసరమున
వేఁగికురువాటికాదేశవిపినభూమిఁ

గోవు లను పేరిచెంచులకులమునందుఁ
గడిమిగత్తులయమ్మె నాఁ గలుగఁగలదు.

గీ. కడిమికత్తులమ్మ నిడువాలుఁగన్నులు
గండుమీల నడఁచు మిండగీఁడ!
దానిచన్నుదోయి ధారాసురత్రాణ
కటకకుంభికుంభకలహకారి.

మ దా ల స

వ. ఈ మహామాయావతీదేవి చెలియలు మదాలస మన మీసాలప్పయద్వివేదులకొడుకు శ్రీధరునకు సనుపు లంజెయై యుండు; నాకంజాక్షిం జగిలియారం జకుం డచ్చోటనే యున్నవాఁడని విన్నార మర యుదము గాక యనుచు మోసాలం జొచ్చి కక్ష్యాంతరమ్ములు గడచి గాజు టోవరిముంగట గటకంబళంబులమీఁదఁ దమలోఁ జిటపోట వోవుచుం గూడియుంగూడకయున్న యప్ప చెలి యండ్రను మాయయాత్మజునిం జూచి గోవిం దుండు మందస్మితంబున,

గీ. ఆహా పెట్టితి జొన్నగడ్డాగ్రహార
వృత్తి యేనూఱుహూకలవృత్తమునకు

ననుభవింపుఁడు నీవు మదాలసయును
నరసనసంసార మింతయు నధ్రువంబు.

గీ. మిన్న కున్నార లిదియేమి మీరు మగుడు
నీఁగకును బోకవెట్టినయట్టిభంగి
హెచ్చుగుం దింతమాత్ర మేదేని గలదె
మానవులఁ గోరఁబడు మీకు లేమియును దోఁచె.

వ. అనిన మధుమావతి గోవిందమంచనశర్మతో
నిట్లనియె.

సీ. నీ కేమి చెప్పఁగా నేము మా కీవు తోఁబుట్టఁగ
వైనముం జెప్పక యడఁపరాదు
నీమువిష్యంకుండు నిర్భాగ్యుఁ డీతండ
యీపోయినట్టిరే యేకతమున
మామదాలస కేళిమందిరాంతరమున
హంసతూలికపాన్పు నందు నొంటి
నిద్రించి యుండంగ నీవిబంధం బూడ్చి
యటు చేయవలసినయట్టు చేసె
మధుమదారంభమున మేను మఱచి యపుడు
మోసపోయితి మీనాఁడు ముట్టఁ దెలియఁ
జెలియలికి నాకు గొడ్డేఱ కలఁకవుట్టె
బ్రాహ్మణుఁడె వీఁడు విశ్వాసపాతకుండు.

క. నడురేయి మధుమదంబున
నోడ లెఱుఁగక యున్న నన్ను నోవరిలోనన్
దడవెను గుడిలో నుండియు
గుడిశాల్లకు దీసి వీఁడు గోళకుఁడరయన్.

వ. పాడిపంతంబు లెఱిఁగిన పెద్దవు నీవు మా భాగ్యకృతంబున విచ్చేసితివి యజ్ఞానకృతంబునకుం బ్రాయశ్చిత్తంబు విధింపు మని మఱియును,

శా. హాలాపానమదాతిరేకమునఁ బ
ర్యంకంబుపై నొంటి ని
ద్రాలస్యంబున నుంటదక్క, మఱి యే
యన్యాయమున్ జేయ నే
నేలా పాపము గట్టె! నీభయము వో
నే ముట్టెదన్ శుద్ధికై
వాలాయంబును మీనకేతనుని ది
వ్యశ్రీపదాంభోజముల్.

వ. అనిన గోవిందుండు మీరు విటజన ధర్మసూక్ష్మం బెఱుంగ రిది యన్యాయంబు గాదు వేశ్యాజనంబునకు వావివరుస లెక్కడిది? తొల్లినముచిసూదనునకు ననుపులంజెల్మై యూర్వశి యతని కొడుకుఁ గవ్వడిం గామింపదే! రావణుండు నల

కూంబయని రంభోరు నంభోరుహాక్షి రంభం గోడ
లిని సంభోగింపక సాగ నిచ్చెనే! వారకాంతను
దల్లి, దాసి, యక్క, చెలియలు, కూఁతురు, దాది
యని కేళికాగేహంబునం బరిహరించుట విట
ధర్మంబుగాదు.

గీ. జాణతనము గల్గి సరసతనము గల్గి
తెలివి గల్గి మోరతీపుగల్గి
చేయులంతి తనకుఁ జేకూడినప్పుడు
వాని నలుసు లంజెవారియుంట.

వ. అనిపలికి సౌముఖ్యంబు సంపాదించి,

చ. వదినెయు, లంజెయుఁ, విటుఁడు,
వైరము లాత్మల నుజ్జగింపుఁ డ
భ్యుదయపరంపరావిభవ
భోగము లందుఁడు మేము వోయిద
చ్చెద మని వారిసత్కృతులు
చేకొని మంచనశర్మ వెళ్లెఁ ద
త్సదన మపారభాగ్యధన
సంపద కెంతయుఁ జోద్యమందుచున్.

చ. కొడుకులు కూఁతులుం గలిగి,
కూడునుఁబాడియుఁ ద్రవ్యరాండమై

విడిముడి లాఁతుగాఁ గలిగి,
వెండియుఁ బైఁడియు నిండ్లలోపలన్
దడఁబడఁ దారు బంధువులుఁ
దామరతంపరలై, సుఖించువా
రుడుపతిమౌళిమౌళి నొక
యుమ్మెతపూ విడువాఁడు వేడుకన్.

సూర్యాస్తమయము

వ. అనుచు మధుమావతిదేవి భవనంబు వెలువడి కట్టాయితం బైన ఘుటశాసిపుంగవుండు నింగి చెఱంగు మొనఁ ప్రాలిన పతంగబింబంబుం గను గొని టిట్టిభ! యదె చూడు, వరుణరాజ నారీఁగ నావిలాసదర్పణానుకారియై యహర్పతి గ్రుంకం బోయె నింక మనకు సేవంకం దడయఁబనిలేదు కుహాళీచషకంబుల నారికేళంపు మధువుం గ్రోలి మత్తిల్లి వీరె మందిరోద్యానవీథులం బల్లవాధరలు పుష్పగంధికానృత్యంబులు పరిభవించెదరు; వారు కొందఱు మందిర ప్రాంగణంబున వారాంగనాజనంబులు విచిత్రశ్లోకంబు లనేక రాగంబులం గూర్చి లాస్యాంగం బుత్తమంబుగాఁ జూపెదరు; మఱియు నంత రాంతరంబులం బ్రచ్ఛేదన

సైంధవ ద్వినూధకస్థిత పార్వాదిమార్గాభినయ భేదంబులు రసభావభావనామోదమధురంబుగా శాతోదరు లభినయించెదరు. ఇవ్విధంబున వినోదంబు లిన్నియుం జూడం దలంచితివేని కామమం డపీ గృహప్రవేశంబునకుం గార్తాంతికుండు వెట్టిన మూహూర్తంబు పరిగడచు నిపుడు పుష్యనక్షత్రంబున నాల్గవపాదంబు నడచుచున్నయది కాలావర్తి విధనాడీ కాస్పర్శనంబులేక యమృతద్వంద్వం బుగూడి యుండుబింబాననాధరోష్ఠపల్లవామృతపారణలాభంబునకుం గారణంబు గాఁ గలిగి యున్నయది యివ్వేశవాటంబు వీథీవిటంకం బతిక్రమించి వేవేగం జనవలయు నిదె యాఁటది యొకసురపొన్నక్రీనీడ క్రీడాభరంబున గన్నియ లంగూడి కందుకక్రీడ యొనర్చుచున్నయది దీనిన లవోక వోలె నైనం జూడవలయునని చూడం జని,

బంతులాట

శా. పంచారించిన లేఁతచన్నులపయిం
బాఱిలంబముల్ గాఱిలఁగాఁ
గాంచీనూపురకంకణక్వణనముల్
గర్జింప బాలాజనుల్

కించిన్నృత్యంచపదంబిరమణమునుగాఁ
గ్రీడించెద ర్భ్యాడుమా!
చంచత్కాంచనకంఠకత్రయముల౯
సవ్యాపసవ్యంబుల౯

నట్టువునికోడలు

వ. అనుచుం గతిపయపదంబు లరుగఁ గట్టెదుర నొకచెట్ల (నట్టు?) వునికోడలు గోడలు నక్కిచూడఁ బొడగని యమ్మెచ్చకంటి మున్నద న్నెఱింగినది యగుట టిట్టిభున కెఱింగించి గోవిందమంచనశర్మ యిట్లనియె.

క. వ్రాలె నరవిందలోచన
పాలిండులు చూడఁజూడఁ బ్రసవాంత్యమున౯.
ఏలా యీమాటలపని?
వ్రాలుట చోద్యంబె చక్రవాకులకొదమల్?

వ. అనుచుం జనునప్పుడు ముందట నొక సైరికునిం గని టిట్టిభునకుం జూపి యిట్లనియె.

సైరికుఁడు (హాలికుఁడు)

గీ. మాఘమాసంబు పులివలె మలయుచుండఁ
బచ్చడం బమ్ముకొన్నాఁడు పణమునలకు
ముదితచన్నులు పొగలేని ముర్మురములు
చలికి నొఱగోయ కే లుండు సైరికుండు.

ఉ. దిక్కరికుంభకుంటకుల
దీకొను చన్నులు; కాముతేరిపై
టక్కుపుగండుమీల నును
డాల్కొనుకన్నులు, క్రొమ్మెఱుంగుతో
నుక్కువమాడు మేనిపస,
యొడ్లకుఁగల్గునె యోరుఁగంటియం
దక్కలవాడలోని వెల
యాండ్రకుఁదక్కఁ గిరాటటిట్టిభా!

వ. అనుచు నటచని వేశవాటంబు వెడలి భైరవాలయద్వారంబునఁ బాడిపంతంబునం గూడిన పౌరవిటలోకంబుం గనుంగొని యేమి ధర్మాసనంబుఁ దీర్చెదరొకో యని యడిగిన,

జారధర్మాసనము

సీ. మును తనకూఁతు దీముగఁ జూపి రోవట్టు
పరదేశివిటునిచేఁ బణము గినిసి, నే
నునుపుపల్లవుని సన్నకుసన్న రప్పించి
యతనికయ్యకు దాని ననిపిపుచ్చి,
కైసేసి తనయింటిదాసి నావిప్రున
కాతిథ్య మొనరింప ననుమతించె,

దాని నాద్విజుండు ప్రాతఃకాలమునం జూచి
అవటె బెడదవెట్టిన యప్పు బెదరదయ్యె
పిల్ల కోపంబుతో నిల్లు వెళ్లివచ్చి
తలనగుల కీప్రసంగ మంతయును జెప్ప
వారు రప్పింపవచ్చె నీవదరుజటుభి కిం
లంజెతల్లి మె యిదియు గుల్లాముగాక.

వ. అనిన సజ్జటుభిభయంబు నొంది సభాసదులకు
దండప్రణామంబు సేసి యాద్రవిళు నుద్దేశించి,

శా. నీకుం జేసినబాస దప్పితిరయొ తుం
డీరద్విజశ్రేష్ఠ! మా
రాకాచంద్రనిభాస్య కాకతిమహా
రాజేనిం బుత్తెంచినం
గైకోఁ; డెట్టులు నేమిసేయుదును; శృం
గారంపులేఁదోఁటలోఁ
బైకొం గెత్తి, కుచంబు లొత్తి, పరిరం
భం బీను లేఁగ్రోవికిన్.

వ. మమ్ము నూరక రట్టుసేయుట ధర్మంబు గా దను
చున్న యాధూర్తజటుభిం జూచి యవ్విటలోకంబు

"ప్రోఢ నొక్కనినిమిత్తంబున భంగపెట్టు ట యుక్తం" బని "నీవు విటధర్మం బెఱిగించనవాఁడ వానతీయవలయు" ననిన గోవిందుండు,

క. కందర్పశాస్త్రవేదులు
నిందుకు పాణ్మాసచింత యేలా నెఱపక్
సందేహింపక గొఱిగిం
పందగు నీజఱభిజుట్టువట్టి రయమునక్.

గీ. ముక్కుసోణంబుదాఁకను జెక్కు టొకటి
బోసినోరుగఁ బండ్లూడఁ బొడుచు టొకటి
గూబ లంటఁగఁ జెవిదోయి గోయు టొకటి
లంజెతల్లియొనర్చు కల్లలకు శిక్ష.

వ. మాకుం దోఁచిన ధర్మంబుఁ జెప్పితిమి. యథా పరాధంబుగా నీయధమజాతిని దండింపుఁడు మఱియు నొక్క విన్నపంబు.

మ. స్మరదివ్యాగమకోవిదుల్, మదనశి
క్షాతంత్రవిద్యావిదుల్,
సురతారంభమహాధ్వర ప్రవణు, లి
చ్ఛోసుండు వేశ్యానరుల్
తిరమై నాకు ననుజ్ఞ యిం డిపుడు (తా
ర్త్రీయాకమైయొప్పన?)

ప్పురుషార్థంబు నెఱుంగఁబోయెడఁబున
ర్భ్యాభామినీవాటికిఁ.

(ఇక్కడను గొంత గ్రంథపాతమయియుండును)

నిశాముఖము

వ. అనంతరంబ భాస్వంతుండు వరుణరాజ శుద్ధాంతకాంతాసివాస మాణిక్యదర్పణంబై చరమగిరికటకకానసంబు మాటునం జాటువడియెఁ, గాశ్మీర పరాగచ్ఛటాభాసురం బైన సంధ్యారాగంబు నింగియుంగిలీకంబునం బెట్టె క్రీడోద్ధూత ధూర్జటిజటాజూటవల్లీమతల్లి కామల్లి కాకోరకాకారంబులై తారకంబులు వియత్తలంబునఁ దళతళ వెలింగె, విభావరీపురంధ్రీకర్ణపూర చాంపేయకుసుమసాదృశ్యసౌభాగ్యసంపత్సంపాదనలంపటంబులై భువనప్రదేశంబులు ప్రకాశించె, నెఱసంజయుమసమసకని చీకట్లునుం గలసి దిక్సౌధకూటవాటీనికురుంబంబుల ప్రేలవిడిచిన కురువిందపూసలపేరునుంబోలె పొలుపుమిగిలె నప్పుడు గోవిందశర్మ గోధూళిలగ్నంబున నార్యవాటికఁ బ్రవేశించి కామమంజరీ చౌర్యరతి విహారసంకేతస్థలంబు లైన రథ్యాముఖ శివచత్వరప్రపామంట

పంబులు నిరీక్షింపుచుఁ, గులటాఫాలతిలకంబులకుం గుంటెనకత్తియ యగు కొత్తైమజంగమబోడితలకుం బ్రేఁగంటిమూపుసన్నఁ దనరాకయెఱింగింపుచు, నవ్వేళకుం జూడఁ గూఢవివిక్తంబునుం, బూర్వపరిచితంబునుం, బహుసౌఖ్యంబును, వివాహకాలోచితవృత్తస్తనభారవివిధవిలాస విభ్రవాసకన్యాసనాథంబును, విశ్రాంతిస్థలంబును, నైనయొక్క తెమ్మడిసానిమందిరంబున విడిసి, తనరాక దేవయాత్రామిషంబున నప్పూజరివిధవచేత నెఱింగింపం బంచి, వీరభద్రేశ్వరస్థానంబువెనుక బొడ్డనబావియందు గృతసంధ్యావందనుండై నిజాంతర్గతంబున,

ఉ. కంగటికాలు పుచ్చుకొని
ఖంగనఁ గాలుకిరీటకూటముల్
లొంగఁ గొనంగ లేరు, రవి
నోరుఁ దటాలనఁ దన్నలేరు, క
న్నింగల మూని దర్పకుని
నేర్పఁగలేరు, లలాటపట్టకో
త్సంగము చేరునే యహహా!
తక్కటివేల్పులకైమసంజలుల్.

వ. అనుచు శివార్చనంబు దీర్చి సుఖాసీనుండై టిట్టి
భునితో నిట్లనియె.

మ. వదనాంభోరుహ ఘ్రాత్రి మాపవన ని
ర్వాణప్రదీపంబు

... ... ... ... ...
... ... ... ...
... ... ... ... ...
... ... ... ...
... ... ... ... ...
... ... ... ...

చ. పొగలినచీకువాల నడు
ప్రొద్దున యౌవనగర్వవిక్రియా
మదమున విండ మూ కిడిన
హాత్రిఁ బురంబు జనంబు నిద్దురం,
గదిరిన వేళ నాయెడకుఁ
గామినిరానలవాటుసేఁతకై

. . . . . . .

నిమీలితాక్షియై.

ఉ. పట్టపునీలిచేల గడి
తాంబుగఁ గచ్చ బిగించి, ద్రిండుగాఁ

గట్టి కటారికోల కర
కంజమునం ధరియించి, గుబ్బచ
న్కట్టునఁ గోఁపుటాగి తోడి,
గ్రక్కున నన్నడురేయి వచ్చి, నా
కట్టెదురం జోహారు లనుఁ
గాంత భటుండయి నవ్వటాలకుఁ.

వ. అపుడుం బెక్కు ప్రకారంబుల నాకాముకుండు పూర్వ వృత్తాంతంబు కట్టనుంగుఁ జెలికాఁడైన కిరాటటిట్టిభ సెట్టితో నుబ్బున నుగ్గడింపుచుఁ గామమంజరీ సందర్శనోత్కంఠాతిసంకులంబైన చిత్తంబు మన్మథాయత్తంబై యుండఁ, గొండంతయూశతో ధార్మికధర్మపతి యెప్పుడువచ్చునో యనియువ్విళ్లూరుచుం ద్రుణంబు చలించినం, జీమచిటుకన్ననుం, జెవిఁ బ్రాలంబెట్టియాలించుచు, భామినీవిలోకనోత్సవం బాసన్నం బగుటం జేసి

..........................................

దీపంబునుంబోలెఁ బరితాపంబు వహించుచుండ, నంతఁ జంద్రుండు పురందర హరిద్దరీకుహర గర్భాంతరాళంబుననుండి కంఠీరవంబునుం బోలె మింటికి లంఘించి మయూఖనఖరంబులం

దిమిరకుంభికుంభంబులు వ్రచ్చివండఆలాడి నభః
క్రోడంబున నుడుగణంబు లనుముత్తియంబుల
వెదఁజల్లె నావేళ నిండువెన్నెలగాయఁ బ్రాణ
నాయకుండు వచ్చుట గని విని పరమహర్షో
త్కర్షంబున,

గీ. వీరభద్రేశ్వరార్చనావిధి నెపమున

. . . . . . .

. . . . . . .

. . . . . . .

కామమంజరి

మ. కరపద్మంబునఁ బైఁడిపళ్లెరమునం
గంధాక్షతల్ పచ్చక
ప్పురమున్ వీడెముగొంచు గ్రొత్తముసుఁగుం
బొన్పట్టునీరంగితో
మురిపెం బొప్పఁగవచ్చెఁ జౌర్యరతసం
భోగార్థమై కామమం
జరి గోవిందునియొద్దకున్ శివనమ
స్కారచ్ఛలం బొప్పఁగన్.

క. మోదంబున రాకాచం
ద్రోదయదేవతయుఁబోలె నొయ్యనఁ జని శా

తోదరి గోవిందుని శ్రీ
పాదంబుల కెఱఁగె భక్తిభయలజ్జలతోన్.

ఉ. మచ్చికయుం బ్రమోదమును
మన్ననయున్ నయమున్ విలాసమున్
మెచ్చును నేర్పడం దనకు
మేలుడి మ్రొక్కిన కామమంజరిన్
గ్రుచ్చియుఁ గౌఁగిలించె సరి
గుబ్బచనుంగవ రెండు ద్రేవలన్
బచ్చనివింటిజోదు పయి
పైఁబులకంబులు నారువోయఁగన్.

వ. అనంతరం బాసనాసీనులైన నగ్గోవిందుండు
కామమంజరిం జూచి,

మ. అరవిందాస్య! తలంచిచూడ నిది య
త్యాశ్చర్యమో కాని నీ
సరసాలాపము లాదరించి వినఁగా
సంభావనం జూడమిన్
ఖరపాకంబయి కర్ణరంధ్రముల కం
గారంబుగా బెట్టుని
ష్ఠురముల్ పల్కెడు రాజకీరములు గం
డుంగోయిల ల్వాణియుల్.

వ. అని జారదంపతులు పూజరివారి యింటిముంగిట వెన్నెలబైటనుండి టిట్టిభునకుం గట్టాఁడిముత్తియంబునుంబోని తమ్మళిసానిం గూర్పు నేర్పు విచారించి సన్నపు టెలుంగునం బూజరిసానిం బిలిచి కనకనిష్కంబుతోడఁగూడఁ గర్పూరంబు వీడియం బచ్చెడియ చేతిలోనం బెట్టి యాపాదమస్తకంబువీక్షించి శిరఃకంపంబు సేసి,

సీ. బంగారుతలుపులు పాయంగ ధట్టించి
లావణ్యవిత్త మేలా వ్రయించె
లావణ్యవిత్తమేలా వ్రయించునుగాక
యతిమాత్ర మేలా ప్రయాసపడియె
నతిమాత్ర మాయాస మనుభవించునుగాక
విటజనంబుల నేల వెడ్డుకొలిపె
విటజనంబుల కార వేరంబు సేయఁగా
నేల నిర్మింపఁడో యెనయు మగని
సొమ్ముపోక మహాప్రయాసమ్మురాక
ప్రజలబాధ నిరర్థ కారంభణంబు
తెలమి సిద్ధింపనేమిగాఁ దలచెనోక్కొ
సరసిజాసనుఁ డీతలోదరి సృజించి.

చ. దొరసెమునందు చుట్టుకొని
తోరణకట్టె నురోవిభాగముఁ
నిరుడు పయోజకోశరమ
ణీయతఁ దాల్చెను, వర్తమానవ
త్సరమున నొప్పె హేమకల
శంబులబాగున, ముందరేటికిం
గరినిభయానచన్నుఁగవ
కౌఁగిలిపట్టులు గాకయుండునే.

గీ. సన్నచూపులఁ బూజరిసానిఁ బిలిచి
పసిఁడిటంకంబు పరిరంభపణముసేసి
టిట్టిభునితోడ నేఁడు కూడింపు కూఁతు
నేకశయ్యా సహాయసుశ్రీకి మించ.

క. కన్నెతెక ముడుప వేతే
సొన్నాటంకములు రెండు చుట్టంబులలోఁ
గన్నుమొఱంగెడునేర్పును
విన్నాణము మాకుఁ గలదు వెఱ పేమిటికిఁ.

వ. అని నుతింపంజెప్పి బొమలమీఁద వెండ్రుకలు
వ్రాల పూజరిసానిబిడ్డను వెడ్డువెట్టి టిట్టిభునిచేతి
కిచ్చి యచ్చ వెన్నెలలం బొరపొచ్చెంబులేని

మచ్చికల చంద్ర మండలంబుమీఁద దృష్టినిలిపి
టిట్టిభుండు విన నిట్లనియె.

సీ. కలశపాథోరాశిగారాపునందన!
కల్యాణములు మాకుఁ గలుగఁజేయు
కుసుమకోదండునికూరిమిమామ! సౌ
ఖ్యాభ్యుదయంబు మా కాచరింపు
రాకావిభావరీరమణీమనోహర!
సంతోషములు మాకు సవదరింపు
శౌరిపట్టపుదేవికూరిమిసయిదోడ!
యైశ్వర్యములు మాకు నాచరింపు
మనుచు గొజ్జంగి నీరను నర్ఘ్యమిచ్చి
పచ్చికప్పుర మందంద బడిసివైచి
మ్రొక్కి రనురాగసంపద మూరిఁబోవ
జారజాయాపతులు నిందుఁజందురునకు.

క. వటులది దోరసముద్రము
ఠ ఁటులది యోర్గల్లు కవిది వినుకొండమహా
పు టభేదన మిత్రితయము
ని టగూర్చెను బ్రహ్మ రసికులెల్లను మెచ్చన్.

చ. ముదమున ముల్కినాటిపుర
మోహనశైలసువర్ణకందరా
సదనుఁడు కాలభైరవుఁడు
శంభునిపట్టి సమగ్రవైభవా
భ్యుదయపరంపరావిభవ
ముల్ గృపసేయుఁ గవీంద్రకాంక్షిత
త్రిదశమహీరుహంబునకుఁ
దిప్పయవల్లభరాయమంత్రికిన్

వ. అని యందఱును యథాసుఖంబుగ నిజస్థానం
బులు కరిగి సుఖయించుచుండిరి.

గద్య.

ఇది శ్రీమన్మహామంత్రిశేఖర వినుకొండతిప్ప
యామాత్యనందన చందమాంబాగర్భశుక్తిముక్తాఫలాయమాన — 

దయ సుకవిజనవిధేయ వల్లభరాయ ప్రణీ
తంబైన క్రీడాభిరామం బనువీథినాట
కంబున సర్వంబు నేకాశ్వాసము.

సంపూర్ణము.

Printed at Padma & Co., 17, Sunkurama Chetty Street, Madras